మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శనివారం | 11.07.2026 | సంపుటి : 01 | సంచిక : 186 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 11.07.2026 | Volume : 01 | Issue : 186 | Pages : 12 | Cost : 2/- |











- 2029లో సాధారణ ఎన్నికలు
- ఫామ్ హౌస్‌లో పాపాల భైరవుడు బందీ
- అసెంబ్లీ స్థానాలు 182, పార్లమెంట్ స్థానాలు 26కు పెంపు
- 117 అసెంబ్లీ, 20 పార్లమెంట్ స్థానాల్లో గెలుస్తాం
- బ్యాండుమేళం బ్యాచ్‌లా బీఆర్ఎస్ సర్వేలు
- మేడిగడ్డ కుంగితే ఖమ్మంలో 44 గ్రామాలు మునిగాయి
- రాజకీయాల కోసం కన్నెపల్లి పంపులు ఆన్ చేయాలంటున్నారు
- ఖమ్మం రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# మళ్లీ మేమే..

**ఖమ్మం,జూలై 10 :** "వచ్చే అసెంబ్లీ, లోక్‌సభ సాధారణ ఎన్నికలు 2028 డిసెంబరులో జరగవు. 2029 మే లేదా జూన్ మాసంలో జరుగుతాయి. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలు 26 కు పెరుగుతాయి. 119 అసెంబ్లీ స్థానాలు 182 కు పెరుగుతాయి. 36 నెలల ముందుగానే వచ్చే ఎన్నికల ఫలితాల జోస్యం చెబుతున్నా...182 అసెంబ్లీ స్థానాల్లో 117 సీట్లు గెలిచి కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి వస్తుంది" అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. భద్రాచలం రాములవారి మీద ఆన...ఈ మాట కోసం కాంగ్రెస్ కార్యకర్తలు రోజుకు 18 గంటలు పని చేస్తారు అని చెప్పారు. శుక్రవారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురంలో జరిగిన 'రైతు ఆశీర్వాద సభ'లో ఆయన మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమా ర్క, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంక టరెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, రామసాయం రఘు రాంరెడ్డి, బలరాంనాయక్‌తో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మెన్లు ఈ సభలో పాల్గొన్నారు. ఈ వేదికపై నుంచి సీఎం రేవంత్‌రెడ్డి 1.44 లక్ష?ల మంది రైతుల ఖాతాల్లో రూ. 1009.15 కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేశారు. అలాగే రైతులకు ఇ-పట్టాదార్ పాస్ పుస్తకాలను

మిగతా2లో...

## గతంలో రైతుబంధు కోసం
# తిప్పించుకున్నారు

- రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలు
- పండించిన ప్రతి గింజను కొంటున్నాం
- రైతు ఆశీర్వాద సభలో డిప్యూటి సిఎం భట్టి



**ఖమ్మం,జూలై 10 :** తెలంగాణలోని రైతులకు పెట్టుబడి సాయం అందించే క్రమంలో ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రైతు భరోసా పథకం కింద నూతనంగా రూ. 1,009 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయగా, ఆ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. గత ప్రభుత్వం రైతు బంధు నిధుల కోసం 169 రోజులు తిప్పించుకునేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే

మిగతా2లో...

## నీటిపారుదల మంత్రిగా హరీష్
# చేసిందేమిటి?

- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్
- కాంగ్రెస్‌లోకి వస్తామంటే ఆలోచిస్తామని వెల్లడి
- బిఆర్ఎస్ నిధులపై కవిత వ్యాఖ్యల్లో నిజముందని వెల్లడి



**హైదరాబాద్,జూలై 10 :** మూడు నెలలు నీటిపారుదల మంత్రిగా అవకాశం ఇస్తే నీటి సమస్యను పరిష్కరించి చూపిస్తానంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

మిగతా2లో...

# ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

- ప్రతి గ్రామంలో కనీసం వంద ఎకరాల్లో సాగు చేయాలి
- రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన



**సిద్దిపేట,జూలై 10 :** ఆయిల్ పామ్ డిమాండ్‌కి తగ్గ ఉత్పత్తి లేదని.. రైతులు ఆ సాగు వైపు మొగ్గు చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా కోతుల బెడద ఉండదని.. వాతావరణ మార్పుల ఇబ్బంది ఉండదని చెప్పుకొచ్చారు. నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 50 వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. ఇప్పుడు 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పెంచడానికి 5 ఎకరాలపైన ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం

మిగతా2లో...

## కాళేశ్వరంపై కాంగ్రెస్, బిఆర్ఎస్
# డ్రామాలు

ప్రాజెక్ట్ పునరుద్దరణపై కావాలనే జాప్యం

నాకు పార్టీకన్నా తెలంగాణ ముఖ్యమన్న ఎంపి ఈటెల




## టిఆర్ఎస్‌ను గెలిపిస్తే..అక్క రాజ్యం
# చూపిస్తా...

- తమ ప్రభుత్వంలో రైతుకు కుర్చీ వేసి గౌరవిస్తాం
- మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్కటిస్తాం
- గిరిజనుల సమస్యలై ఢిల్లీ దాకా కొట్లాడుతాం
- పాంచజన్యంతో ముందుకు వెళతామన్న కవితక్క



**భద్రాద్రి కొత్తగూడెం,జూలై 10 :** ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేనను గెలిపిస్తే.. రైతును రాజును చేసి చూపిస్తానని ప్రజలకు ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం రాగానే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రైతుకు ప్రత్యేక కుర్చీ వేయిస్తామని తెలిపారు. త్వరలోనే మహిళల కోసం ఒక ప్రత్యేకమైన వినూత్న ఆలోచనను చేశానని చెప్పారు. దీనిని త్వరలోనే ప్రకటిస్తానని పేర్కొన్నారు. అన్న రాజ్యం కాదు.. 'అక్క రాజ్యం' ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని తెలిపారు. కొత్త పార్టీలో మార్పులు ఉంటాయని.. 'పాంచజన్యం' పేరుతో ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. ఎంత పెద్ద సమస్యకైనా మొదటి అడుగుతోనే పరిష్కారం.. తన ప్రయాణానికి మీ సహకారం కావాలని ప్రజలను

మిగతా2లో...

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- హరీష్ రావు అసమర్థుడని ఆనాడే గుర్తించిన కెసిఆర్
- హుజూర్ నగర్‌లో మోడల్ కాలనీకి మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన



**నల్లగొండ,జూలై 10 :** కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి ప్రధాన కారణం కేవలం బీఆర్ఎస్ పార్టీయేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కువ మొత్తం ఖర్చు పెడితే.. ఎక్కువ కమిషన్ వస్తుందనే దురాశతోనే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును తొలగించి కాళేశ్వరం అని పేరు మార్చారని ఆరోపించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా

మిగతా2లో...

## రెండుచోట్ల ఓటు ఉంటే
# ఏడాది జైలు..

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి
- డీఎస్పీ సాఫ్ట్‌వేర్‌తో డూప్లికేట్ ఓట్ల ప్రక్షాళన
- రాష్ట్రంలో ఈ నెల 24 వరకు డిజిటలైజేషన్



**హైదరాబాద్,జూలై 10 :** రాష్ట్రంలో 'సర్' ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా ఎవరైనా రెండుచోట్ల ఓటు కలిగి ఉంటే, వారికి ఏడాదిపాటు జైలు శిక్ష పడుతుందని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) సుదర్శన్‌రెడ్డి హెచ్చరించారు. దేశవ్యాప్తంగా రెండు ఓట్లు ఉన్న వారిని గుర్తించేందుకు డీఎస్పీ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి ఓటర్ల జాబితాను పూర్తిగా ప్రక్షాళన

మిగతా2లో...

# మళ్లీ మేమే..

(మొదటి పేజీ తరువాయి)

అందచేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 2023 లో ప్రభుత్వ ఏర్పాటు నుంచి ప్రతి ఎన్నికల్లో ప్రజా ప్రభు త్వాన్ని గెలిపించి, పాపాల భైరవుడిని ఫామ్ హౌస్ లోనే బందీ చేశారని చెప్పారు. జరగబోయే కురుక్షే త్రంలో కౌరవ కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీ య ముఖచిత్రం నుంచి పాతా ళానికి తొక్కే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమిం చరని అన్నారు. రాజకీయంగా పాలమూరు తనకు ప్రాణమైతే, ఖమ్మం జిల్లా గుండె లాంటిదన్నారు. బీఆర్ఎస్ అధినేత కే చంద్ర శేఖర్ రావు (కేసీఆర్) దొంగ సర్వేలు చేయించుకొని, ఆత్మతృప్తి పొందుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ దొంగ సర్వేలు చేసే దొంగ ఏజెన్సీలు ఒక్క విషయం గుర్తు పెట్టుకోలంటూ ఎన్నికలు 2029లో జరుగుతాయని తెలిపారు. కేసీఆర్ కుటుంబంలో ఒకరిపై ఒకరికి నమ్మకం లేదనీ, ఒకే ఇంట్లో రెండు గుంపులు ఉన్నాయని ఎద్దేవా చేశా రు. "ఒకాయన కన్నె పల్లికి పోయి పంపులు ఆన్ చేయాలంటాడు. ఒకసారి మేడిగడ్డ కుంగితేనే ఖమ్మం జిల్లాలో 44 ఊర్లు కొట్టుకుపోయాయి. మళ్లీ నీళ్లు నింపితే భద్రాచలం రాముడు మునుగుతాడు" అని హెచ్చ రించారు. మీ దుష్ట రాజకీయాల కోసం మేడిగడ్డ నింపాలా ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి చేసుకున్న సర్వేలో కాంగ్రెస్ ఓడిపో తుందనే దుష్ప్రచారానికి దిగారనీ, ఎన్నికలు ఎప్పుడో, రిజర్వేషన్లు ఎలా మారుతాయో తెలియకుం డా ఎవరైనా సర్వేలు చేస్తారా.. గెలుపు ఓటములు నిర్ణయిస్తారా? అని అడిగారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో ఇలాగే చెబితే జనం బీఆర్ఎస్‌ను బండకేసి కొట్టారన్నారు. బ్యాడుమేళం బ్యాచ్ లా బీఆరెస్ సర్వేల బ్యాచ్ తయారైందని ఎద్దేవా చేశారు. బీజేపీ లోకి వెళ్ళనని హరీశ్ రావు కేసీఆర్ పై ఒట్టేసి చెప్పాల న్నారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తారనీ, ఆంధ్రా కాంట్రాక్టర్లు బీఆర్ఎస్‌కు వందల కోట్లు ఇచ్చారని కేసీఆర్ సొంత కూతురు, కేటీఆర్ సొంత చెల్లెలే చెబు తున్నదని గుర్తుచేశారు. బీఆర్ఎస్ అమలు చేసిన షాది ముబారక్, రైతు బంధు పథకాలను తాము కొనసాగి స్తున్నామని చెప్పారు. ప్రతి పేదవాడికి రేషన్ కార్డు, సన్న బియ్యం, 200 యూ నిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని గుర్తుచేశారు. రైతు భరోసాను రూ. 12 వేలకు పెంచి, రైతు రుణమాఫీ అమలు చేశామని వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ నుంచి 26 పార్లమెంట్ స్థానాలకు 20 పార్లమెంట్ స్థానాలు గెలిపించి, రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందామని పిలుపునిచ్చారు. అలాగే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి కోరినట్టు మధిరకు

# నీటిపారుదల మంత్రిగా హరీష్ చేసిందేమిటి?

(మొదటి పేజీ తరువాయి)

స్పందించారు. ముందు ఆయన కాంగ్రెస్‌లో చేరితే ఆ తరవాత ఆలోచిస్తామని అన్నారు. శుక్రవారం గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. హరీశ్ రావు నిజంగా కాంగ్రెస్‌లోకి వస్తానంటే పార్టీలో చర్చిస్తామన్నారు. పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో చర్చించి హరీశ్‌ను చేర్చుకోవాలా? వద్దా? అని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పదేండ్లు ఏం చేయని వారు మూడు నెలల సమయంలో ఏం చేస్తారని అన్నారు.హరీశ్‌రావు పదేళ్లు మంత్రిగా ఉండి ఏం చేశారు? ఆయన జలవనరులశాఖ మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన ప్రాజెక్టే కుంగింది.. దాని గురించి ఏం చెప్పాలి. పదేళ్లు మంత్రిగా ఉంటూ ఏం చేశారు?.. మళ్లీ మూడు నెలలు ఎందుకు? బీఆర్ఎస్ పార్టీ నిధులపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణల్లో నిజముంది. ఒక ప్రాంతీయ పార్టీకి రూ.1,400 కోట్లు ఎలా వచ్చాయి? హరీశ్‌రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.' అని మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ అప్పులు, తప్పులను సరి చేస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత గొడవలపై మహేశ్ స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీలో భిన్నాభిప్రాయాలు సహజమన్నారు. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. తుంగతుర్తి సమస్య కూడా పరిష్కారం అవుతుందని చెప్పారు. ఇరు వర్గాల వాదనలు వింటామన్నారు. పార్టీలో అందరూ సమానమే అని తేల్చిచెప్పారు. క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిజీగా ఉండడం వల్ల ఇద్దరు సీనియర్ నాయకులను సమస్య పరిష్కారం కోసం నియమించామని అన్నారు. సస్పెండ్ చేయడమే పరిష్కారం కాదన్నారు. వరంగల్‌లో మంత్రి కొండా సురేఖ- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తుంగతుర్తిలో నేతల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. దీనిపై ఇప్పటికే ఇద్దరు సీనియర్లను పరిశీలకులుగా నియమించామని చెప్పారు. వరంగల్ అంశాన్ని సచిన్ సావంత్‌కు, తుంగతుర్తి బాధ్యతను జగ్గారెడ్డికి అప్పగించాం. అందరితో చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వాన్ని కూలగొడతామని అన్నప్పుడు.. పది మంది ఎమ్మెల్యేలు తమకు మద్దతు ఇచ్చారని చెప్పారు. నీళ్ల దోపిడీ జరిగినప్పుడు ఈటల మంత్రిగా ఉన్నారని మహేశ్ గుర్తుచేశారు.

# టీఆర్ఎస్‌ను గెలిపిస్తే..అక్క రాజ్యం చూపిస్తా...

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కొత్త గంగారం గ్రామం ఆదివాసి నాయకపోడు గ్రామాల్లో సమస్యలు వారి జీవన విధానాన్ని తెలంగాణ రక్షణ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాజకీయాల కోసం రాలేదని.. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే మీ ముందుకు వచ్చానని అన్నారు. వెనకబడిన ఆదివాసీ గిరిజనుల కోసమే 'తెలంగాణ రక్షణ సేన' పార్టీని స్థాపించానని వివరించారు. సమాజంలో ఉన్న వెనకబడిన వ్యవస్థను మార్చడానికే ఆడబిడ్డగా ధైర్యంగా తాను ముందుకు వచ్చానని పేర్కొన్నారు. మీ గ్రామానికి రావడం పుట్టింటికి వచ్చినట్లుగా ఉంది.. గ్రామ దేవతల దర్శనం కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మార్పు రాలేదు.. నిరుద్యోగం, కరెంట్ కష్టాలు ఇంకా పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకపోడు జాతిని 'గోండు నాయకపోడు' అని పిలవడం తీవ్ర బాధాకరమని అన్నారు. 1950 రికార్డుల్లో నాయకపోడు పేరు లేకపోవడం దురదృష్టకరం.. గిరిజనుల హక్కుల కోసం ఢిల్లీ దాకా పోరాడుతామని పేర్కొన్నారు. తెలంగాణలో ఆదివాసీకి బిడ్డలు బైక్ కొందామన్నా బ్యాంకులు లోన్ ఇవ్వడం లేదని అన్నారు. బ్యాంకులు లూటీ చేసిన వారి అప్పులు మాఫీ చేసిన బీజేపీ సర్కార్.. గిరిజనులకు ఎందుకు రుణాలు ఇవ్వట్లేదు? అని ఆ పార్టీ నేతలను కవిత సూటిగా ప్రశ్నించారు. విదేశాల తరహాలో ఇక్కడి ఆదివాసీలకు రూ.2 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు బ్యాంక్ లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ పిల్లలందరికీ ఉచిత విద్య, వైద్యం అందించాలి.. ఇది వారి ప్రాథమిక హక్కు అని అన్నారు. ఎస్టీలకు కేటాయించిన వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని కల్వకుంట్ల కవిత ఆరోపించారు.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

నువ్వు పనికిరావని మీ మామే నిన్ను పదవి నుంచి తీసివేసి సర్టిఫికెట్ ఇచ్చాడు కదా' అంటూ ఎద్దేవా చేశారు. రూ. 38 కోట్లతో తమ్మిడిహెట్టి ప్రాజెక్టు చేపట్టి కనీసం పూర్తి చేయలేక పోయారని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో రూ. 20 కోట్లతో నిర్మిస్తున్న మోడల్ కాలనీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. బీఆర్ఎస్ నేతలపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కవిత ఆన్ రికార్డ్‌గా చెప్పిన 1400 కోట్ల కమిషన్ వ్యవహారాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

కనీసం మట్టి పరీక్షలు కూడా నిర్వహించకుండా, అధికారులు సూచించిన చోట కాకుండా ఐదు కిలోమీటర్ల దూరంలో, ఇసుకపై పునాది వేయడం వల్లే ప్రాజెక్టు కూలిపోతుందని సేఫ్టీ కంట్రోల్ ముందే హెచ్చరించినా బీఆర్ఎస్ వినలేదని ఉత్తమ్ మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ టీమ్ హెచ్చరించినా పట్టించుకోకుండా.. ఇప్పుడు కాంగ్రెస్‌పై నిందలు వేయడం సరికాదన్నారు. డ్యామ్ సేఫ్టీ అధికారులు నీటిని నిల్వ చేయొద్దని చెబుతున్నా.. బీఆర్ఎస్ నేతలు ఇంకా మోసపూరిత మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేటకు వస్తున్న నీళ్లు ఎస్సారెస్పీ స్టేజ్-2 ద్వారా వస్తున్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా కాళేశ్వరం నీళ్లు వదల్లేదని స్పష్టం చేశారు. తెలంగాణను అప్పులమయం చేసిన బీఆర్ఎస్ తప్పులను సరిదిద్దుతూ.. డ్యామ్ సేఫ్టీ అధికారుల సూచనల మేరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# సకలం చెరువు శిఖిలో ఫాతిమా కాలేజీ

**హైడ్రా ఎందుకు అక్కడికి వెళ్లడం లేదు**

**ఎంఐఎంకు కాంగ్రెస్ ఎందుకు కొమ్ము కాస్తోంది**

**ఎక్స్ వేదికగా బండి సంజయ్ విమర్శలు**

**హైదరాబాద్,జూలై 10 :** ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఫాతిమా మహిళా కళాశాల.. సకలం చెరువు పరిధిలో ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి ఆరోపించారు. ఇది ప్రపంచమంతా చూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చూడనట్లు నటిస్తోందని ఆయన మండిపడ్డారు. కళ్లున్నా చూడనట్లు నటిస్తూ ఎంఐఎం తొత్తుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎంఐఎం పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. పేదల ఇళ్లను హైడ్రా పేరుతో కూల్చివేస్తున్న ప్రభుత్వం.. అందరికీ కనిపిస్తున్న ఈ ఆక్రమణను మాత్రం ఎందుకు గుర్తించలేకపోతోందని ప్రశ్నిం చారు. ఈ మేరకు ఎక్స్



వేదికగా బండి సంజయ్ పోస్టు పెట్టారు. కాంగ్రెస్ నాయకులకు వెంటనే కంటి పరీక్షలు చేయించాల్సిన అవసరం ఉందంటూ బండి సంజయ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ నేతల కోసం రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ పరీక్షల తర్వాత కూడా వారికి చెరువు పక్కన కళాశాల కనిపించకపోతే సమస్య కళ్లలో కాదు.. వారి రాజకీయాల్లోనే ఉందని అర్థం చేసుకోవాలన్నారు. మరోవైపు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోం దన్నారు. కాంగ్రెస్ ఎక్కడ రాజకీయ రంగోలి వేయాలనుకుంటే అక్కడ ఫుల్ ట్యాంక్ లెవల్ గీతలు వారి మిత్రులకు అనుకూ లంగా మారిపోతున్నా యంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికార పార్టీ తనకు అనుకూల ంగా వ్యవస్థలను వినియోగిస్తోందని కేంద్ర మంత్రి ఆరోపించారు. కాగా, సకలం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఒవైసీ కాలేజీ ఉందనే అంశంపై ఇటీవల రాజకీయంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎక్స్ వేదికగా బండి సంజయ్ చేసిన పోస్టు.. తెలంగాణ రాజకీ యాల్లో మరోసారి దుమారం రేపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# గతంలో రైతుబంధు కోసం తిప్పించుకున్నారు

(మొదటి పేజీ తరువాయి)

రూ. 9 వేల కోట్లు ఇచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు. ఇప్పటివరకు 74 లక్షల మంది రైతులకు, 1.45 కోట్ల ఎకరాల భూములకు గానూ మొత్తం రూ. 8,759 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించామన్నారు. అలాగే మహిళా సంక్షేమానికి కట్టుబడి కేవలం రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలను అందించామని, పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ రైతును రాజుగా చూస్తున్నామని భట్టి స్పష్టం చేశారు. మరోవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఒక్కటి కూడా దెబ్బతినలేదని, కానీ బీఆర్ఎస్ నాయకులు రూ. 27,000 కోట్లతో అయిపోయే ప్రాజెక్టును రూ. 1,47,000 కోట్లకు పెంచి, కట్టక కట్టక కట్టిన కాళేశ్వరాన్ని కూల్చేశారని మండిపడ్డారు. హరీష్ రావు అబద్దాలన్నీ ప్రోగేసి మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ చేసిన అప్పులు, వడ్డీలు కడుతూనే తాము ఉద్యోగుల బిల్లులు క్లియర్ చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ నాయకుల భవిష్యత్తు అయిపోయిందని, వారు మళ్లీ మాయమాటలతో ఊళ్లలోకి వస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని, తరిమి తరిమి కొడతారని భట్టి విక్రమార్క హెచ్చరించారు.

# ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో మెగా పామ్ ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఒక్కో చిన్న గ్రామంలో 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు దాటిస్తే రూ.5 లక్షలు, పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలపైన సాగు ప్రోత్సహిస్తే రూ.10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు. ఎల్‌నినో రాబోతోందని.. తీవ్ర కరవు కాటకాలు వర్షాభావ పరిస్థితులు ఉంటాయని మంత్రి తెలిపారు. దీంతో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా రైతాంగం గురించి ఆలోచించే వారు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. దేశానికి ఆయిల్ పామ్ అత్యవసరమని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఇరాన్ యుద్ధం వల్ల ధరలు పెరుగుతున్నాయని.. ఆయిల్ పామ్ దిగుమతి చేసుకుంటే ఇబ్బందులు తప్పవని.. అందుకోసం సొంతంగా ఉత్పత్తి పెంచాలని కోరారు. గత సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్ట్ లేనప్పటికీ 25 శాతం అదనంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ఆయిల్ పామ్‌కు పెద్దగా నీళ్లు అవసరం లేదన్నారు. చెన్నూరులో కూడా ఆయిల్ పామ్ సాగు వైపు చూస్తున్నారన్నారు '100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసిన గ్రామాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.5 లక్షలు ప్రోత్సాహకం ఇస్తే.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నేను కూడా రూ.5 లక్షలు ఇస్తాను' అని మంత్రి వివేక్ ప్రకటించారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ డ్రామాలు

**హైదరాబాద్,జూలై 10 :** కాళేశ్వరం విషయంలో డ్రామాలు ఆడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్‌పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ చేయకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణకు నీళ్ల జంక్షన్ మిడ్ మానేరు అని తెలిపారు. కరువు వస్తుందని తెలిసీ ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. లోలెవల్ పాయింట్‌కు వచ్చే నీటిని ఎందు కు ఎత్తిపోయడం లేదని ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. 'నేను తెలంగాణ మట్టిబిడ్డను.. ఉద్యమకారున్ని.. అదే నా గుర్తింపు. నాకు తెలంగాణ ఫస్ట్.. తర్వాతే పార్టీ.. వ్యక్తిగతం. రాజకీయాల కోసం తెలంగాణ ప్రజలకు నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోను. చీల్చి చెండాడుతా. నేను ఒకరు ఆడించినట్టు ఆడే వ్యక్తిని కాదు. మేము స్వయం ప్రకాశితులం. ఎవరో మాట్లాడిస్తేనో.. స్క్రిప్ట్ రాసి ఇస్తేనో.. ఎవరి మెప్పుకోసమో మాట్లాడేవాళ్లం కాదు. అలా ఆరోపించే నీచులకు నేను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. నేను కాంగ్రెస్ పార్టీని, ఇంకో పార్టీని తిట్టడానికి రాలేదు. పని చేయాల్సిన వారిని అడుగుతున్నా. దేవాదులకు బెరాజ్ లేదు.. లేకుండానే నీళ్ల పంపు చేస్తున్నారు. మేడిగడ్డలో నీళ్లు నింపమని అడగడం లేదు.. ఉన్న నీళ్లను పంప్ చేయమని అడుగుతున్నా. రాజకీయాలు చేసి రైతులను ఇబ్బంది పడితే ఖబర్దార్. హైదరాబాద్‌కి ఇప్పుడే 107 ఓఉఆ నీళ్ల సరఫరా తక్కువ ఉంది. నీటి కొరత వస్తే ఎటు పోవాలి' అని ఈటల పేర్కొన్నారు.

# రెండుచోట్ల ఓటు ఉంటే ఏడాది జైలు..

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని చెప్పారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన 'మీట్ ది ప్రెస్'లో మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంతోపాటు రాష్ట్రంలో 'సర్' ప్రక్రియ పురోగతిని వెల్లడించారు.తెలంగాణవ్యాప్తంగా 'సర్' ప్రక్రియ ప్రశాంతంగా సాగుతున్నదని, సేకరించిన పత్రాల డిజిటలైజేషన్ ప్రక్రియ ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందని వారు, ఓటు ఉండి ఫారం రాని వారు వెంటనే తమ పరిధిలోని బీఎల్‌వోను సంప్రదించాలని సూచించారు. అర్హులు అందరూ ఎన్యుమరేషన్ ఫారం నింపి ఇవ్వాల్సిందేనని, లేనిపక్షం లో ఓటరు జాబితాలో పేరు రాదని స్పష్టంచేశారు. ఒకవేళ ఇప్పుడు ఫారాలు రాకపో తే, ఆగస్టులో ఫారం-6, ఫారం-8 ఇస్తారని, వాటిని నింపి ఇవ్వవచ్చని పేరొన్నా రు. 'సర్' ప్రక్రియ ముగిసిన తర్వాత కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం ఉంటుందని, దరఖాస్తు చేసుకున్న నెల రోజుల్లోనే ఈసీఐ ఓటరు కార్డు అందిస్తుందని తెలిపారు. **89 లక్షల మంది 'అనామలీస్' ఓటర్ల గుర్తింపు** తెలంగాణలో తప్పుడు వివరాలు, అక్షర దోషాలు ఉన్న సుమారు 89 లక్షల మంది 'అనామలీస్' ఓటర్లను ఈసీఐ గుర్తించిందని, వారికి త్వరలోనే నోటీసులు జారీ చేస్తామని సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. 2002 నాటి డాటా లేని ఓటర్లకు నోటీసులు ఇచ్చి ప్రత్యేక సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఏజెన్సీ ఏరియాల్లో 59% ఫారాలు తిరిగి వచ్చాయని, పాతబస్తీలోని ఏడు నియోజకవర్గాల్లోనూ ఫారాలు అంది డిజిటలైజేషన్ సాగుతున్నదని చెప్పారు. ఓటు లేకపోతే సంక్షేమ పథకాలు ఇస్తరా? లేదా? అనేది ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయమని ఆయన ఈ సందర్భంగా పేరొన్నారు.ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియ అప్‌డేట్‌ను ఎస్ఎంఎస్ రూపంలో ఎందుకు ఇవ్వడం లేదని అడిగిన ప్రశ్నకు.. ఇది కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయమని తెలిపారు. 30 ఏండ్లుగా ఒకే ఇంట్లో ఉంటున్నా, ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకొంటున్నప్పటికీ, 'సర్'లో ఓటర్లు తమ ఓటును మళ్లీ పునరుద్ధరించుకోవాల్సిందేనని స్పష్టంచేశారు. పట్టణ, నగర ప్రాంతాల్లో బీఎల్‌వోలు ఇండ్ల వద్దకు రావడం లేదన్న ప్రశ్నకు.. వారికి మున్సిపల్ సిబ్బందిని సహాయకులుగా నియమించినట్టు పేర్కొన్నారు.

# హజ్ యాత్రికులకు రూ. 10వేల రీఫండ్

**హైదరాబాద్,జూలై 10 :** హజ్- 2026 యాత్రికులకు సంబంధించి రాష్ట్ర హజ్ కమిటీ శుక్రవారం కీలక ప్రకటన చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ మేరకు, హజ్ యాత్రికులకు రూ. 10వేల చొప్పున రీఫండ్ చేసే ప్రక్రియను ప్రారంభించినట్లు హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ షా గులాం అఫ్జల్ బియాబాని ఖుస్రో పాషా తెలిపారు.ఈ మొత్తాన్ని నేరుగా యాత్రికుల బ్యాంక్ ఖాతాల్లో ఆన్‌లైన్ కోర్ బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా జమ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విమాన ఇంధన ధరల పెంపు నేపథ్యంలో, హజ్ కమిటీ ఆఫ్ ఇండియా సర్క్యులర్ నంబర్ 42 ప్రకారం.. ఇంకా చెల్లించని యాత్రికులు రూ. 10వేల చొప్పున నేరుగా హజ్ కమిటీ ఆఫ్ ఇండియాకు చెల్లించాలని సూచించారు. ఇప్పటికే 2,871 మంది యాత్రికులు సౌదీ అరేబియాకు వెళ్లినందున, మిగిలిన వారు ఈ నిబంధనను పాటించాలని కమిటీ కోరింది. యాత్రికులు ఈ విషయాన్ని గమనించి, తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# ఇందిరమ్మ ఇల్లు దర్వాజా స్థిర ప్రతిష్ట కార్యక్రమంలో కౌన్సిలర్,సర్పంచ్





**మంథని నియోజక వర్గం, జూలై 10, ప్రజావాణి:**గౌతమీనగర్ (గంగాపురి)లో గడిపెల్లి మంగమ్మ కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు దర్వాజా స్థిర ప్రతిష్ట కార్యక్రమంలో నాలుగవ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు, ఖానాపూర్ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య హాజరయ్యారు. వేద బ్రాహ్మణులు నిర్ణయించిన శుభ ముహూర్తములో సాంప్రదాయ బద్ధంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో దర్వాజా ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ స్రవంతి, సర్పంచ్ అరుణ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు చొరవతో మంథని ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పక్కా గృహాలు అర్హులైన వారికి మంజూరు చేసిందని లబ్ధిదారులు అందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బీరంగూడలో కిసాన్ షాపింగ్ మాల్ ప్రారంభం.. ముఖ్య అతిథిగా గోదావరి అంజిరెడ్డి

- **ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి: గోదావరి అంజిరెడ్డి**





**రామచంద్రపురం, జూలై 10 (ప్రజావాణి):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన కిసాన్ షాపింగ్ మాల్ను గౌరవ బీజేపీ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ గోదావరి అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాల్‌ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ, బీరంగూడతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఒకే చోట నాణ్యమైన ఉత్పత్తులు, మెరుగైన సేవలు అందించడంలో కిసాన్ షాపింగ్ మాల్ కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక వ్యాపారాభివృద్ధికి ఇలాంటి సంస్థలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ దేశ్‌పాండే, జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ, ఇతర పార్టీ నాయకులు, ప్రముఖులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా గీట్ల జనార్ధన్ రెడ్డి 88వ జయంతి వేడుకలు



**మంథని నియోజక వర్గం , జూలై 10 ప్రజావాణి:** మాజీ ఎమ్మెల్సీ, మంథని మేధావి, కవి, రచయిత, నిరంతర రాజకీయ పోరాటయోధుడు స్వర్గీయ గీట్ల జనార్ధన్ రెడ్డి 88వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రఘోత్తం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్ ఆకుల రాజబాపు, విద్యార్థి జేఏసీ నాయకుడు బెజ్జంకి డిగంబర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీట్ల జనార్ధన్ రెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రజల కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడని కొనియాడారు. మంథని అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడిగా గీట్ల జనార్ధన్ రెడ్డిని స్మరించుకున్నారు.

# ఇథనాల్ వ్యర్థ జలాలపై బీజేపీ ఆగ్రహం..

- **కాలుష్యాన్ని వెంటనే అరికట్టాలని డిమాండ్**



**బెజ్జంకి,జూలై 10 (ప్రజావాణి)**సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల, నర్సింహుల పల్లి ప్రాంతాల్లోని ఇథనాల్ ఫ్యాక్టరీ నుంచి శుద్ధి చేయని వ్యర్థ జలాలను విడుదల చేయడంతో రైతులు, పశువులు, మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ మండల శాఖ ఆరోపించింది. వ్యర్థ జలాల వల్ల వ్యవసాయ భూములు కలుషితమవడంతో పాటు పశువుల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడిందని, చెరువులు, వాగుల్లో చేపలు నష్టపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గొల్లకుంట నుంచి దాచారం శివారులోని వొర్రెలో ప్రవహిస్తున్న వ్యర్థ జలాలను బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు కొలిపాక రాజు తదితరులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, రైతుల జీవనోపాధి, పర్యావరణానికి హాని కలిగిస్తున్న కాలుష్యాన్ని వెంటనే అరికట్టి, ఫ్యాక్టరీపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి శుద్ధి చేయని వ్యర్థ జలాల విడుదలను నిలిపివేసి, శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బుర్ర మలేశం గౌడ్, మండల నాయకులు బోయినిపల్లి అనిల్ రావు, సంగా రవి, బమండ్ల జ్యోతి, గుగ్గిళ్ల సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య, వడ్లూరి సాయిలు, గుంటి సాయి చందు, కొడిముంజ రాజు, గాజె శ్రీను, బొడిగే రేనేశ్, సుద్దాల సాయి తదితరులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గంలోని జగన్నాధపురం సమీపంలో ఆశీర్వాద సభ పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మధిర నియోజకవర్గం దళిత కుటుంబాల తరపున సోషల్ మీడియా వేదికగా బహిరంగ లేక రాస్తున్న

- **ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బంక మల్లయ్య**



**మన ప్రజావాణి మధిర ఆర్ సి జూలై 10**మధిర అత్యధికంగా దళిత కుటుంబాలు ఉన్న నియోజకవర్గశీ గతంలో మా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఐదు మండలాలను ప్రయోగాత్మకంగా పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని ఆయా మండలాలను ఒక్కో దళిత కుటుంబానికి పదిలక్షలు చొప్పున దళిత బంధు పథకం కింద మంజూరు చేయడం జరిగింది అందులో భాగంగానే చింతకాని మండలంలో మీరు సభ పెట్టే మండలంలో 4200 కుటుంబాలకు పైగాఈ పథకం ద్వారా విజయవంతంగా మండలంలోని అన్ని దళిత కుటుంబాలకు ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలిగాం ఏ ఒక్క దళిత కుటుంబాన్ని మీరు స్వయంగా అడిగి తెలుసుకున్న ఈ పథకం మాకు అందిందని ధైర్యంగా చెప్పగలుగుతారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మరియు చేవెళ్ల డిక్లరేషన్లు ఇచ్చిన హామీ అంబేద్కర్ అభయహస్తం కింద ఒక్కో దళిత కుటుంబానికి రూ 12 లక్షల ఇస్తామని వాగ్దానం చేశారు కానీ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్ళు పూర్తిగా వస్తున్న ఆ పథకం ఊసే లేదు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో చింతకాని మండలం లో సంపూర్ణంగా పూర్తయిన సంగతి విధితమే! బోనకల్లు ముదిగొండ మధిర ఎర్రుపాలెం మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఏ ఒక్క మండలాన్ని ఈ సభ వేదిక ద్వారా ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ప్రకటించాలని మేము డిమాండ్ చేస్తున్నాం లేదంటే మీరు ఇచ్చిన హామీ గాని ఈ పథకం ఆ న వాళ్లు గాని ఊసే లేదని యావత్ దళిత సోదరులు భావించాల్సి వస్తుంది ఉపముఖ్యమంత్రి గారు ఈరోజు పత్రికల్లో ఈ సందర్భంగా చేసినవన్నీ చెప్పుకోవడానికి ఈ సభ అని ప్రకటించారు చేయబోయేవి కూడాచెప్పుకునే దానిలో భాగంగా మధిర నియోజకవర్గంలో ఈ సభ వేదిక ద్వారా ఒక్కో దళిత కుటుంబానికి రూ 12 లక్షల ఇచ్చే అంబేద్కర్ అభయ హస్తపథకాన్ని ఒక మండలంను తీసుకొని పైలెట్ ప్రాజెక్టు కింద ప్రకటించాలని మేం డిమాండ్ చేస్తున్నాం! ఈ సభకు హాజరయ్యే ఇటీవల కొత్తగా గెలిచిన దళిత సర్పంచులు గాని మున్సిపల్ కౌన్సిలర్లు గాని ఇక్కడకు హాజరయ్యే దళిత సోదరి సోదర నిరుద్యోగ యువత ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని రావాలని వారిని వినమ్రంగ విజ్ఞప్తి చేస్తున్నాను

# తెలంగాణ లో 1,500 ఆర్టీసీ కండక్టర్ పోస్టులకు గ్రీన్ సిగ్నల్

- **పరీక్ష లేకుండానే జాబ్!**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 10 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్రవ్యాప్తంగా 1,500 ఆర్టీసీ కండక్టర్ పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నియామక ప్రక్రియను తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (టీ. జి.ఎస్.ఆర్.టీ.సి)స్వయంగా నిర్వహించనుంది. ప్రభుత్వం నుంచి అనుమతి లభించడంతో నియామకాలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు వేగవంతం చేశారు. త్వరలోనే అధికారిక నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**టెన్త్ మార్కుల ఆధారంగానే ఎంపిక**

ఈ కండక్టర్ పోస్టులకు అభ్యర్థుల ఎంపికను 10వ తరగతి మార్కుల ఆధారంగా చేపట్టే అవకాశముందని సమాచారం. గతంలో కూడా ఆర్టీసీ ఇదే విధానాన్ని అనుసరించింది. అయితే మధ్యలో ఎస్.ఎస్.సి పరీక్షల్లో గ్రేడింగ్ విధానం అమల్లోకి రావడంతో ప్రస్తుతం ఒకే నియామక ప్రక్రియలో కొంతమంది అభ్యర్థులకు మార్కులు, మరికొందరికి గ్రేడ్ పాయింట్లు ఉండే పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రేడ్ పాయింట్లను మార్కుల శాతంగా ఎలా పరిగణించాలనే అంశంపై ఆర్టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి ఎస్సెస్సీ బోర్డుకు ఇప్పటికే లేఖ పంపినట్లు సమాచారం. బోర్డు నుంచి స్పష్టత వచ్చిన వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసే దిశగా చర్యలు తీసుకోనున్నారు.

**దశాబ్దం తర్వాత భారీ నియామకాలు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీజీఎస్ఆర్టీసీలో ఇప్పటి వరకు రెగ్యులర్ కండక్టర్ పోస్టుల భర్తీ జరగలేదు. ఈ మధ్యకాలంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పదవీ విరమణ చేయడంతో ఖాళీలు పెరిగిపోయాయి. తాత్కాలికంగా ఔట్‌సోర్సింగ్ విధానంలో కొంతమందిని నియమించినప్పటికీ శాశ్వత నియామకాల కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో దాదాపు పదేళ్ల తర్వాత భారీ స్థాయిలో కండక్టర్ పోస్టుల భర్తీ జరగబోతోంది.

**ఆర్టీసీలో తీవ్ర సిబ్బంది కొరత**

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో 2,000కు పైగా కండక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇటీవల కొత్త బస్సులు కూడా సేవల్లోకి రావడంతో సిబ్బంది అవసరం మరింత పెరిగింది. మొత్తం మీద 3 వేలకుపైగా కండక్టర్ల అవసరం ఉందని ఆర్టీసీ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో మొదటి దశలో 1,500 పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సిబ్బంది కొరత కొంత మేర తగ్గే అవకాశం ఉంది.

**డబుల్ డ్యూటీలతో కొనసాగుతున్న సేవలు**

కండక్టర్ల కొరత కారణంగా ప్రస్తుతం అనేక డిపోల్లో ఉన్న ఉద్యోగులతోనే డబుల్ డ్యూటీలు చేయిస్తున్నారు. కొన్ని దూరప్రాంత సర్వీసుల్లో డ్రైవర్లే టికెట్లు జారీ చేసే పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. అదనంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో సేవలను కొనసాగిస్తున్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా రెగ్యులర్ నియామకాలను చేపట్టాలని ఆర్టీసీ చాలా కాలంగా ప్రభుత్వాన్ని కోరుతోంది.

**త్వరలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం**

ఎస్.ఎస్.సి బోర్డు నుంచి గ్రేడింగ్ విధానంపై స్పష్టత వచ్చిన వెంటనే ఖాళీల వివరాలు, అర్హతలు, రిజర్వేషన్, దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియ వంటి పూర్తి వివరాలతో అధికారిక నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు ఆర్టీసీ నుంచి వచ్చే అధికారిక ప్రకటనపై దృష్టి ఉంచాలని అధికారులు సూచిస్తున్నారు.

# డా ఏ ఎస్ రావు నగర్ లో వాసన్ ఐ కేర్ ఆసుపత్రి ప్రారంభం

- **ప్రారంబించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**







**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 10 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** డా. ఏఎస్ రావు నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వాసన్ ఐ కేర్ ఏ ఎస్ జి ఆసుపత్రిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఆధునిక వైద్య సదుపాయాలతో కూడిన కంటి ఆసుపత్రి ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు. నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు చేరువ కావడం ద్వారా కంటి సంబంధిత వ్యాధుల నిర్ధారణ, చికిత్స మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, అవసరమైన సమయంలో నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి వైద్య బృందం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అత్యాధునిక సాంకేతికతతో నాణ్యమైన కంటి వైద్య సేవలను ప్రజలకు అందిస్తామని తెలిపారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రి విభాగాలను పరిశీలించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన మార్కెట్ గోదాం నిర్మాణానికి భూమి పూజ...

- **నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 10** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ ఆధ్వర్యంలో రూ. 2.75 కోట్ల వ్యయంతో 2,500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం గల నూతన మార్కెట్ గోదాం నిర్మాణ పనులకు భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం రోజు శంకు స్థాపన చేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వ హించిన అనంతరం స్థానిక శాసనసభ్యులు శంకు స్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగిస్తూ రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రైతులు ఎంతో శ్రమించి పండించిన ధాన్యం ఇతర వ్యవసాయ ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ చేసుకునేందుకు ఈ నూతన గోదాం ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. సరైన నిల్వ సదుపాయాలు లేక రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆధునిక గోదాముల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ గోదాం నిర్మాణం పూర్తయిన తర్వాత 2,500 మెట్రిక్ టన్నుల వరకు వ్యవసాయ ఉత్పత్తులను శాస్త్రీయ పద్ధతిలో నిల్వ ఉంచే అవకాశం కలుగుతుందని, దీని ద్వారా రైతులకు నాణ్యమైన నిల్వ సదు పాయం అందడంతో పాటు మార్కెట్‌లో అనుకూల ధర లభించే వరకు తమ పంటలను భద్రపరచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ గోదాం గూడూరు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరుస్తుం దని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ ముందుకు సాగు తోందన్నారు. సాగునీరు , గోదాములు , మార్కెట్ యార్డుల అభివృద్ధి , రైతులకు అవసరమైన సదుపాయాల కల్పన వంటి అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని , రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు , పిఎసిఎస్ ఛైర్మన్లు , వైస్ ఛైర్మన్లు , డైరెక్టర్లు , భువనగిరి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు , సీనియర్ నాయకులు , మండల , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు , సర్పంచులు , వార్డు సభ్యులు , యార్డ్ కమిటీ ప్రతినిధులు , సంబంధిత శాఖల అధికారులు , రైతులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాస్త్రీయ సమాజ నిర్మాణానికి జెవివి కృషి ప్రశంసనీయం...

- నేను ఆడపిల్లను అనే వాల్ క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈఓ.
- జిల్లా విద్యాశాఖ అధికారి బి. బిక్షపతి



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 10** యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) కార్యాలయంలో శుక్రవారం రోజు జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా " నేను ఆడపిల్లను " అనే వాల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం బిక్షపతి మాట్లాడుతూ శాస్త్రజ్ఞానం ద్వారా మూఢ విశ్వాసాలను అశాస్త్రీయ భావాలను ఎండ కట్టడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక మౌలిక స్వభావాలను గూర్చి సమగ్రమైన శాస్త్రీయ అవగాహనను పెంపొందించడం , వాటికి పరిష్కారాలను అన్వేషించడంలో జెవివి కృషి బాగుందన్నారు. ప్రకృతి పానీయాలను సేవించాలని , కాలుష్య నియంత్రణ ఉండాలని ప్లాస్టిక్ వ్యతిరేక పోరాటాలు జీవవైద్యాన్ని కాపాడు కోవడం కోసం విశేష కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల కోసం సైన్సు , ప్రగతి కోసం సైన్స్ సాలంబలం కోసం సైన్స్ అనే ఆశలతో జన విజ్ఞాన వేదిక ముందుకు వెళు తుందన్నారు. దీంతో పాటు సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు పార దోలుటకు కూడా కృషి చేస్తుందన్నారు. నేను ఆడ పిల్లను అందుకే నేను తప్పక చదవాలి అనే వాల్ క్యాలెండర్ కు విశేష స్పందన లభించిందని ఆడపిల్లలు చదువు కోవాలనే జనవిజ్ఞాన వేదిక చేస్తున్న ప్రయత్నం అభినందనీయం.మీరు నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్ని ఆకట్టు కుంటున్నాయన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్య దర్శి ఎన్. వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చెకుముకి , సైన్స్ టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తున్నామని రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది విద్యార్థినీ , విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక అనునిత్యం ప్రజల్లో , విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించు కోవడం కోసం ప్రయత్నం చేస్తుందని , మా సైన్స్ సంస్థ అభివృద్ధికి మీ అందరి సహకారాలు కావాలని మా సంస్థలో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్య క్రమంలో పి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు కే. అమరేందర్ ,జిసిడిఓ రాధ ,సెక్టోరల్ ఆఫీసర్స్ నాగిరెడ్డి , అయ్యంగార్ , జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు కరుణాకర్ రెడ్డి, శశిధర్ రెడ్డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం లో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

- వాటర్ వర్క్స్ సి జి ఎమ్ పంకజ ను కలిసిన బండారి లక్ష్మా రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 10 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో తాగునీటి సరఫరా, నీటి ఒత్తిడి సమస్యలు, కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు, లీకేజీల నివారణ, మురుగునీటి నిర్వహణ తదితర అంశాలపై వాటర్ వర్క్స్ సీజీఎం పంకజా ని శుక్రవారం నాడు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా నీటి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే పాత పైప్‌లైన్‌ల కారణంగా తరచూ ఏర్పడుతున్న లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మురుగునీటి సమస్యలు అధికంగా ఉన్న కాలనీలలో ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. సమావేశంలో అధికారులు నియోజకవర్గంలో కొనసాగుతున్న వాటర్ వర్క్స్ పనుల పురోగతిని వివరించగా, ప్రజల సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# రాజపేట పిఏసిఎస్ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం...

- పాల్గొన్న ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 10** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని శుక్రవారం రోజు ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రాజపేట మండల పిఏసిఎస్ నూతన చైర్మన్‌గా నియమితులైన నమిల మహేందర్ గౌడ్ , వారి పాలకమండలి సభ్యులతో కూడా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రమాణ స్వీకారం చేయించి అభి నందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, సహకార సంఘాలు రైతులకు అండగా నిలిచి వ్యవసాయాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు , వ్యవసాయ రుణాలు , ఎరువులు , విత్తనాలు మరియు ఇతర సేవలను పారదర్శకంగా అందించడం లో పిఏసిఎస్ పాలకవర్గం బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని , సహకార సంఘాల బలో పేతానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులు రైతుల విశ్వాసాన్ని నిలబెట్టేలా సేవాభావంతో పని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , సహకార శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , పిఏసిఎస్ సభ్యులు , రైతులు , కార్యకర్తలు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మైలారం గ్రామంలో యాదవ సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా అధ్యక్షులు గా బత్తిని చిన్న తిరుపతి ఎన్నిక



**ప్రజావాణి శాయంపేట** మండలంలోని మైలారం గ్రామంలో మల్లికార్జున యాదవ కుల సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఐదు సంవత్సరాల ఒక సారి ఎన్నికలు జరుగుతాయి ఈ సంవత్సరం ఏకగ్రీవంగా బత్తిని చిన్న తిరుపతి అధ్యక్షులుగా. ఉపాధ్యక్షులుగా బొంతల రవి ప్రధాన కార్యదర్శిగా బొంతల కనకమల్లు కార్యదర్శి గా కన్నె బోయిన రమేష్ మెంబర్లుగా బొంతల నాగరాజు,కొడారీ మహేష్, బొంతల శ్రీను , పెరుగు చందు, గొల్ల చిన్న కుమార్ ఎన్నుకోబడ్డారు. అధ్యక్షులుగా ఎన్నుకోబడిన తిరుపతి మాట్లాడుతూ కుల సంఘానికి అన్ని విధాల కట్టుబడి ఉంటానని నాకు ఈ పదవి అప్పజెప్పిన సంఘం పెద్దలకు మరియు సభ్యులకుకృతజ్ఞతలు తెలిపారు.

# ఉప్పల్ నియోజకవర్గం లోని పలు కాలనీ లలో బస్తీ దవాఖానలు ఏర్పాటు చేయాలి

- మంత్రి దామోదర్ రాజనర్సింహ ని మర్యాదపూర్వకంగా కలిసిన
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 10 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర్ రాజనర్సింహ ని శుక్రవారం నాడు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని పలు పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో బస్తీ దవాఖానల ఏర్పాటు కోసం వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో బస్తీ దవాఖానలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ దవాఖానల ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్సలు, అవసరమైన మందులు సకాలంలో అందించడంతో పాటు ఆరోగ్య సేవలు మరింత చేరువ అవుతాయని ఎమ్మెల్యే వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.

# తుర్కపల్లి పిఏసిఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం...

- చైర్మన్..పాలకవర్గ సభ్యులతో ప్రమాణం చేయించిన ప్రభుత్వ విప్.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 10** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య హాజరై నూతనంగా నియమితులైన చైర్మన్ , పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రం నుంచి పిఏసిఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వ హించారు. ర్యాలీలో ప్రజా ప్రతినిధులు , రైతులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నూతన పాలకవర్గానికి ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తుర్కపల్లి పిఏసిఎస్ చైర్మన్‌గా ధరావత్ శంకర్ నాయక్ తో పాటు నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, సహకార సంఘాలు రైతుల ఆర్థికాభివృద్ధికి కీలకమైన సంస్థలని అన్నారు. రైతు లకు అవసరమైన రుణాలు , ఎరువులు ,విత్తనాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించి సంఘాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దాలని నూతన పాలక వర్గానికి సూచించారు. రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , పిఏసిఎస్ డైరెక్టర్లు , రైతులు , అధికారులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి సిఐ సుధాకర్ రెడ్డి ఎస్సై పరమేష్



**ప్రజావాణి శాయంపేట** మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో సర్పంచ్ దాసి స్వాతి శ్రావణ్ కుమార్ ఉప సర్పంచ్ కాల్వల నరేందర్ మరియు గ్రామ పాలకవర్గం సభ్యుల సహకారంతో రూపాయలు 25 వేల విలువైన నాలుగు సోలార్ సిసి కెమెరాల కోసం సిఐ సుధాకర్ రెడ్డి మరియు ఎస్సై పరమేష్ సమక్షంలో సీసీ కెమెరాలు డెమోన్స్ట్రేషన్ నిర్వహించారు ప్రతి గ్రామ పెద్దలు ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నేరాల నియంత్రణలో భాగంగా గ్రామాలలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను సామర్థంగా అరికట్ట వచ్చావని ఒక్క సీసీ కెమెరా ఎంతోమంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని సీఐ సుధాకర్ రెడ్డి ఎస్ఐ జక్కుల పరమేష్ అన్నారు

# సంగెం,ధర్మారెడ్డిపల్లి, గోకారం కాలువకు పునర్జీవం...

- పనులను పర్యవేక్షించిన శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.









**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 10** భువనగిరి నియోజక వర్గంలోని వలిగొండ మండలం సంగెం , ధర్మారెడ్డిపల్లి , గోకారం గ్రామాల పరిధిలో రూ.124 కోట్ల వ్యయంతో చేపట్టిన ధర్మారెడ్డి కాలువ అభివృద్ధి పనులను భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం రోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి , నాణ్యత , కాలువ వెడల్పు , లోతు , నీటి ప్రవాహానికి చేపట్టిన ఏర్పాట్లు , కాలువకు ఆనుకుని నిర్మిస్తున్న దారి తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణం గా ధర్మారెడ్డి కాలువ పూర్తి గా శిథిలావస్థకు చేరు కుందన్నారు. కాలువలో రాళ్లు , మట్టి , పిచ్చి మొక్కలు పేరుకు పోవడం తో నీటి ప్రవాహం నిలిచి పోయి రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అంతేకాకుండా కాలువ పక్కన ఉన్న దారి కూడా పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు , రైతులు నడిచి వెళ్లడానికే ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రూ.124 కోట్ల భారీ నిధులను మంజూరు చేసి ధర్మారెడ్డి కాలువను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. కాలువ లో ఉన్న అడ్డంకులన్నింటినీ తొలగించి , నీరు ఎలాంటి ఆటంకం లేకుండా చివరి ఆయకట్టు వరకు చేరే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనులు చేపట్టామని పేర్కొన్నారు. కాలువతో పాటు పక్కనే ఉన్న రహదారిని కూడా అభివృద్ధి చేయడం వల్ల గతంలో నడవడానికి కూడా వీలు లేని పరిస్థితి నుంచి నేడు వాహనాలు సైతం సులభంగా రాకపోకలు సాగించే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ అభివృద్ధి పనులు రైతుల తో పాటు స్థానిక ప్రజలకు కూడా ఎంతో ప్రయోజన కరంగా నిలుస్తాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన మూసీ ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా సంగెం బ్రిడ్జి మంజూరు కావడం ఈ ప్రాంత అభివృద్ధిలో మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామీణ మౌలిక సదు పాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని , ప్రతి రూపాయి ప్రజల సంక్షేమాని కే ఖర్చు చేస్తోందన్నారు. ధర్మారెడ్డి కాలువ అభివృద్ధి పనులు పూర్తికావడంతో సంగెం , ధర్మారెడ్డిపల్లి , గోకారం , వర్కట్‌పల్లి గ్రామాల రైతులకు సాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ కాలువ ద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందడంతో వ్యవసాయోత్పత్తి పెరగడమే కాకుండా రైతుల ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 17వ తేదీన ధర్మా రెడ్డి కాలువలో నీటిని విడుదల చేయనున్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పంటల సాగును మరింత విస్తరించి అధిక దిగు బడులు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని , మిగిలిన పనులను నిర్ణీత గడువు లోపు పూర్తి చేసి ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల , పట్టణ ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ మండల , గ్రామ నాయకులు , సంబంధిత శాఖల అధికారులు , స్థానిక ప్రజాప్రతినిధులు , రైతులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట లో 'మీడియా పాయింట్' కార్యాలయాన్ని ప్రారంభించిన సీనియర్ విలేకరులు






**మన సమగ్ర ప్రజావాణి జులై 10 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మీడియా పాయింట్ కార్యాలయాన్ని పలువురు సీనియర్ విలేకరులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మీడియా పాయింట్ జర్నలిస్టులకు సమాచార మార్పిడి, సమావేశాలు నిర్వహించేందుకు ఉపయోగకరమైన వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాయింట్ కీలక పాత్ర పోషించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సాగర్ మధుకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, సీనియర్ విలేకరులు, మాజీ కౌన్సిలర్ డాకూరి శివశంకర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ పైసల్,టి వై జె ఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, బి ఆర్ ఎస్ లీడర్ రఫీక్,పలువురు విలేకరులు, మీడియా ప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## కూల్ టెక్ సర్వీస్ సెంటర్ షాప్ ను ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)





**మన సమగ్ర ప్రజావాణి జులై 10 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**జోగిపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన కూల్ టెక్ సర్వీస్ సెంటర్ షాప్ ను అందోల్--జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) శు భారంభం చేశారు. ఈ సందర్భంగా షాపు యజమాని మహమ్మద్ ను అభినందిస్తూ, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కూల్ టెక్ సర్వీస్ సెంటర్‌లో ఏసీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, కూలర్లు, మిక్సీలు, ఫ్యాన్లు తదితర ఎలక్ట్రికల్ పరికరాలకు రిపేర్ సేవలు అందుబాటులో ఉంటాయని యజమాని మహమ్మద్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అర్ఫత్, కౌన్సిలర్ అనిల్, టీ వై జె ఎఫ్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆబేద్,మీర్ గోహర్ అలీ, ఫెరోజ్, నయీమ్, బాబా, మొఖోధర్ ఖాన్, చోటు ఖాన్ స్థానిక ప్రముఖులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు మరియు ప్రజలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ తిరుపతి గంగమ్మ



**మన ప్రజావాణి సదుం, జూలై 10:**అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుం మండలంలో వెలసిన శ్రీ తిరుపతి గంగమ్మ దేవస్థానంలో ప్రతి శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, విశేష అలంకరణలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకునేందుకు సదుం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు .ప్రతి శుక్రవారం ఉదయం వేదమంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం పుష్పాలు, ఆభరణాలతో విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనమిస్తున్నారు. నిత్య పూజలను ఆలయ పూజారి చెన్నూరి వెంకటరమణ దంపతులు నిర్వహిస్తుండగా, ప్రతి శుక్రవారం ప్రత్యేక అలంకరణను పూజారి గోపీకృష్ణ భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పసుపులేటి వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం అమ్మవారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని తమ మనసులోని కోరికలను వేడుకుంటే అమ్మవారి అనుగ్రహంతో అవి నెరవేరుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే ఆలయ విగ్రహ ప్రతిష్ఠ, నిర్మాణ కార్యక్రమాలకు పసుపులేటి రవీంద్ర విశేష సహకారం అందించారని తెలిపారు. సదుం మండలంలో ఇలాంటి మహిమాన్వితమైన శక్తి స్వరూపిణి శ్రీ తిరుపతి గంగమ్మ అమ్మవారు వెలసి ఉండటం గ్రామ ప్రజల అదృష్టమని, ప్రతి ఒక్కరూ అమ్మవారి సేవలో పాల్గొని ఆమె కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్తలు, పూజారులు భక్తులకు పిలుపునిచ్చారు.

## మృతుల కుటుంబీకులను పరామర్శించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ బక్కి వెంకటయ్య



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** మృతుల కుటుంబీకులను పరామర్శించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ బక్కి వెంకటయ్య.రుద్రారం గ్రామ వాస్తవ్యులు గుండమనేని బాలకిషన్ రావు గారు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈరోజు చైర్మన్ వెంకటయ్య గారు వారి కుటుంబీకులను పరామర్శించి అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఇబ్రహీంపూర్ గ్రామ వాస్తవ్యులు కోమండ్ల నారాయణరెడ్డి గారి సతీమణి మంజుల గారు మరణించగా చైర్మన్ వెంకటయ్య గారు అతనిని వారి స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య గారితో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడతల రవీందర్ రెడ్డి,కొత్త కిషన్ రెడ్డి,రుద్రారం సర్పంచ్ ఇదారి కనకయ్య,దొడ్ల శ్రీనివాస్,అరవింద్ ఇతర ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు ఉన్నారు.

# పల్లెటూరి ప్రజలకు గుడ్ న్యూస్...

- పాముకాటుకు ఇకపై 108లోనూ మందు..?






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 10**పల్లెటూర్లోని ప్రజలు ముఖ్యంగా రైతులకు ఎదురయ్యే ప్రమాదాల్లో ప్రముఖమైనది పాము కాటు. మన ప్రాంతాల్లో ఉండే అత్యంత విష సర్పాలలో రెండు , మూడు రకాలే ఎక్కువగా మనకు ఎదురవుతుంటాయి. నాగుపాము , రక్తపింజరి , కట్లపాము ఈ మూడు పాముకాట్లే మనిషి ప్రాణాలను తీస్తుంటాయి. పాము కాటు వేసిన గంటలోపే ఆస్పత్రులకు వెళ్తే ప్రాణాలను కాపాడు కునే అవకాశం ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో మారుమూల గ్రామాల ప్రజలు సరైన సమయంలో ఆస్పత్రులకు వెళ్లలేక ప్రాణాలు కోల్పోతుంటారు. వారి కోసం ప్రభుత్వం ఇకపై 108లోనూ పాముకాటుకు మందును ఉంచింది. ప్రభుత్వం చేసిన ఈ కొత్త ఆలోచనతో ఎంతోమంది రైతులు , ప్రజలు సకాలంలో ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుంది. ఎవరికి ఏ సమయంలో ప్రమాదం జరిగినా కొద్ది క్షణాల్లోనే 108 అక్కడ ఉంటుంది. ఈ 108లో ఎక్కువగా యాక్సిడెంట్ కేసులే వస్తుంటాయి. దానికి సంబంధించిన మందులే ఉంటాయి. అత్యవసర చికిత్స చేసేందుకు అను కూలమైన విధంగా 108 వాహనాలను సిద్ధం చేశారు. ఇకపై అందులో పాము కాటు మందు కూడా అందు బాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

# విద్యార్థుల కు పాఠాలు చెప్పడం తో పాటు నైతిక విలువలు పెంపోందెల బోధించాలి

- పాఠశాల ఉపాధ్యాయులు కు ఉద్బోధించిన
- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై 10 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉపాధ్యాయులు పుస్తకంలోని పాఠాలు చెప్పడమే కాకుండా, విద్యార్థుల ఆలోచన సరళిని సరైన మార్గంలో ఉండేలా, విద్యార్థులను నైతికంగా, బాధ్యతయుతంగా, సామాజిక విలువలను అర్థం చేసుకునేలా తీర్చిదిద్దాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఉపాధ్యాయులకు బోధించారు. శు క్రవారం కూకట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి రేణుకాదేవితో కలిసి జిల్లా కలెక్టర్ హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం చాలా మంచి విషయమన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఉపాధ్యాయులు కూడా ఎప్పటికప్పుడు అప్ డేట్ అవ్వాలని, విద్యారంగంలో వస్తున్న సాంకేతికతను మీరు నేర్చుకొని, పిల్లలకు కూడా నేర్పించాలన్నారు. దేశ పౌరులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉంటుందన్నారు. ఈరోజు హిందీ పండితులకు ట్రైనింగ్ తీసుకుంటున్నారు కనుక మీ విద్యార్థులు ఎంతమంది హిందీలో మాట్లాడగలుగుతారో గమనించి వారిలో భాష పరిజ్ఞానం పెంచేలా చొరవ చూపాలన్నారు. విద్యార్థులు తమ ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరిచే సామర్థ్యాన్ని పెంపొందించాలని వారిలోని బిడియాన్ని, భయాన్ని తొలగించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఒక అంశం గురించి స్టేజ్ పైన మాట్లాడేవిధంగా పిల్లల ఆలోచనలు ఉండేలా వారికి తెలియజేలన్నారు. స్వచ్ఛందంగా ముందుకురాని విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి అవకాశం కల్పించాలన్నారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచుతూ వారిలోని ఆలోచనలను అందరి ముందు వ్యక్తపరిచే విధంగా తయారు చేయాలన్నారు. మీరు విద్యార్థులలో తెలుసుకోవాలనే, నేర్చుకోవాలనే జిజ్ఞాసను, ఉత్సుకతను ప్రేరేపించగలిగితే ఉపాధ్యాయుడిగా మీ పని పరిపూర్ణంగా చేసారని భావిస్తానన్నారు. ఇంతేకాకుండా మీ మీ పాఠశాలలో మౌళిక సదుపాయాలు ఏవైనా సమస్యలు ఉంటే తప్పనిసరిగా నా దృష్టికి గాని, డిఈఓ దృష్టికి గాని తీసుకువస్తే ఖచ్చితంగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అంతే కాకుండా విద్యార్థుల నైపుణ్యతను మెరుగుపరిచేందుకు వొకాబులరి, లర్నింగ్ సాఫ్ట్ వేర్ వంటివి అవసరమైతే తప్పకుండా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎంఆర్ఓ ఆశోక్, ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఆలేరు పిఎసిఎస్ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం...

- పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 10**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య హాజరై నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆలేరు మండల పిఎసిఎస్ చైర్మన్‌గా జనగాం ఉపేందర్ రెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులు బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియ జేస్తూ , రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. రైతులకు అవసరమైన రుణాలు , ఎరువులు , విత్తనాలను , ధాన్యం కొనుగోలు , సహకార సేవలు పార దర్శకంగా అందించి, పిఎసిఎస్ లను మరింత బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని , సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నె ముకగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. నూతన పాలకవర్గ సభ్యులు రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా నిబద్ధతతో పని చేయాలని , ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి రైతుకు చేరవేసేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు , సహకార శాఖ అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , రైతులు , కార్యకర్తలు ప్రజలు పాల్గొని నూతన పాలకవర్గానికి పేరు పేరున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ ...

- 34 వినతులు తీసుకున్న ఎమ్మెల్యే గౌతు శిరీష




**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస నియోజకవర్గము లో సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు సత్వర న్యాయం చేసేందుకు వీలుగా ప్రజా దర్బారుని ఏర్పాటు చేశామని , పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే కార్యాలయంలో శు క్రవారం ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన "ప్రజా పరిష్కార వేదిక -- ప్రజా దర్బార్" కార్యక్రమం అధికారికంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు హాజరై తమ సమస్యలను శాసనసభ్యురాలికి వినిపించారు. ముఖ్యంగా పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణాలు, తాగునీరు, రహదారులు, విద్యుత్, జంగిల్ క్లియరెన్స్ రోడ్లు మరియు పెన్షన్ తదితర సమస్యలకు సంబంధించిన 34 మంది వినతిపత్రాలను సమర్పించారు. శాసనసభ్యురాలు ప్రజల వినతులను శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండటం తమ ప్రధాన బాధ్యత అని, ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేయడం ద్వారా వేగవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జీడి ఉత్పత్తి పెంపు -- విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటే లక్ష్యం :

- ఎమ్మెల్యే గౌతు శిరీష





**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస నియోజకవర్గంలో జీడి ఉత్పత్తిని మూడు రెట్లు పెంచడంతో పాటు, జీడి ఆధారిత విలువ ఆధారిత పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ప్రాథమిక చర్యలపై శుక్రవారం పలాస శాసనసభ్యుల కార్యాలయంలో ఎస్సార్ కంపెనీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో పలాస శాసనసభ్యు లు గౌతు శిరీష , టెక్కలి హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్ , పలాస కాజు మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లా శ్రీనివాసరావు , జీడి పరిశ్రమల యజమానులు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీదారులు, ఎస్సార్ కంపెనీ ప్రతినిధులు పాల్గొని పలాస ప్రాంతంలో జీడి సాగు విస్తరణ, దిగుబడి పెంపు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిశ్రమల అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. చర్చ సందర్భంగా జీడి ఉత్పత్తిని గణనీయంగా పెంచడంలో విజయవంతమైన మహారాష్ట్రలోని రత్నగిరి ప్రాంతం, కేరళ రాష్ట్రంలోని జీడి సాగు మరియు పరిశ్రమల నమూనాలను ప్రత్యక్షంగా అధ్యయనం చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ఒక పరిశ్రమవేత్త, ఒక రైతు, ఒక పారిశ్రామికవేత్తతో కూడిన బృందాన్ని ఆయా ప్రాంతాలకు పంపించి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, అక్కడి అనుభవాలను పలాసలో అమలు చేయాలని నిర్ణయించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, "ఉద్యోగ అవకాశాలు పెరగాలంటే పరిశ్రమలు రావాలి. పరిశ్రమలు రావాలంటే పెట్టుబడిదారులకు అవసరమైన సహకారం అందించాలి. అయితే పర్యావరణానికి హాని కలిగించే పరిశ్రమలకు కూటమి ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సాహం ఇవ్వదు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా యువ నాయకులు నారా లోకేష్ పారిశ్రామికాభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇస్తున్నారు" అని అన్నారు. అలాగే "ప్రతి చేనుకు నీరు -- ప్రతి చేతికి పని" అనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, వ్యవసాయం బలోపేతంతో పాటు పరిశ్రమలు అభివృద్ధి చెందితేనే స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పిస్తే మరిన్ని పరిశ్రమలు పలాసకు వస్తాయని, అందుకు ప్రజలందరి సహకారం అవసరమని అన్నారు. ఎస్సార్ కంపెనీ జీడితో పాటు జీడి తొక్కను ఉపయోగించి బై-ప్రొడక్ట్స్ తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రణాళిక అమలైతే పలాసలో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, పలాస పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలాస తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త వెంకన్న చౌదరి , ఎస్సార్ కంపెనీ ప్రతినిధులు సాయిక్ అప్పారావు , హృషికేశ్ పరంజిత్ , అరుణ్ రంజన్ ఏఎంసీ చైర్మన్ , పలాస కాజు పరిశ్రమల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# జూలై 13న నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి...

● అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూలై 10**జూలై 13 సోమవారం 2026 న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. శుక్రవారం రోజు అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ, జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల 1,43,614 మంది పిల్లలు , యువతకు అల్బెండజోల్ మాత్రలను అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదే శించారు. జూలై 13న కార్య క్రమానికి హాజరు కాలేని వారికి జూలై 20న మాప్-అప్ డే నిర్వహించి తప్పనిసరిగా మాత్రలు అందించాలని సూచించారు. ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలు , జూనియర్ కళాశాలలు , అంగన్‌వాడీ కేంద్రాలు , కార్మిక గృహాలు , అనాథ శరణాలయాలు , అలాగే పాఠశాలకు వెళ్లని పిల్లలను గుర్తించి ప్రతి అర్హత కలిగిన బాలబాలికకు అల్బెండ జోల్ మాత్ర అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నులి పురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత , పోషకాహార లోపం , కడుపు నొప్పి , ఎదుగుదల మంద గించడం , చదువు పై ఏకా గ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని , అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా ఈ సమస్యలను నివారించ వచ్చని వివరించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం,మరుగు దొడ్లను వినియోగించడం , భోజనం ముందు మరుగు దొడ్డికి వెళ్లిన తర్వాత చేతులను సబ్బుతో కడుక్కోవడం , గోర్లు శుభ్రంగా ఉంచుకోవడం , పాదరక్షలు ధరించడం , పరి శుభ్రమైన నీరు తాగడం , ఆహారాన్ని కప్పి ఉంచడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య , విద్య , మహిళా , శిశు సంక్షేమ , పంచాయతీరాజ్ , మున్సిపల్ శాఖలు సమన్వయంతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించి , తల్లిదండ్రుల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ ప్రతి పిల్లవాడికి మాత్ర అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అల్బెండజోల్ మాత్రలను భోజనం చేసిన తర్వాత మాత్రమే ఇవ్వాలని , వయస్సుకు అనుగుణంగా నిర్దేశించిన మోతాదులోనే పంపిణీ చేయాలని , కార్య క్రమం సందర్భంగా అవసరమైన వైద్య సదు పాయాలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఎం. మనోహర్ , జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి , మహిళా శిశు సంక్షేమ శాఖ , పంచాయతీ రాజ్ , మున్సిపల్ శాఖల అధికారులు , వైద్యాధి కారులు , సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దుబ్బాక బస్సు డిపో అధ్యక్షుడిగా ఎన్నికైన దొడ్ల శ్రీనివాస్‌కు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు సన్మానం.



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం.** దుబ్బాక బస్సు డిపో అధ్యక్షుడిగా ఎన్నికైన దొడ్ల శ్రీనివాస్ గారిని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ బక్కి వెంకటయ్య గారు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య గారు మాట్లాడుతూ దొడ్ల శ్రీనివాస్ గారు తన నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో దుబ్బాక బస్సు డిపో మరింత అభివృద్ధి సాధించాలని, ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా దొడ్ల శ్రీనివాస్ గారు తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,డిపో అభివృద్ధి కోసం మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య గారితో పాటు రుద్రారం సర్పంచ్ ఇదారి కనకయ్య,అరవింద్,పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# దుబ్బాక విద్యార్థుల భవిష్యత్తు కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థల పరిశీలన..



దుబ్బాక నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్ల నిధులను మంజూరు చేసినట్టు తెలియజేశారు.

**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామ శివారులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రతిపాదిత స్థలాన్ని స్వయంగా పరిశీలించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. దుబ్బాక నియోజకవర్గ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి, నాణ్యమైన ఉచిత విద్య అందించాలనే సంకల్పంతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌ను దుబ్బాకకు తీసుకురావడానికి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు మొదటి నుంచే నిరంతర కృషి చేస్తున్నారు. ఈక్రమంలో హబ్సిపూర్ శివారులోని ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించి, స్కూల్ నిర్మాణానికి అనువైన అంశాలను అధికారులతో సమీక్షించారు. 2024 లో సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసి వినతి పత్రం అందజేశానని చెప్పారు స్కూల్ మంజూరును ఇతరులు తమ కృషిగా చెప్పుకోవడం ఆశ్చర్యంగా ఉందని విమర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక వసతులు, డిజిటల్ విద్య, క్రీడా సదుపాయాలు, పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ వంటి అనేక అవకాశాలను పొందుతారని చెప్పారు ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత నియోజకవర్గ విద్యా రంగంలో గణనీయమైన మార్పు వస్తుందని, విద్యార్థుల భవిష్యత్తుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తోందని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణలో ప్రభుత్వ విద్యకు కొత్త దిశ లభిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల పని చేయాలి



**ప్రజావాణి శాయంపేట:**కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల ఎస్సీ సెల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అర్హులైన నిరుపేదలకు అందించడంలో ముఖ్యపాత్ర పోషించాలన్నారు అనంతరం ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా మారేపల్లి కట్టయ్య ఉపాధ్యక్షుడిగా కోకిల జగన్ ప్రధాన కార్యదర్శిగా ఆరె కమలాకర్ ను కమిటీ ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు దుబాసి కృష్ణమూర్తి వైనాల కుమారస్వామి శానం కుమారస్వామి మామిడిపల్లి సాంబయ్య ప్రేమ్ సాగర్ సుకుమార్ శ్రీనివాస్ బానోతు సుమన్ మారపల్లి రాజు శ్రీరాముల అనిల్ పల్లె బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు

## రూ.200 కోట్లతో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని వెంటనే ప్రారంభించాలి: సీపీఎం డిమాండ్

● ఆస్పత్రి పూర్తయి ఏడాది కావస్తున్న అందుబాటులోకి రాని సేవలు



**పటాన్‌చెరు,జూలై 10(ప్రజావాణి):**పటాన్‌చెరులో రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కే. రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి ఆస్పత్రిని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కే. రాజయ్య మాట్లాడుతూ, నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన ఈ ఆస్పత్రి భవనం నిర్మాణం పూర్తై ఏడాదికి పైగా గడిచినా ఇంకా ప్రారంభించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. రూ. 200 కోట్ల ప్రజాధనంతో నిర్మించిన భవనాన్ని ఖాళీగా ఉంచడం సమంజసం కాదన్నారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతం కావడంతో పాటు లక్షలాది మంది కార్మికులు, ప్రజలు నివసిస్తున్న ప్రాంతమని, అత్యవసర వైద్య సేవల కోసం ఇప్పటికీ హైదరాబాద్‌పై ఆధారపడాల్సి వస్తోందన్నారు. ఇటీవల సిగాచి పరిశ్రమ ప్రమాదం వంటి ఘటనల్లో పెద్ద సంఖ్యలో ప్రాణనష్టం జరిగిందని, జాతీయ రహదారిపై తరచూ జరిగే రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని కూడా హైదరాబాద్‌కు తరలించాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఈ ఆస్పత్రి ఏర్పాటుకు హైకోర్టు, సుప్రీంకోర్టు వరకు పోరాటాలు జరిగాయని గుర్తుచేసిన ఆయన, నిర్మాణం పూర్తయిన తర్వాత కూడా ప్రారంభంలో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. జిల్లాకు వైద్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఆస్పత్రి ప్రారంభం కాకపోవడం బాధాకరమన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని వెంటనే ప్రారంభించాలని, ప్రారంభించే వరకు సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఉద్యమాన్ని కొనసాగిస్తామని కే. రాజయ్య హెచ్చరించారు.

# వేములవాడ ఆర్డీవో కార్యాలయం ముందు భూ బాధితుడి నిరసన..

● జిల్లా కలెక్టర్ ఆదేశాలనూ బేఖాతరు చేస్తున్నారని ఆర్డీవో కార్యాలయ సిబ్బందిపై ఆరోపణలు!



**లిప్రజావాణి వేములవాడ టౌన్ 10 జులై 2026**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీవో కార్యాలయం ముందు ఓ బాధితుడు న్యాయం కోరుతూ నిరసనకు దిగాడు. తన భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియను నెలల తరబడి పెండింగ్‌లో పెడుతూ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ కార్యాలయం ముందే బైఠాయించాడు. కోనరావుపేట మండలం మల్కపేట గ్రామానికి చెందిన ఒగ్గు రాజేశం అనే వ్యక్తికి సర్వే నంబర్ 245 లో 1.10 గుంటల భూమి ఉంది. ఈ భూమి రిజిస్ట్రేషన్ కోసం అతను గత కొన్ని నెలలుగా వేములవాడ ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడు. ఎంతకీ పని కాకపోవడంతో, బాధితుడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే 'ప్రజావాణి'లో కలెక్టర్‌కు స్వయంగా దరఖాస్తు చేసుకున్నాడు. బాధితుడి సమస్యను పరిశీలించిన జిల్లా కలెక్టర్, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలంటూ ఆర్డీవో కార్యాలయానికి లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టరేట్ నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చినప్పటికీ, వేములవాడ ఆర్డీవో కార్యాలయ సిబ్బంది మాత్రం ఆ ఫైల్‌ను పక్కన పడేశారు. ఉన్నతాధికారి ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ, బాధితుడి పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితుడు ఒగ్గు రాజేశం ఆరోపించారు. అదే సర్వే నంబర్‌లో ఉన్న ఇతర వ్యక్తుల భూములకు రిజిస్ట్రేషన్లు పూర్తి చేసిన అధికారులు, తన భూమిని మాత్రం ఎందుకు ఆపారంటూ బాధితుడు ప్రశ్నిస్తున్నాడు. దీనిపై కార్యాలయ సిబ్బందిని అడిగితే బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇస్తూ, తనను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన కన్నీరుమున్నీరయ్యాడు. కలెక్టర్ ఆదేశాలను కూడా లెక్కచేయని ఆర్డీవో ఆఫీస్ సిబ్బంది తీరుపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తనకు న్యాయం చేయాలని బాధితుడు ఒగ్గు రాజేశం డిమాండ్ చేస్తున్నాడు.

## చిలుకూరు నూతన ఎస్ఐ ని సన్మానించిన మండల విలేకరులు



**చిలుకూరు జూలై 10:( ప్రజావాణి ):**చిలుకూరు మండల విలేఖరుల ఆధ్వర్యంలో ప్రింట్ మీడియా సంబంధించిన జర్నలిస్టులు మంగళవారం చిలుకూరు పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన బండి మోహన్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్ఐ బండి మోహన్ బాబు మాట్లాడుతూ, ప్రజా రక్షణతో పాటు వారి సమస్యలు పరిష్కరిస్తూ శాంతిభద్రతలు పరిరక్షించడం పోలీసుల ప్రథమ కర్తవ్యమని, అదేవిధంగా పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు జరిగే న్యాయం ద్వారానే పోలీసులకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల విలేఖరులు కందుకూరి వంశీ కృష్ణ (జనం సాక్షి),కాంపాటి శ్రీనివాసరావు(వుదయం),షేక్ మీరా సాహెబ్ (ప్రజావాణి),కృష్ణ మూర్తి (విజన్ ఆంధ్ర), మల్లెపంగు ఉపేందర్(ప్రజా పక్షం), ముక్క వెంకన్న(నేటి సాక్షి)తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పెయింటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

● జిల్లా అధ్యక్షుడిగా నాంసాని నర్సయ్య ఎన్నిక



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 10** పెద్దపల్లి జిల్లా పెయింటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షుడిగా డాక్టర్ మంద భాస్కర్ యాదవ్, జిల్లా అధ్యక్షుడిగా నాంసాని నర్సయ్య, ఉపాధ్యక్షులుగా దావల్ల రవి, అరికోల్ల వెంకటేష్, బండారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మినుముల సది, కోశాధికారులుగా చంద్రగిరి సుమన్, పల్లె విజయ్, సలహాదారులుగా మెంగని నాగరాజు, తాడం ప్రసాద్, గడ్డం శంకర్, గరిగంటి రాజేందర్, మహ్మద్ తాజ్, ఆర్గనైజర్లుగా శనిగరం నాగరాజు, గడ్డం లక్ష్మణ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు నాంసాని నర్సయ్య మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల తర్వాత జిల్లాలోని పెయింటర్లంతా ఒకే వేదికపైకి రావడం సంతోషకరమని అన్నారు. భవన నిర్మాణ రంగ కార్మికులందరూ ఐక్యంగా ఉంటూ ఒకరికొకరు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సభ్యుల సంక్షేమం, వృత్తి గౌరవం, పెయింటర్ల సమస్యల పరిష్కారం, సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన మార్బుల్ అండ్ టైల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కల్లపెల్లి రవి నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పెయింటర్ల ఐక్యత భవిష్యత్తులో వారి హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి, సంఘ బలోపేతానికి దోహదపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాలకు చెందిన పెయింటర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తంగళ్లపల్లి ప్రజావాణి జూలై 10** కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను తంగళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగేలా రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలిగి ప్రజలకు సేవ చేయాలని నాయకులు ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినాన్ని పురస్కరించుకుని మండల మాజీ, తాజా అధ్యక్షులు టోనీ, బైరినేని రాము ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కాంగ్రెస్ నాయకులు, యువజన కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేకే మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వాసవి మినీ ప్రైవేట్ థియేటర్ ను ప్రారంభించిన

● మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట జులై 10 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణంలోనికొండూరు కాంప్లెక్స్‌లోభారత్ గ్యాస్ ఆఫీస్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన వాసవి మినీ ప్రైవేట్ థియేటర్ ను పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ప్రారంభించిన ఈరోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ థియేటర్‌ను ప్రారంభించి నిర్వాహకులు యాద శ్రీధర్ అనంతుల సురేష్,తంగళ్ళపల్లి శ్యామ్ కిషోర్ లకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపుట్టినరోజులువివాహ వార్షికోత్సవాలు కుటుంబ వేడుకలు స్నేహితుల ప్రత్యేక సమావేశాలు వంటి కార్యక్రమాలను ప్రైవేట్ వాతావరణంలో నిర్వహించుకునేందుకు ఈ థియేటర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందా రాజు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లెంకలపల్లి శరత్ బచ్చు భాస్కర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## చిలుకూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రెండోసారి కీత వెంకటేశ్వర్లు ఎన్నిక.

● మండల రిపోర్టర్ల ఆధ్వర్యంలో ఘన సన్మా నం



**చిలుకూరు జూలై 10:( ప్రజావాణి):** భారీ నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అండ దండాలతో ఆయన దిశ నిర్దేశంలో చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కీత వెంకటేశ్వర్లు, మండల ప్రధాన పార్టీ కార్యదర్శిగా పింద్రాతి హనుమంతరావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు , ఈ సందర్భంగా శుక్రవారం చిలుకూరు మండల రిపోర్టర్లు శాలువా కప్పి వారికి పూలమాలలు వేసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు, ఆయన నిస్వార్థ ప్రజా సేవను పార్టీ పట్ల ఉన్న అంకిత భావాని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరోసారి మండల అధ్యక్ష బాధ్యతలను అప్పగించడం పట్ల కార్యకర్తలు పలువు సీనియర్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో, చిలుకూరు మండల విలేకరులు కందుకూరి వంశీకృష్ణ ( జనం సాక్షి ) కాంపాటి శ్రీనివాసరావు, ( వుదయం ) షేక్ మీరాసాహెబ్ ( ప్రజావాణి ) కృష్ణమూర్తి ( విజన్ ఆంధ్ర ) మల్లె పంగు ఉపేందర్( ప్రజాపక్షం) ముక్క వెంకన్న ( నేటి సాక్షి ) వేముల వెంకటేష్ మీడియా టుడే రిపోర్టర్లు పాల్గొన్నారు,

## విద్యా బోధనలో నైపుణ్యం పొందాలి.

● జిల్లా విద్యాధికారి శారద.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూలై 10.** విద్యార్థులకు విద్యాబోధనలో ప్రతి ఉపాధ్యాయుడు నైపుణ్యం పొందాలని పెద్దపెల్లి జిల్లా విద్యాధికారిని జి.శారదా అన్నారు.ఎంఎం శిక్షణ తరగతులను పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద శుక్రవారం సందర్శించారు...స్కర్ట్ వారు నిర్దేశించిన,వృత్యంతర శిక్షణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం భాగంగా,రామగుండం, మంథని,కమాన్పూర్, ముత్తారం,రామగిరి,ఐదు మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు,కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో,మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న శిక్షణ కేంద్రాన్ని చివరి రోజైన శుక్రవారం పెద్దపెల్లి డీఈవో, జి.శారద సందర్శించారు. శిక్షణ జరుగుతున్న తీరును పర్యవేక్షిస్తూ,విద్యావ్యవస్థలో నూతనముగా వస్తున్నటువంటి మార్పులను ఆకలింపు చేసుకుని ఎల్ఐపి హిందీ భాషలో అన్ని సామర్థ్యాలలో విద్యార్థులు ముందు ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఏఎంఓ షేక్ మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని రకాల వసతులను ప్రభుత్వం ఏర్పాటుచేసినశీదున, విద్యార్థులు వాటిని చక్కగా వినియోగించుకునేలా చూస్తూ భాషా సామర్థ్యాలను మెరుగు పడటానికి కృషి చేయాలన్నారు.కమాన్ పూర్ ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్ మాట్లాడుతూ... శిక్షణలో నేర్చుకున్న అంశాలను,మీ మీ పాఠశాలలో అమలు జరిగేలా చూడాలని అన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో డిఆర్పి డిఆర్పీలుగా,సమీవుల్లా ఖాన్, రఫీ,మంజుల,రామ్మోహన్ పాల్గొన్నారు.

## ఆకుల సాత్విక్ ని పరామర్శించిన పుట్ట మధు



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూలై 10.** కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామానికి చెందిన ఆకుల సాత్విక్ ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. హైదారాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కమాన్ పూర్ మండలం పెరపెల్లి గ్రామానికి చెందిన ఆకుల కుమార్ కుమారుడు సాత్విక్,మల్హర్ మండలం వల్లెంకుంట గ్రామానికి మెట్టు తిరుపతి భార్య సౌజన్య ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యుల మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కోరారు.

## మల్కాపూర్ సర్పంచ్ కార్యాలయంలో ప్రత్యేక ఎస్ ఐ ఆర్ హెల్ప్‌డెస్క్.

● ఓటరు జాబితా సవరణకు ప్రజలకు ఉచిత సహాయం -- గడువులోగా ఫారాలు సమర్పించాలని సర్పంచ్ అనిల్ కుమార్ పిలుపు.





**కొండాపూర్, జూలై 10 (ప్రజావాణి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామ సర్పంచ్ కార్యాలయంలో ప్రత్యేక ఎస్ ఐ ఆర్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు ఓటరు నమోదు, పేరు, చిరునామా, ఇతర వివరాల సవరణకు సంబంధించిన ఎస్ ఐ ఆర్ ఫారాలను సులభంగా నింపి సమర్పించేందుకు అవసరమైన సహాయాన్ని ఈ హెల్ప్‌డెస్క్ ద్వారా అందిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మామిడిపల్లి అనిల్ కుమార్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఫారాలు సక్రమంగా నింపి సమర్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. హెల్ప్‌డెస్క్ వద్ద వార్డు సభ్యులు లక్ష్మణ్, అజ్గర్ ప్రజలకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తూ ప్రతి దరఖాస్తును పరిశీలించి సహకారం అందిస్తున్నారు. కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే వారు, ఇప్పటికే ఉన్న ఓటరు వివరాల్లో పేరు, చిరునామా, వయస్సు లేదా ఇతర వివరాల్లో మార్పులు చేయించుకోవాలనుకునే వారు ఈ హెల్ప్‌డెస్క్‌ను వినియోగించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. ప్రత్యేక సిబ్బంది అందుబాటులో ఉండటంతో గ్రామ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ దరఖాస్తులను పూర్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మామిడిపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి అర్హులైన ఓటరు గడువులోపు ఎస్ ఐ ఆర్ ఫారాలను తప్పనిసరిగా సమర్పించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను సరిచేసుకుని భవిష్యత్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుకు రావాలని సూచించారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో సర్పంచ్ కార్యాలయానికి వచ్చి ప్రభుత్వం కల్పించిన ఈ ప్రత్యేక సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

● శనిగరపు రజనీకాంత్
● ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 10** విద్యారంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ ) మరియు వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపుతో నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగారపు రజనీకాంత్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, గురుకులాలు సరైన మౌలిక వసతులు లేక శిథిల స్థితిలో కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అన్ని విద్యాసంస్థలకు పక్కా భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను తగ్గించే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫార్మ్ మరియు పాఠ్యపుస్తకాలు సమకూర్చాల్సిన అవసరం ఉందని, మధ్యాహ్న భోజన పథకానికి సరిపడా నిధులు పెంచి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా



ఉన్న టీచర్, MEO, DEO మరియు లెక్చరర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టేందుకు కఠినమైన ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టాన్ని సమర్థంగా అమలు చేసి పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాల్సిన అవసరం ఉందని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో అనధికారంగా నిర్వహిస్తున్న పుస్తకాలు, యూనిఫార్మ్, నోట్బుక్స్ విక్రయ కేంద్రాలను మూసివేయాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి జి.ఓ నెంబర్లు 7, 8, 9లను రద్దు చేయాలని కోరారు. ఇంటర్మీడియట్ కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలు, హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి ఆధునిక సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి బస్ పాసులు ఇవ్వాలని, మెస్ మరియు కాస్మోటిక్ ఛార్జీలను పెరిగిన ధరలకు అనుగుణంగా సవరించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని అన్నారు. అలాగే ప్రతి విద్యాసంస్థలో కరెంట్, త్రాగునీరు, ఇంటర్నెట్, వంటషెడ్లు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని, NEP 2020 ను తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని,బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద ఉన్న రూ.250 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రానున్న కాలంలో అనేకమైన ఉద్యమ కార్యక్రమాలకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా పిలుపునిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, జిల్లా సహాయ కార్యదర్శి మామిడిపల్లి అరవింద్, నాయకులు నరేష్, రాజ్‌కుమార్, సంజీవ్, అభినవ్, ప్రవీణ్, ప్రమోద్, నాగరాజు, రాకేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని ఎస్ఎఫ్ఐ నేతలు స్పష్టం చేశారు.

ఇట్లు జిల్లాల ప్రశాంత్ SFI పెద్దపల్లి జిల్లా కార్యదర్శి
సెల్:- 9573163751

## పిల్లల ఆధార్ నమోదు బయోమెట్రిక్ అప్డేట్లను వేగవంతం చేయాలి...

● జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం.
● జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 10** జిల్లాలో ఆధార్ నమోదు , ఆధార్ అప్డేషన్ , బయో మెట్రిక్ అప్డేట్ ప్రక్రియలను వేగవంతం చేసి ప్రతి అర్హుడికి ఆధార్ సేవలు సకాలంలో అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. శుక్రవారం రోజు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించి , ఆధార్ సేవల పురోగతి , చిన్నారుల ఆధార్ నమోదు , విద్యార్థుల బయోమెట్రిక్ అప్డేట్ ఆధార్ వెరిఫికేషన్ పెండింగ్ అంశాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లల ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని , ఆసుపత్రుల్లో



వ్యాక్సినేషన్ సమయంలోనే ఆధార్ నమోదు జరిగేలా అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ , ఆరోగ్య శాఖ , పోస్టల్ శాఖల సమన్వయంతో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. 5 నుండి సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ అప్డేట్ ఉచితంగా అందు బాటులో ఉన్నందున ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అప్డేట్ ప్రక్రియను పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. 18 సంవత్సరాలు పైబడిన వారి ఆధార్ నమోదు వెరిఫి కేషన్ పెండింగ్ కేసులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని , జిల్లాలో ఉన్న ఆధార్ నమోదు కేంద్రాలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు , విద్యా ప్రవేశ పరీక్షలు , ఇతర సేవల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలు తమ ఆధార్ నమోదు , అప్డేట్ ప్రక్రియలను ముందుగానే పూర్తి చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని సంబంధిత అధికారులను ఆదే శించారు. ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అక్షాన్ష్ యాదవ్ , జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకా రెడ్డి , యూఐడీఏఐ హైదరాబాద్ ఆర్వో నరేష్ చంద్ర , ఈ- డిస్ట్రిక్ట్ మేనేజర్ సాయి కుమార్ , డీడబ్ల్యూఓ , డీఈఓ , ఎల్డీఎం , పోస్టల్ సూపరింటెండెంట్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

● బొంకూరి శంకర్

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 10** విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ 25 మంది ఉద్యోగుల స్వచ్ఛంద రక్తదానం హరితహారం, అనాథాశ్రమం, అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవా కార్యక్రమాలు పెద్దపల్లి జిల్లా టీఎన్‌జీఓస్ అధ్యక్షుడు బొంకూరి శంకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా టీఎన్‌జీఓస్ ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ, స్వచ్ఛంద రక్తదాన శిబిరం, హరితహారం, అనాథాశ్రమం, అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజ సేవకు ప్రాధాన్యతనిచ్చారు.ముందుగా పెద్దపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యరెడ్డి సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేంద్ర ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యా కిట్లలో రైటింగ్ ప్యాడ్, స్కేల్, టేబుల్స్ పుస్తకం, స్కెచ్ పెన్లు, పెన్సిల్లు, పెన్నులు, షార్పనర్, ఎరేజర్ తదితర విద్యా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి సురేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టీఎన్‌జీఓస్ అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ, బొంకూరి శంకర్ జన్మదినాన్ని శుభాకాంక్షలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఉద్యోగుల



సంక్షేమంతో పాటు సమాజ సేవ కూడా టీఎన్‌జీఓస్ బాధ్యతగా భావిస్తోందని, విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడాలనే ఉద్దేశంతో విద్యా కిట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల విజయానికి సహకరించిన ఉద్యోగులు, సభ్యులు, నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఐడీఓసీ కాంప్లెక్స్‌లోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో 25 మంది ప్రభుత్వ ఉద్యోగులు రక్తదానం చేశారు. రక్తదానం మానవతా సేవలో అత్యున్నతమైన దని పలువురు పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరితహారం కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. ప్రతి ఉద్యోగి ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. గోదావరిఖనిలోని అమ్మ పరివార్ అనాథాశ్రమం లో చిన్నారులకు అవసరమైన వస్తువులు అందజేసి వారితో ఆప్యాయంగా గడిపారు. అలాగే పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.మధ్యాహ్నం జిల్లా టీఎన్‌జీఓఎస్ నాయకులు,



ఉద్యోగులు, అభిమానుల సమక్షంలో బొంకూరి శంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. అనంతరం ఉద్యోగులకు భోజన విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ, తన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవ రంగాల్లో టీఎన్‌జీఓస్ భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో టీఎన్‌జీఓస్ జిల్లా కోశాధికారి కొమురయ్య, జిల్లా సంఘ బాధ్యులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, స్వప్న కుమారి, ప్రవీణ్, శ్రీధర్, రమేష్, సరిత, అంజయ్య, నిశాంత్ రావు, శివ, గ్రామీణ, పట్టణ, సుల్తానాబాద్, రామగుండం, మంథని యూనిట్ల ప్రతినిధులు, వివిధ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, అధికారులు, ఉద్యోగులు, శంకర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల దీక్షకు యాదవ ఉద్యోగుల సంఘీభావం

■ సంస్థను నడిపించే అధికారుల ఆవేదనను విస్మరించవద్దు.
■ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి.
■ యాదవ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు.

**రామగిరి, మన సమగ్ర ప్రజావాణి జులై 10** రామగుండం ఆర్జీ ఏరియా జీఎం కార్యాలయం ఎదుట సింగరేణి అధికారులు చేపట్టిన నిరాహార దీక్షకు సింగరేణి యాదవ ఉద్యోగుల సంఘం తరపున సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు దీక్షా శిబిరాన్ని సందర్శించి అధికారులకు పూలమాలలు వేసి తమ పూర్తి మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ అభివృద్ధిలో అధికారులు,కార్మికులు, ఉద్యోగులు ఒకే కుటుంబ సభ్యులని,సంస్థ



పురోగతిలో ప్రతి ఒక్కరి పాత్ర సమానంగా ఉంటుందని పేర్కొన్నారు. అధికారులు లేవనెత్తిన న్యాయమైన సమస్యలను యాజమాన్యం,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చల ద్వారా పరిష్కరించాలని కోరారు.సింగరేణి సంస్థలో అధికారులు కుటుంబానికి తండ్రిలాంటి వారని,వారి అనుభవం,నాయకత్వం, మార్గదర్శకత్వంతోనే సంస్థ సమర్థవంతంగా ముందుకు సాగుతోందన్నారు. అలాంటి అధికారులు నిరాహార దీక్ష చేపట్టాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యలు మరింత జఠిలం కాకముందే సానుకూల దృక్పథంతో చర్చలు జరిపి,సంస్థకు ఎలాంటి నష్టం కలగకుండా వెంటనే పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.దీక్షలో ఉన్న అధికారులు మాట్లాడుతూ..తమ డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవేనని,సంస్థ ప్రయోజనాలు,ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని శాంతియుతంగా నిరాహార దీక్ష చేపట్టామని తెలిపారు.ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే స్పందించి చర్చలకు ముందుకు వచ్చి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగరేణి యాదవ ఉద్యోగుల సంఘం నాయకులు,సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారుల నిరాహార దీక్షకు పూర్తి సంఘీభావం ప్రకటించారు.

# సి ఎం రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం

- మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం..
- మండలంలో కాంగ్రెస్ పార్టీ కోసం కలసి పని చేస్తాం..!
- కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలకు..
- మండల నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు
- మండల అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్





**వీర్నపల్లి జూలై 10 ప్రజావాణి:**రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజు అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఫ్రీ బస్,రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబనికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, వరి ధాన్యం కొనుగోల్లలో సన్నవడ్లకు 500 రూపాయల బోనస్, యురియా గోదాంల వద్ద రైతులు క్యూలైన్లు ఎండలో నిలబడకుండా యాప్, మీ సేవా కేంద్రాల ద్వారా యురియా పంపిణి, రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షల రూపాయలు ఇలా చెప్పుకుంటూ పొతే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్న క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నామని వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ అన్నారు.తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా అధిష్టానం పెద్దలు మండల అధ్యక్ష పదవి ఇచ్చారని అన్నారు పెద్దలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని ఇ సందర్బంగా సంతోష్ నాయక్ మాట్లాడారు తనపై నమ్మకంతో ఇట్టి ఎన్నికకు సహకరించిన వీర్నపల్లి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు

# తెలంగాణ పోలీస్ మీట్ క్రీడలలో రాణించిన శ్రీలత

- మూడు పథకాలు కైవసం చేసుకున్న శ్రీలత.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూలై 10.** హైదరాబాద్ లోని మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలో ఈనెల 7 నుండి 9 వరకు జరిగిన ఐదవ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో మహిళ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కూరపాటి శ్రీలత మూడు పతకాలను సాధించింది.ఇందులో కాళేశ్వరం జోన్ నుండి రామగుండం కమిషనరేట్ గోదావరిఖని టూ టౌన్ పరిధిలోగల కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కూరపాటి శ్రీలత యోగ ట్రెడిషనల్ లో గోల్డ్ మెడల్,యోగ ఆర్టిస్ట్ సింగిల్ లో సిల్వర్ మెడల్,యోగ రిత్విక్ పేర్ లో బ్రాంజ్ మెడల్, అలాగే యోగా ఆర్టిస్ట్ ఫెయిర్ మరొక బ్రాండ్ మెడల్ సాధించారు.ఇందులో కాళేశ్వరం జోన్ రాజన్న సిరిసిల్ల జోన్ భద్రాద్రి కొత్తగూడెం బాసర జోన్ యాదాద్రి జోన్ చార్మినార్ జోన్ జోగులాంబ జోన్ నుండి పోలీస్ క్రీడాకారులు పాల్గొన్నారు.పతకాలు సాధించిన వారికి మల్కాజ్గిరి పోలీస్ అధికారులు మెడల్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీలత గతంలో హర్యానాలో జరిగిన జాతీయస్థాయి పోలీస్ మీట్ లో రాణించి బ్రాంచ్ పథకాన్ని సాధించారు.పతకాలు సాధించిన సాధించిన శ్రీలతను పలువురు అభినందించారు.

# గ్రామీణాభివృద్ధిపై సర్పంచులు కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలి...

- ఆదర్శ గ్రామపంచాయతీ లుగా తీర్చిదిద్దాలి.
- జిల్లా స్థాయి వర్క్ షాప్.
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 10**అభివృద్ధికి సర్పంచులు , పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆదర్శ గ్రామపంచాయతీ లుగా తీర్చిదిద్దాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై జిల్లా స్థాయి అవగాహన కార్య క్రమం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఇట్టి అవగాహన కార్యక్రమానికి 07 మండలాలకు సంబంధించి భువనగిరి , బీబీనగర్ , పోచంపల్లి , వలిగొండ , రామన్నపేట , చౌటుప్పల్ , సంస్థాన్ నారాయణపూర్ మండలాలకు చెందిన సర్పంచులు , పంచాయతీ కార్యదర్శులు , అధికారుల కోసం జిల్లా స్థాయి వర్క్ షాప్ నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , జెడ్పీ సీఈఓ శోభా రాణి , జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి , డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్ , డివిజనల్ స్థాయి పంచాయతీ అధికారులు , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , మండల పంచాయతీ అధికారులు , పిఆర్ మరియు ఆర్ డబ్ల్యూ ఎస్ డీఈలు ఏఈలు సంబంధిత గ్రామాల సర్పంచులు , పంచాయతీ కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాల పై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీల స్వంత ఆదాయ వనరుల పెంపు 16వ ఆర్థిక సంఘం నిధుల సమర్థ వినియోగం 'గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక'8 రూపకల్పన , విబి-జీ రామ్ జీ చట్టం 2025 , జల్ సిరి నీటి సంరక్షణ కార్యక్రమం , ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు



2026 వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు.

# యాదగిరిగుట్ట పీఏసీఎస్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం...

- పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 10**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వ హించబడింది. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య హాజరై నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండల పీఏసీఎస్ చైర్మన్గా చీర శ్రీశైలంతో పాటు నూతన పాలకమండలి సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు నూతన పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి , పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాభి నందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సహకార సంఘాలు రైతుల అభివృద్ధి కి వెన్నెముకలాంటివని అన్నారు. రైతులకు అవసరమైన రుణాలు , విత్తనాలు , ఎరువులు , ఇతర వ్యవసాయ అవసరాలను సకాలంలో అందించడంలో పీఏసీఎస్ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని , సహకార సంఘాల బలో పేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.నూతన పాలకవర్గం రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా పని చేయాలని , ప్రతి రైతుకు సహకార సంఘం ద్వారా అందే సేవలను మరింత మెరుగుపర్చాలని సూచించారు. రైతుల సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తూ , వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , సహకార శాఖ అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , రైతులు , పాలకవర్గ సభ్యులు , గ్రామ పెద్దలు , కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలి ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ

- ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్
- రాష్ట్రంలోని అన్ని రంగాల హమాలి కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ డిమాండ్ చేశారు



**జమ్మికుంట జులై 10 (ప్రజావాణి)**జమ్మికుంట మండలం కోరపల్లిలో కరీంనగర్ జిల్లాకోఆపరేటివ్ హమాలి కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం జమ్మికుంట మండల అధ్యక్షులు వంగ ఓదేలు అధ్యక్షతనజరిగిందిసమావేశానంతరం ఏఐటియుసి రాష్ట్ర నాలుగో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుఈ సందర్భంగా బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కో-ఆపరేటివ్ సొసైటీలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు పని భద్రత లేకుండా పని భద్రత కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని తక్కువ కూలికి పనిచేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారులారీలు దించేటప్పుడు అనేకమైనటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని కాబట్టి వీరికి ప్రమాద బీమా సౌకర్యం,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించే విధంగా కార్మిక శాఖ ప్రభుత్వ చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారువెంటనే ప్రభుత్వం హమాలి కార్మికుల సంక్షేమం కోసం పని భద్రతతో పాటు వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు ద్వారా అనేక సంక్షేమ పథకాలు తీసుకురావాలని దీనిపైన రాష్ట్ర మహాసభలో కోఆపరేటివ్ హమాలి కార్మికుల సమస్యలపై తీర్మానం చేయడం జరుగుతుం దని రానున్న రోజులలొ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారుఈనెల 12వ తేదీన కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఏఐటీయూసీ జిల్లా మహాసభ జరగనున్నాయని దీనికి కార్యకర్తలు తరలి రావాలని ఆయన కోరారు సెప్టెంబర్ లో కరీంనగర్ నగరం లొ సెప్టెంబర్ 6,7, 8 తేదీలలో జరిగే రాష్ట్ర నాలుగో మహాసభల్లో జిల్లాలోని హామాలి కార్మికులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారుకోరపెల్లి యువ చైతన్య తాపీ సంఘం అధ్యక్షులు శంకర్ అధ్యక్షులు కనకం కుమార్ ఉపాధ్యక్షులు బోయిని సమ్మయ్య, టీ నర్సింగరావు సలహాదారులు ఇల్లందుల చందు బోయిని అంకుస్.పోచయ్య లతోపాటు దాదాపు 20 మంది కార్యకర్తలు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బుచ్చన్న యాదవ ఆధ్వర్యంలో ఏఐటీయుసీలొ చేరారుఈ సమావేశంలో కోపరేటివ్ హమాలీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మచనపల్లి శ్రీనివాస్ యుగేందర్ గిరవేణి రాజుతిక్క శ్రీధర్ గేల రాములు కే తిరుపతి బండారి స్వామి బీర్ల నరేష్, పి రాజయ్య పి ఈరన్న, ఎల్ సుమన్.పిల్లి రాజు పి ఐలయ్య కిరణ్ బి.రాజు కార్మికులు పాల్గొన్నారు

# చిలుకూరులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మ దహనం -

- ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల తీవ్ర ఖండన





**చిలుకూరు జూలై 10(ప్రజావాణి):**కాంగ్రెస్ ప్రభుత్వంపై,అధికారులపై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన దిగజారుడు వ్యాఖ్యలను చిలుకూరు మండల కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోంది. అధికారం కోల్పోయిన ఫ్రస్ట్రేషన్లో ఉనికి కోసం ఆయన ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయడం హాస్యాస్పదం. ఆయన వ్యాఖ్యలకు నిరసనగా చిలుకూరులో మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.రైతులపై మొసలి కన్నీరు: ప్రకృతి సహకరించక వర్షాలు పడకపోతే దాన్ని ప్రభుత్వానికి ఆపాదించడం విడ్డూరం. ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేస్తూ, రైతు పక్షపాతినని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించుకుంది. కక్షసాధింపు కాదు, చట్టపరమైన చర్యలే:గత ప్రభుత్వంలో లాగా ఇష్టారాజ్యంగా అక్రమాలు చేస్తే పోలీసులు చూస్తూ ఊరుకోరు. పోలీసులు చట్టపరంగా తీసుకునే చర్యలను కక్షసాధింపు అనడం తప్పు చేసిన వారిని వెనకేసుకురావడమే. గంజాయి బీఆర్ఎస్ పాపమే: కోదాడలో గంజాయి సంస్కృతిని పెంచి పోషించింది గత పాలకులే. ఈరోజు ఆ మహమ్మారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తోంది.?బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా ఇలాంటి అసత్య ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.?ఈ కార్యక్రమంలో మండల పార్టీ చిలుకూరు అధ్యక్షులు కీతా వెంకన్న ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమంతరావు మరియు చిలుకూరు మండల ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ బంద్







**మంథని నియోజక వర్గం, జూలై 10, ప్రజావాణి:**రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా మంథనిలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం నిర్లక్ష్యానికి గురైందని, విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు.
ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం, రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు అందించడం, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈఓలు, డీఈఓలు, లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అలాగే స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే చట్టాన్ని తీసుకురావాలని, విద్యా హక్కు చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, హాస్టళ్లకు శాశ్వత భవనాలు నిర్మించడం, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్‌కుమార్, నాయకులు తిరుపతి, రాకేష్, అవినాష్, సాయి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లీపూర్ ఉన్నత పాఠశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

- 120 మంది నూతన విద్యార్థులకు ఘన స్వాగతం



**రాయికల్:జూలై10(ప్రజావాణి)** రాయికల్ మండలం లోని అల్లిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా చేరిన 120 మంది విద్యార్థులకు పాత విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కొత్త విద్యార్థులను పూలతో, చప్పట్లతో స్వాగతించారు. విద్యార్థులు డ్యాన్సులు చేస్తూ కేరింతలతో ఉత్సాహంగా గడిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ మాట్లాడుతూ నూతన విద్యార్థులు పాఠశాల వాతావరణానికి అలవాటు పడేందుకు పాత విద్యార్థులు సహకారం అందించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావుండకూడదు:

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 10**– పెద్దపల్లి 33, 19 వార్డుల్లో ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు చేయాలని ఆదేశంజిల్లాలో చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ --సర్ ) ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని పెద్ద మసీదు సమీపంలోని 33వ వార్డు భారత్‌నగర్, 19వ వార్డు బండారికుంట ప్రాంతాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే ఈ ప్రక్రియలో అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి దరఖాస్తు ఫారాలను సేకరించే సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటరు నమోదు ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, వారి సందేహాలను నివృత్తి చేసేందుకు మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ప్రక్రియను వేగవంతం చేసేందుకు మున్సిపల్ సిబ్బందిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామ సమాఖ్య సభ్యుల సహకారంతో ఎన్యూమరేషన్ ఫారాలను లోపాల్లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో ఆర్డీవో గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ హెచ్చరించారు.





**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా, జూలై10:** శుక్రవారం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై తహసిల్దార్లు, ఎంపీడీఓలు,మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో జూలై 20 లోపు డిజిటలైజేషన్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటికీ 15 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి రోజు తప్పని సరిగా 15 శాతం డిజిటలైజేషన్ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు 100 మంది ఓటర్లను డిజిటలైజేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో ముందస్తుగా టామ్ టామ్ ద్వారా,చెత్త సేకరించే వాహనాల ద్వారా సమాచారాన్ని అందించి ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. డిజిటలైజేషన్ తక్కువగా ఉన్న పోలింగ్ స్టేషన్లను జిల్లా అధికారులు సందర్శించి సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఐకెపి ఎపిఎం,ఫీల్డ్ అసిస్టెంట్లు,విఓఏ, రిసోర్స్ పర్సన్ ల సహకారం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏ ఒక్కరు ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. శని, ఆదివారాల్లో పూర్తిస్థాయిలో ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. 13వ తేదీ ఉదయం లోపు 45 శాతం డిజిటలైజేషన్ పూర్తి కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు అధికారులు సెలవుల్లో వెళ్ళడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి,అసిస్టెంట్ కలెక్టర్(ట్రైని)సచిన్ బస్వరాజ్ గుట్టూరు,డిఆర్ఓ స్వర్ణలత, జెడ్పి సీఈఓ సుధీర్,డిఆర్డిఓ శ్రీనివాస్,డిపిఓ జయసుధ,మెప్మా పీడీ రవి కుమార్, డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్,డిడబ్ల్యూఓ కాంతారావు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నెమత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# తాటి-ఈత వనం అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

● మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గౌడ సంఘం వినతి



**బెజ్జంకి, జూలై 10(ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో గౌడ కులస్థులకు చెందిన 653 సర్వే నంబర్‌లోని తాటి–ఈత వనాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం నాయకులు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కు వినతిపత్రం అందజేశారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి, అక్రమ రిజిస్ట్రేషన్‌ను వెంటనే రద్దు చేసి తాటి–ఈత వనాన్ని గౌడ కులస్థులకు తిరిగి అప్పగించాలని కోరారు. అలాగే తాటి–ఈత వనాన్ని తగలబెట్టిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ, గౌడ కులస్థుల హక్కులను పరిరక్షించేలా ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని తగిన చర్యలు చేపట్టాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సమస్యను పరిశీలించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

# రైతు ఆశీర్వాద సభలో పాల్గొనేందుకు బయలుదేరిన అమ్మపేట మహిళలు నాయకులు



**ముదిగొండ జులై 10 ప్రజావాణి ప్రతినిధి** ముదిగొండ మండల పరిధిలోని అమ్మపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడ్డెల్లి వీర రాఘవులు సారథ్యంలో అమ్మపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు డ్వాక్రా మహిళలు వృద్ధులు యువకులు అధిక సంఖ్యలో రైతు ఆశీర్వాద సభ కు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డెల్లి వీర రాఘవులు జండా ఊపి సీఎం రైతు ఆశీర్వాద సభకు బస్సులను తరలించినారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మహిముద, గ్రామ ఉపసర్పంచ్ ఊటుకూరి గోపయ్య, మాజీ ఉప సర్పంచ్ రేగళ్ల అప్పారావు, ఊటుకూరి సాదు, చంగపొంగు శ్రీను, ఊటుకూరు నారాయణ, పాపయ్య, నరసయ్య, సుఖాసి వెంకయ్య, వడ్డెల్లి వెంకట్రావు, యూత్ నాయకులు మామిడాల అనిల్ కుమార్, రాధాకృష్ణ పార్టీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు , గ్రామస్థాయి అధికారులు,భట్టి విక్రమార్క అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ వీర్నపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ..!

- రాత్రివేళల్లో పెట్రోలింగ్ మరింత బలోపేతం చేయాలి
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు
- ప్రజల విశ్వాసాన్ని పొందేల పోలీసుల సేవలు ఉండాలి
- పోలీసులు ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించాలి
- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.






**వీర్నపల్లి జూలై 10 ప్రజావాణి:** ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను నిరంతరం పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే శుక్రవారం రోజున వీర్నపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రజా భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అధికారులకు సూచించారు. ప్రజల్లో భద్రతాభావాన్ని మరింత పెంపొందించేలా విజిబుల్ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ఆస్తి నేరాలు,చోరీలు,గంజాయి అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని , విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ లక్ష్మణ్, సిబ్బంది ఉన్నారు.

# ఉద్దాన పనస రైతులకు మహర్దశ రానున్నది ?

- పిక్కలుతో కాఫీ పొడి తయారు చేసే ందుకు రంగము సిద్ధము
- కేరళలో పనస పిక్కలుతో కాఫీ పొడి తయారు చేస్తున్నారు.
- పలాస పనస కాయలు ఇతర రాష్ట్రాలకు భారీగా ఎగుమతి తగ్గుతుంది
- పిక్కలుతో కాఫీ పొడి తయారు పరిశ్రమ వస్తె కాయలు ఎగుమతి నిలిచి పోతుంది.





**పలాస ప్రజావాణి ప్రతినిధి**

:ఉద్దానము.. కాదది ఉద్యాన వనం ..సహజ సంపదకు నిలయమైన ఉద్దానము లో అంతర పంటగా చేసుకొని పనస పంటను సాగు చేస్తున్నారు. అలాంటి ఉద్దానము లో పండుతున్న పనస కు మంచి రోజులు వచ్చాయి. మనిషి ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పనస రైతులకు మహర్దశ రానున్నది..పనస గింజలతో కాఫీ తాగడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు..చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన కాఫీ పొడి తయారుచేసుకోవచ్చు. ఈ పొడిని పాలల్లో మరిగించి, బెల్లం కలుపుకొని రుచికరమైన కాఫీని తయారుచేసుకోవచ్చు?పనస గింజల కాఫీ పొడి తయారు చేసే పనస గింజలను సేకరించి వాటిపై ఉండే తెల్లటి పలుచని పొరను తొలగించండి. ఎండబెట్టి, గింజలను నీడలో లేదా ఎండలో కొన్ని రోజుల పాటు బాగా ఆరనివ్వాలి. వేయించడం: ఎండిన గింజలను బాణలిలో వేసి, మాడిపోకుండా దోరగా వేయించుకోవాలి. పొడి చేయడము వల్ల వేయించిన గింజలు చల్లారిన తర్వాత మిక్సీ జార్‌లో వేసి మెత్తటి పొడిగా గ్రైండ్ చేసుకోవాలి. పనస గింజలతో కాఫీ పొడి తయారీ కి సర్కార్ ముందుకు వస్తె ఇక్కడ పనస రైతులకు మహర్దశ రానున్నది అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..

# కలెక్టరేట్ ముందు బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా...

- కాలేశ్వరం ప్రాజెక్టు నుండి నీరు వృధాగా పోకుండా ఆపండి.
- బస్వాపూరం గంధమల్ల ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాలి.
- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన పార్టీ శ్రేణులు.









**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 10** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టు నుండి వృదాగా పోతున్న గోదావరి జలాలను కన్నెపల్లి నుండి ఎత్తిపోయాలని అలాగే గంధమల్ల , బస్వాపూర్ ప్రాజెక్టులకు మళ్లించాలని నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన మాజీ ప్రభుత్వ విప్ , ఆలేరు మాజీ శాసన సభ్యురాలు నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి , జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి , భువనగిరి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ళ శేఖర్ రెడ్డి , ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ , మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ , బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి , చింతల వెంకటేశ్వర్ రెడ్డి , పార్టీ నాయకులు , కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# ఘనంగా 'స్పిక్ మాకే' సాంస్కృతిక కార్యక్రమం

● విద్యార్థులకు భారతీయ కళలపై అవగాహన





**రాయికల్: జూలై 10(ప్రజావాణి) :** రాయికల్ మండలంలోని అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు భారతీయ సాంప్రదాయ కళలు, సంస్కృతిపై అవగాహన కల్పించేందుకు "స్పిక్ మాకే' ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాన్ని శుక్రవారం పాఠశాల ఆవరణలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ కళాకారిణి తులిక రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మొబైల్ స్క్రీన్లు, పాశ్చాత్య సంస్కృతి వైపు మొగ్గు చూపుతున్న యువతరం మన దేశపు అమూల్యమైన సాంప్రదాయ సంగీతం, శాస్త్రీయ నృత్యాలు మరియు హస్తకళల గొప్పదనాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు."స్పిక్ మాకే" సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇటువంటి గొప్ప కళారూపాలను పరిచయం చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు భారతీయ సంస్కృతి, కళల విశిష్టతను వివరిస్తూ చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ మాట్లాడుతూ కేవలం చదువే కాకుండా విద్యార్థుల్లో సర్వతోముఖాభివృద్ధికి ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని,మన పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ బాసర విద్యార్థులు ఉధితప్రియా,నిఖిల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, వసంతరావు, రవికుమార్,రతిలాల్, రాజశేఖర్,మహేష్, ఆనంద్,రజిత,బాలమురళి, జీవన్ రెడ్డి,మల్లారెడ్డి మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దోపిడీ పీడనలేని సమసమాజ నిర్మాణానికి విద్యార్థులు ఉద్యమించాలి

- ఉద్యమాలకు విద్యార్థులు సిద్ధము కావలి..
- విద్యాహక్కు పరిరక్షణ కోసం విద్యార్థి ఉద్యమాలు జరగాలి
- ఎ.యు..విశ్రాంత ఆచార్యులు
- ప్రొఫెసర్ సూరప్ప నాయుడు..







**పలాస ప్రజావాణి ప్రతినిధి** దోపిడీ పీడనలేని సమ సమాజ నిర్మాణానికి విద్యార్థులు ఉద్యమించాలనీ. ఆంధ్ర యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ సురప్ప నాయుడు అన్నారు.ఈ మేరకు కాశీబుగ్గలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విద్య, కోసమ ఉద్యమించాలనీ. అలాగే జీవో 77 రద్దు చేసి టీచర్లను బర్తీ ప్రభుత్వం చేయాలనీ. అంతేకాకుండా ఫీజు రీయింబర్స్ స్కాలర్ షిప్ బకాయిలు విడుదల చేయాలి పీడీఎస్ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణా కార్యక్రమము జరిగింది ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్రస్థాయి విద్యా--వైజ్ఞానిక శిక్షణా తరగతులు శుక్రవారం కాశీబుగ్గలోని టీకేఆర్ కళ్యాణ మండపంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర నలుమూలల నుంచి హాజరైన ప్రతినిధుల సమక్షంలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కె. భాస్కర్ సంఘ జెండాను ఆవిష్కరించి శిక్షణా తరగతులను ప్రారంభించారు.ప్రారంభోపన్యాసం చేసిన ఆంధ్ర యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ సూరప్పడు మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లా ఉద్యమాలకు, శాస్త్రీయ ఆలోచనలకు కేంద్రబిందువుగా నిలిచిందన్నారు. దోపిడీ, పీడనలేని సమ సమాజ నిర్మాణానికి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యా హక్కుల పరిరక్షణ కోసం విద్యార్థి ఉద్యమాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కె. భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. వినోద్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. విద్యా రంగంలో కేంద్రీకరణ, ప్రైవేటీకరణ విధానాలు ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, రేషనలైజేషన్ ప్రక్రియను నిలిపివేయాలని, జీవో నంబర్--77ను రద్దు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల ప్రతినిధులు సీనియర్ ఉద్యమ నేతజుత్తు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ డిపో సూపరింటెండెంట్‌కు జర్నలిస్ట్ లు వినతిపత్రం



**జమ్మికుంట జూలై 10 ప్రజావాణి** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య ఆదేశాల మేరకు (టి డబ్ల్యూ జె ఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతాటి రవీందర్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ ల బృందం ఆర్టీసీ డిపో సూపరింటెండెంట్‌ను కలిసివినతిపత్రం అందజేసింది ఆర్టీసీ డిపో మేనేజర్ కుజర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం గురించి విజ్ఞప్తితెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నారు ఇందులో భాగంగా ఆర్టీసీ సంస్థకు కూడా సేవలందిస్తున్న విషయం తమరికి తెలిసిందే. ప్రభుత్వం ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్ళుగా మాయొక్క జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీ పై ప్రయాణ సదుపాయం అమలు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. అయితే గత కొంతకాలంగా 1/3 చార్జీలు అంటూనే దాదాపు 50% చార్జీలు వసూలు చేస్తున్నారు. దీనివల్ల జర్నలిస్టులకు భారమవుతుంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులకు ఈ 1/3 చార్జీలు భరించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు రాష్ట్రంలో అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేకపోయిన ప్పటికి జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ ప్రభుత్వానికి ప్రజలకు ఆర్టీసీ సంస్థకు సేవలందిస్తున్నారు అటువంటి జర్నలిస్టులు వార్తల సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాల్సి రావడం వల్ల వారిపై ప్రయాణ చార్జీల భారం పడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం ఆర్టీసీ సంస్థమా కొద్దిమంది జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరం కావున దయచేసి జర్నలిస్టులకు అన్ని అర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాంఈ కార్యక్రమం లో సంద్యేల వెంకన్న ఇప్పకాయల సాగర్ కొంగల కుమార్ ఎం ఏ రషీద్ తిప్పరపు రవి నంద తిరుపతికొంకట స్వామి తదితరులు పాల్గొన్నారు

# వీర్నపల్లిలో కే కే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**వీర్నపల్లి జూలై 10 ప్రజావాణి:**వీర్నపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి వేడుకలను వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు నాయక్,మాజీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్,మండల యువజన విభాగం అధ్యక్షులు బొంగు తిరుపతి,మండల మహిళ విభాగం అధ్యక్షులు దార్ల సుమలత తిరుపతి,సర్పంచ్ లు,మండల గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఎస్సి సెల్ అధ్యక్షులు,మహిళలు, కాంగ్రెస్ పార్టీ అన్ని శాఖల నాయకులు కార్యకర్తలతో కలసి మహేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉంటు రాజకీయ పరమైన పదవులు పొందాలని కొరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు

# వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం

- ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి
- ఫీజు నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలుచేయాలి



**జమ్మికుంట జులై 10 (ప్రజావాణి)**విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు జూలై 10న చేపట్టినవిద్యాసంస్థల బంద్ జమ్మికుంట మండల కేంద్రంలో పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యిందని తెలిపారుఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరీ విష్ణు పిడిఎస్ యూ మండల అధ్యక్షుడు అంగడి దేవేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా గాలికొదిలేసింది. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 4 వేలకు పైగా స్కూళ్లను మూసేయాలని కుట్ర చేస్తోందిఇది పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుపై దాడి. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి మౌలిక సదుపాయాలు శూన్యంగా ఉన్నాయి. మరోవైపు కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్నాయి. ఫీజు నియంత్రణ చట్టం అమలు కావడం లేదు. ప్రభుత్వం వెంటనే మేల్కొని ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి. లేకుంటే విద్యార్థులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారుప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలి. ఖాళీగా ఉన్న ఎం ఈ ఓ డి ఈ ఓటీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లలో అడ్డగోలు ఫీజు వసూళ్లను అరికట్టాలివిద్యార్థులకు 25% ఉచిత సీట్లు కల్పించాలి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి 7 8, 9 తరగతుల రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి ఎన్ ఈ పి 2020ను తెలంగాణలో అమలు చేయడాన్ని విరమించుకోవాలివిద్యాబడ్జెట్‌లో 250 కోట్ల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల సహాయ కార్యదర్శి రౌత్ అవినాష్, మండల అధ్యక్షుడుఅజీమ్ మండల కార్యదర్శి జవాజి శేషి వరుణ్ సిద్ధూ అనిల్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

- కుమ్మరిగూడ సర్పంచ్ పోనమోని శ్రీశైలం యాదవ్



**షాబాద్//జూలై 10(ప్రజా వాణి)** షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో హెచ్ఎండిఏ నిధులు రూ. 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శుక్రవారం గ్రామ సర్పంచ్ పోనమోని శ్రీశైలం యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాన్ని అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు.ప్రజలందరి భాగస్వామ్యంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. అన్ని కాలనీలకు సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు.ఇప్పటికే గ్రామంలో నూతనంగా గ్రామపంచాయతీ కార్యాలయం,సీసీ రోడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. దశలవారీగా అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నారమోని భరత్ కుమార్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశం కరుణించదు... పాలన అడ్డుపడదు...?

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎండిన పొలాలు..?
- పెరిగిన అప్పులు.. ఆవేదనలో రైతాంగం.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూలై 10** ఏరువాక వచ్చింది...కానీ నాగలి కదల్లేదు. విత్తనం సిద్ధంగా ఉంది..కానీ నేలలో పడలేదు. ఆకాశం మేఘాలను చూపించింది.. వానను కాదు. వ్యవ సాయానికి వెన్నెముకగా నిలిచిన ఉమ్మడి నల్లగొండ జిల్లా మరోసారి తీవ్రమైన వర్షాభావంతో విలవిల్లాడు తుంది. ఆశించిన రుతు పవనాలు లేకపోవడంతో వేలాది ఎకరాల్లో సాగు నిలిచిపోయింది. భూమి దాహంతో బీటలు వారు తుంటే , రైతు బతుకు అప్పుల ఊబిలో కూరుకు పోతోంది.

ఎండిన నేలలు...కరిగి పోతున్న ఆశలు...

వాతావరణ హెచ్చరికలు వచ్చాయి. వర్షాల వార్తలు వినిపించాయి. కానీ జిల్లా లోని అనేక మండలాల్లో ఆ వాన పొలాల వరకు చేరలేదు. చిరుజల్లులు నేలను తడపలేక పోయాయి. విత్తనాలు గోదాముల్లోనే మిగిలి పోయాయి. ఏరువాక కాలం ముగిసినా సాగు మొదలు కాకపోవడం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ?ఒకవైపు అప్పులు...మరో వైపు వడ్డీలు...ఇంకోవైపు పంట పై అనిశ్చితి. ఇదే ఇప్పుడు రైతు కుటుంబాల దైనందిన వాస్తవం.

చెరువులు ఖాళీ...బోర్లలో గాలి మాత్రమే...

ఉమ్మడి నల్లగొండ జిల్లా ల్లాలోని అనేక చెరువులు అడుగంటాయి..! భూగర్భ జలాలు క్షీణించాయి..! బోర్లు విఫలమవు తున్నాయి. తాగునీటి కోసం గ్రామాలు ఎదురు చూస్తున్నాయి. పశుగ్రాసం లేక పశుసంపద కూడా ప్రమాదంలో పడుతోంది. కొన్ని ప్రాంతాల్లో పశు పోషకులు నీటి కోసం వలస బాట పడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి

ప్రశ్నలు పెరుగు తున్నాయి...పరిష్కారాలు ఎక్కడ...?

ప్రతి ఏడాది వర్షాభావం పునరావృతమవుతున్నా , నీటి నిల్వలు పెంచే శాశ్వత చర్యలు ఎంతవరకు అమల వుతున్నయన్న ప్రశ్నలు విని పిస్తున్నాయి. రిజర్వాయర్ల నిర్వహణ , డ్యాముల పునరుద్ధరణ , పంట కాలువల మరమ్మతులు , సాగునీటి ప్రణాళికల పై వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి.

రైతాంగ తక్షణ డిమాండ్లు...ప్రభుత్వమే నెరవేర్చాలి....

సంక్షోభంలో ఉన్న అన్న దాతను ఆదుకోవడానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతి పదికన కింది చర్యలు చేపట్టాలని రైతు లోకం డిమాండ్ చేస్తోంది. రంగం తక్షణ కార్యాచరణ జల వనరులు కృష్ణా జలాల పరిధిలోని రిజర్వాయర్లను అత్యవసరంగా నింపాలి. మౌలిక వసతులు దెబ్బ తిన్న డ్యాములు , పంట కాలువలను వెంటనే పునరుద్ధరించాలి. ప్రజా సంక్షేమం ప్రతి గ్రామానికి తాగునీటి ట్యాంకర్లు , సాగునీటి అత్యవసర ప్రణాళిక అమలు చేయాలి. ఆర్థిక సాయం వర్షాభావ ప్రభావిత రైతులకు రుణ ఉపశమనం , తక్షణ ఆర్థిక సాయం ప్రకటించాలి. పాలనా సంకల్పానికి పరీక్షా సమయం వర్షాలు కురవడం ప్రకృతి నిర్ణయం. కానీ కురిసిన ప్రతి చుక్కను నిల్వ చేసి రైతుకు అందించడం పాలన బాధ్యత కాదా..? రైతు కళ్లలో కనిపిస్తున్నది కేవలం వాన కోసం ఎదురుచూపు కాదు...తన కుటుంబాన్ని నిలబెట్టుకోవాలనే ఆవేదన. ఎండిన నేల పగుళ్లు ఒక ప్రాంతం దాహాన్ని మాత్రమే కాదు , వ్యవసాయ సంక్షోభం తీవ్రతను కూడా చెబుతున్నాయి. రైతు నిలిస్తేనే గ్రామం నిలుస్తుంది. గ్రామం నిలిస్తేనే రాష్ట్రం బల పడుతుంది. రైతు ఆవేదనను వినడం , తక్షణ చర్యలు తీసుకోవడం కాలానుగుణ బాధ్యత. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి కైనా స్పందించి కార్యాచరణకు దిగిరావలని ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతాంగం కోరుతుంది.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్



**బెజ్జంకి, జూలై 10(ప్రజావాణి)** సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని ముత్తన్నపేట, గూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముత్తన్నపేట గ్రామానికి చెందిన మంకాల సుమలత--అంజి, గూడెం గ్రామానికి చెందిన పైడి లచ్చవ్వ ఇందిరమ్మ ఇళ్లకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తోందని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమ సొంతింటి కలను నెరవేర్చిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, ముత్తన్నపేట సర్పంచ్ అనురాధ--బాల్ నరసింహారెడ్డి, బైర సంతోష్, ఉపసర్పంచ్ మచ్చ కుమార్, యూత్ ప్రెసిడెంట్ కర్రావుల సందీప్, గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బోనాల ఐలయ్య, గూడెల్లి మల్లయ్య, సత్యం, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలు బంద్ విజయవంతం

- 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా తగ్గిస్తే ప్రభుత్వంపై ఉద్యమం తప్పదు
- అధికారం చేపట్టే రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న విద్యాశాఖ మంత్రి నియమించరా..?
- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి
- ఏఐఎస్ఎఫ్




**ప్రజావాణి జూలై 10/రాజన్న సిరిసిల్ల** రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ముస్తాబాద్ లో విద్యాసంస్థల బంధు విజయవంతంగా అయ్యింది. ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రైవేట్, ప్రభుత్వ,పాఠశాలలు, కళాశాలలు, బందు అనంతరం ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎట్టినట్టు వివరించడం బాధాకరమైన అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా చేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపించారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఫీజు నియంత్ర చట్టాన్ని అమలు చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను అరికట్టాలని వారి డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను 10,500వేల కోట్లకు పైగా ఉన్న వాటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిపిసిసి చీ ఫ్ నాటే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేం అధికారంలోకి వస్తే విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలను వెంటనే చెల్లిస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంపై అంతర్యం ఏమిటనే ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయండి డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ విద్య విద్యార్థులకు తల్లిదండ్రులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏఐఎస్ఎఫ్ నాయకులు నీరిటి పూర్ణచంద్ నల్ల అక్షయ్ బందల అమర్ బోదాసు శివ బన్నీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సహజ వనరులను దోచుకోవడం చట్టరీత్య నేరం

- చట్ట వ్యతిరేకులకు ఘాటుగా హెచ్చరించిన ఎస్ఐ శ్రీనివాస్.




**కోటగిరి/ప్రజావాణి:-**సహజ వనరులను కొల్లగొట్టడం,దాచడం,రవాణా చేయడం చట్టరీత్యా నేరమని.ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు,శిక్షలు ఉంటాయని కోటగిరి ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు.శుక్రవారం తెల్లవారు జామున పోతంగల్ మండలంలోని మంజీరా నది నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను గస్తీ కాస్తున్న కోటగిరి పోలీసులు పట్టుకొని ట్రాక్టర్ని సీజ్ చేసి సంబంధితులపై కేసు నమోదు చేశారు.ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.కోటగిరి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రత్యక్ష ఆదేశాల మేరకు ఈ నెల జులై 9 న రాత్రి సమయంలో హెడ్ కానిస్టేబుల్ బి.ధర్మేందర్ (హెచ్.సి-1521),పోలీస్ కానిస్టేబు ళ్లు పి.సి-2290 ఇలియాస్,పి.సి-2379 శ్రీనివాస్లతో కలిసి నైట్ పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో మరుసటి రోజు తెల్లవారుజామున అనగా జులై 10 న ఉదయం 06:00 గం.ల సమయంలో గస్తీ బృందం పోతంగల్ చెక్పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా,ఇసుకతో లోడ్ వస్తున్న ఒక జాన్ డీర్ ట్రాక్టర్ (నెంబర్:-టీ.జీ.16-7251) దాని ట్రాక్టర్ ట్రాలీ (నెంబర్:-టీ.జీ.16-7060) చెక్ పోస్ట్ వైపు రావడం గమనించారు.ఆ వాహనాన్ని ఆపి పోలీసులు తనిఖీ చేశా రు.ఈ తనిఖీలో ఇసుక రవాణాకు సంబంధించిన అనుమతులు లేకపోవడంతో ఆ ఇసుక టాక్టర్ని పోలీసులు కోటగిరి పోలీస్ స్టేషన్ కి తరలించారు.పొతంగల్ నివాసులైన ట్రాక్టర్ డ్రైవర్ మేత్రి శంకర్,యజమాని మేత్రి భూమయ్య ఇరువురు మంజీరా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తు మార్కెట్లో అధిక ధరకు అమ్ముతున్నట్లు ఒప్పుకున్నందున,వారి యొక్క జాన్ డీర్ ట్రాక్టర్,ట్రాలీ అక్రమ ఇసుకను సీజ్ చేసి డ్రైవర్ (మేత్రి శంకర్)యజమాని (మేత్రి భూమయ్య) ఇద్దరిపై చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ పేర్కొన్నారు.చట్ట వ్యతిరేక కార్యక్రమా లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ శ్రీనివాస్ ఈ సందర్భంగా అక్రమార్కులకు హెచ్చరించారు.

# జీపీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- నూతన అధ్యక్షులు టి.ఉదయభాస్కర్.
- కోటగిరి మండల జీపి కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక.



**కోటగిరి/ప్రజావాణి:-**గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన కోటగిరి మండల పంచాయతీ కార్యదర్శు ల సంఘం అధ్యక్షులు టి.ఉదయ భాస్కర్ పేర్కొన్నారు.శుక్రవారం కోటగిరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు కోటగిరి మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ నూతన కార్యవర్గ ఎన్నికలో కోటగిరి ఎమ్మార్వో గంగాధర్,ఎంపీడీవో విష్ణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కోటగిరి మండల పంచాయతీ కార్యదర్శులు ఏకగ్రీవంగా తమ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా టి. ఉదయ భాస్కర్,ఉపాధ్యక్షులుగా జే.హన్మంత్ రావు,ప్రధాన కార్యదర్శిగా పి.ఈశ్వర్,కోశాధికారిగా జి.స్వాతి, కార్యవర్గ సభ్యులుగా ఆర్.సందీప్, డి.చంద్రకాంత్,డబ్బా యాదవ్,ఎం సునంద,కె.జగదీష్,కే.నవీన్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు టి.ఉదయ భాస్కర్ మాట్లాడుతూ. పంచాయతీ కార్యదర్శుల సంక్షేమం కోసం కృషి చేస్తానని.రామందరికి ఎదురయ్యే సమస్యలను ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రత్యేక ఓటర్ సవరణ సర్వేలో బిఆర్ఎస్ నేతలు



**కోటగిరి/ప్రజావాణి:-**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజక వర్గం కోటగిరి మండల కేంద్రంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వేలో శుక్రవారం బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని రచ్చ గల్లీలో 37వ బూతులో సర్వేలో వారు పాల్గొని సర్వేకు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారం లను నింపి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సర్వేలో కావలసిన ఓటరు గుర్తింపు కార్డులు,ఆధార్ కార్డులు,పాస్ ఫోటో సైజ్ ఫోటోలను అతికించి సర్వే పారాలను నింపారు. బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఈ సర్ సర్వేలో పాల్గొని ప్రజలకు సహకరించాలి అని మండల బిఆర్ఎస్ నాయకు లు తెల్ల రవికుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వల్ల ఉమాకాంత్,వల్ల విజయ్,బిఎల్ఓ పత్తి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో స్పీడ్ బ్రేకర్లకు వైట్ లైన్స్ వేయాలని వాహనదారుల డిమాండ్.



**ఎల్కతుర్తి, (ప్రజావాణి)న్యూస్:-**ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రధాన రహదారులపై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లకు వైట్ లైన్స్,హెచ్చరిక గుర్తులు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో లేదా వేగంగా ప్రయాణించే సమయంలో స్పీడ్ బ్రేకర్ దగ్గరకు వచ్చేంత వరకు అది కనిపించకపోవడంతో వాహనదారులు ఒక్కసారిగా బ్రేకులు వేయాల్సి వస్తోంది.దీంతో ద్విచక్ర వాహనాలు స్కిడ్ అవడం,వెనుక నుంచి వచ్చే వాహనాలు ఢీకొనే ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్పీడ్ బ్రేకర్లపై తెలుపు రంగు (వైట్ లైన్స్) లేకపోవడం వల్ల ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని వాహనదారులు పేర్కొంటున్నారు.ముఖ్యంగా ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ముందు,కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్ సమీపంలో,బస్ స్టాండ్ పరిసరాల్లో ఉన్న స్పీడ్ బ్రేకర్లకు వెంటనే వైట్ లైన్స్ వేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత రోడ్లు--భవనాల శాఖ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు మరియు స్థానిక ప్రజలు కోరుతున్నారు.ప్రజల భద్రత దృష్ట్యా ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లను స్పష్టంగా కనిపించేల తెలుపు రంగుతో గుర్తులు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు

# రెండేళ్లలో ప్రతి రైతుకూ మ్యాప్‌తో కూడిన 'భూదార్'!

- భూభారతి'తో సరికొత్త భూ విప్లవం.. చింతకాని సభలో మంత్రి పొంగులేటి కీలక ప్రకటన
- ముల్లుమాడ్ రైతులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి చేతుల మీదుగా రికార్డుల పంపిణీ
- రెండేళ్లలోనే 71 వేల ఉద్యోగాల భర్తీ.. త్వరలోనే మరో 20 వేల నోటిఫికేషన్లు
- మహిళా సంఘాలకు సున్నా వడ్డీకే రూ.63 వేల కోట్లు..!
- ప్రతిపక్షాల అబద్ధాల ప్రచారాలపై మంత్రి పొంగులేటి ఫైర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా చింతకాని "భూభారతి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాం. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి భూమినీ సర్వే చేసి, సాగులో ఉన్న ప్రతి రైతుకు మ్యాప్‌తో కూడిన 'భూదార్' కార్డును అందజేస్తాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. చింతకాని మండలం జగన్నాథపురం వద్ద రాష్ట్ర రైతాంగానికి రూ.9 వేల కోట్ల 'రైతు భరోసా' నిధులను జమ చేసిన సందర్భంగా నిర్వహించిన చారిత్రాత్మక 'రైతు ఆశీర్వాద సభ'లో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ వేదికపై మంత్రి పొంగులేటి భూ సంస్కరణలతో పాటు ప్రభుత్వ ప్రగతిని వివరించారు.

**- ముల్లుమాడ్‌లో పైలట్ ప్రాజెక్ట్ సక్సెస్!**

ఇప్పటికే ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూభారతి పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద మధిర నియోజకవర్గంలోని ముల్లుమాడ్ రెవెన్యూ గ్రామంలో సర్వే పూర్తి చేసి, సుమారు 476 మంది రైతులకు మ్యాప్‌లతో కూడిన భూదార్ కార్డులను సిద్ధం చేశామన్నారు. ఈ సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా రైతులకు ఈ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా అందరికీ ఇదే పద్ధతిలో కార్డులు ఇస్తామని మంత్రి ప్రకటించారు.

**- నిరుద్యోగులకు వరం... మహిళలకు అండ!**

ఈ రెండున్నర ఏళ్లలోనే సుమారు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో మహిళా సంఘాలకు రూ.63 వేల కోట్లను సున్నా వడ్డీకే అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మంత్రి కొనియాడారు. నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు మొదటి రెండేళ్లలోనే రికార్డు స్థాయిలో 71 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, రాబోయే కొద్ది రోజుల్లోనే మరో 17 వేల నుంచి 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామని సగర్వంగా ప్రకటించారు.

**- అవినీతి పిల్లర్లపై కాళేశ్వరం...!**

ప్రస్తుత ప్రజా ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాలేదని, చేతల్లో చూపిస్తోందని మంత్రి అన్నారు. గత పాలకులు తాము చేసిన తప్పులను, అబద్ధాలను ఈ ప్రభుత్వంపై రుద్దాలని చూస్తున్నారని మండిపడ్డారు. "ఎన్నికల ముందే చెప్పాం... కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్రతి పిల్లర్‌లోనూ అవినీతి కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని. ఇవాళ అదే నిజమైంది" అని విమర్శించారు. నీటిపారుదల శాఖపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని, అబద్ధాల ప్రచారం మానుకోకపోతే ప్రజలు రాబోయే రోజుల్లోనూ తగిన బుద్ధి చెప్పడం ఖాయమని? హెచ్చరించారు.

**- పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లే లక్ష్యం!**

అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందించడమే రేవంత్ అన్న నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రభుత్వం ఇళ్ల స్థలాల పంపిణీకి సంబంధించి రెండవ విడత పూర్తి చేసిందని, రాబోయే రోజుల్లో మిగిలిన విడతలను కూడా శరవేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు.

# చిన్నారుల విద్యకు అంగన్వాడీ కేంద్రం తొలి మెట్టు..

- చిన్నారులకు ఎస్సై సుధాకర్ కుర్చీల బహుకరణ ..
- అంగన్వాడీ కేంద్రంలో ఎస్సై కూతురు విద్యాభ్యాసం...



**రేగొండ, జూలై 10 మండల రిపోర్టర్ ( ప్రజావాణి):-**జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో శుక్రవారం నాలుగవ అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు రేగొండ ఎస్సై సుధాకర్ కుర్చీలు బహుకరించారు.రేగొండ మండల కేంద్రంలో నీ నాలుగవ అంగన్వాడీ పాఠశాలలో ఎస్సై సుధాకర్ దంపతుల కూతురు విద్యాభ్యాసం చేస్తున్నారు..కాగా అంగన్వాడీ సెంటర్ ను సందర్శించిన ఎస్సై సుధాకర్ చిన్నారులను చూసి ముచ్చట పడ్డారు..చిన్నారులు కింద కూర్చోవడం చూసి వారికోసం పదిహేను కుర్చీలు బహుకరించారు..ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ..చిన్నారుల విద్యకు అంగన్వాడీ కేంద్రాలు తొలి మెట్టు అన్నారు.ఇంత చిన్న వయసులో సెంటర్ కు వచ్చి చదువుకోవడం సంతోషంగా ఉంది అని చిన్నారులు దినదినం విద్యలో ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆశీర్వదించారు..

అంగన్వాడీ టీచర్ నామాల రజిత మాట్లాడుతూ..

ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తుందని దాతలు సహకరిస్తే, మరింత వసతులు చిన్నారులకు ఏర్పడతాయని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న చిన్నారులు నేలపై కూర్చుని అక్షర జ్ఞానం నేరుస్తున్న చిన్నారులకు పదిహేను కుర్చీలు స్థానిక ఎస్ఐ సుధాకర్ బహుకరించడం ఆనందంగా ఉందన్నారు. చిన్నారులు కుర్చీలపై కూర్చుని చదువుకోవడం సంతోషంగా ఉందన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు దాతలు తమ వంతు సహకారం అంగన్వాడీ కేంద్రాలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో హెల్పర్ శ్రీలత, మహిళ సంఘం అధ్యక్షురాలు సుమలత, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించాలి

- సిపిఎం పార్టీ తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ డిమాండ్



**తొర్రూరు జులై 10(ప్రజావాణి)** స్థానిక పట్టణ కేంద్రంలో గోపాలగిరి రోడ్డులోని నిర్మాణాలు పూర్తయిన ఇండ్లను అర్హులైన నిరుపేదలకు వెంటనే పంపిణీ చేయాలని... సిపిఎం పార్టీ తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి యాకూబ్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇండ్లను పంచాలని దఫాలుగా పలు రకాలుగా నిరసనలు ఉద్యమాలు చేసినప్పటికీ ఇదిగో అదిగో అంటూ కాలం వెల్లపుచ్చుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు కొంతమంది సిపిఎం పార్టీ నాయకులపై పార్టీపై బురద జల్లడం మానుకొని తక్షణమే అర్హులైన నిరుపేదలకు ఇండ్లను పంపిణీ చేయాలని హితవు పలికారు. అనంతరం స్థానిక గెస్ట్ హౌస్ కు వచ్చిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మాజీ వరంగల్ పార్లమెంటు సభ్యులు సిరిసిల్ల రాజయ్య కు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ గత కొద్ది రోజులుగా నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేస్తున్న ఉద్యమాలను, ప్రభుత్వం వారిపై పెట్టిన కేసులను, రాజయ్యకు తెలియజేశారు. అదేవిధంగా తక్షణమే ఇండ్లను పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మర్క సాంబయ్య, దోనుక దర్గయ్య, నాయకులు కొత్త వెంకట్ రెడ్డి, శ్రీరంగం రాధ రామకృష్ణ, కోటగిరి సంతోష్, గద్దల మల్లయ్య, ఎండి షమీనా, అమీనా, కుర్ర వరలక్ష్మి, శ్రీలత, దస్తరి భాగ్య, బండి వసంత, సౌజన్య, కళావతి, మునుకుంట్ల చెన్నమ్మ, పంపన శోభ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల హక్కుల పరిరక్షణపై పోరాడుదాం...

- సిపిఎం పార్టీ తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ డిమాండ్







**తొర్రూరు జులై 10(ప్రజావాణి)** స్థానిక పట్టణ కేంద్రంలో గోపాలగిరి రోడ్డులోని నిర్మాణాలు పూర్తయిన ఇండ్లను అర్హులైన నిరుపేదలకు వెంటనే పంపిణీ చేయాలని... సిపిఎం పార్టీ తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి యాకూబ్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇండ్లను పంచాలని దఫాలుగా పలు రకాలుగా నిరసనలు ఉద్యమాలు చేసినప్పటికీ ఇదిగో అదిగో అంటూ కాలం వెల్లపుచ్చుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు కొంతమంది సిపిఎం పార్టీ నాయకులపై పార్టీపై బురద జల్లడం మానుకొని తక్షణమే అర్హులైన నిరుపేదలకు ఇండ్లను పంపిణీ చేయాలని హితవు పలికారు. అనంతరం స్థానిక గెస్ట్ హౌస్ కు వచ్చిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మాజీ వరంగల్ పార్లమెంటు సభ్యులు సిరిసిల్ల రాజయ్య కు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ గత కొద్ది రోజులుగా నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేస్తున్న ఉద్యమాలను, ప్రభుత్వం వారిపై పెట్టిన కేసులను, రాజయ్యకు తెలియజేశారు. అదేవిధంగా తక్షణమే ఇండ్లను పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మర్క సాంబయ్య, దోనుక దర్గయ్య, నాయకులు కొత్త వెంకట్ రెడ్డి, శ్రీరంగం రాధ రామకృష్ణ, కోటగిరి సంతోష్, గద్దల మల్లయ్య, ఎండి షమీనా, అమీనా, కుర్ర వరలక్ష్మి, శ్రీలత, దస్తరి భాగ్య, బండి వసంత, సౌజన్య, కళావతి, మునుకుంట్ల చెన్నమ్మ, పంపన శోభ తదితరులు పాల్గొన్నారు.

# గుజరాత్ రాష్ట్రంలో నిర్వహించిన భారత్ ప్రవాస్ అవార్డ్స్ -- 2026 కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి




**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** గుజరాత్ రాష్ట్రంలో నిర్వహించిన భారత్ ప్రవాస్ అవార్డ్స్ -- 2026 కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో అఖిల భారత బస్ & కారు ఆపరేటర్ల సమాఖ్య (BOCI) ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ ప్రవాస్ అవార్డ్స్ -- 2026 కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా పాల్గొన్న దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు.ఈ కార్యక్రమంలో గుజరాత్ గవర్నర్ గౌరవనీయులు శ్రీ ఆచార్య దేవవ్రత్ గారు తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి ప్రజా రవాణా రంగానికి చెందిన ప్రముఖులు,ప్రతినిధులుగా పాల్గొన్నారు.

శనివారం, జూలై 11, 2026

ప్రజావాణి



# ఉర్సు వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్...

● ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూలై 10**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్ల రేపాక గ్రామంలో నిర్వ హించిన హజ్రత్ జిందా షావలి మదర్ సాబ్ ఉర్సు కందూరు మహోత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. దర్గా వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకు ఉర్సు కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు , ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించి , రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో , ఆయు రారోగ్యాలతో , సుభిక్షంగా ఉండాలని , తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ప్రార్థించారు.అనంతరం దర్గా నిర్వాహకులు ఎమ్మెల్యేకు సంప్రదాయబద్ధంగా శాలువాలతో సన్మానం చేసి ఆశీర్వాదాలు అందజేశారు.ఈ సందర్భంగా విప్ ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ , మత సామ రస్యాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉందన్నారు. ఉర్సు వంటి ఆధ్యాత్మిక వేడుకలు పరస్పర ప్రేమ , సోదరభావం , ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మత సామ రస్యాన్ని పెంపొందిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ఉర్సు కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు , గ్రామ పెద్దలు , వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పలాస ఉద్దానము లో సిండికేట్ + ఎక్సైజ్ శాఖలు కలసి పోయారు..

- మద్యము అధిక ధరలపై చర్యలు తీసుకొనే దెవరు?
- ఇక్కడ ఎనీ టైమ్ మద్యం అమ్మకాకులు జరుగుతున్న ఎక్సైజ్ శాఖ మౌనంపై ఆర్థిక ఆరోపణలు ఉన్నాయి
- పెరుగుతున్న గొలుసు దుకాణాల్లో ఎనీ టైమ్ మద్యం అమ్మకాకులు
- ఎమ్మార్పీ ధర కంటే పది నుంచి ఇరవై రూపాయలు.
- బాటిల్ పై అధిక ధరలు వసూలు. .
- ఉసూరు మంటున్న మద్యము ప్రియులు
- బడుగు వర్గాల మద్యము ప్రియులు వద్ద అధిక ధరలు వసూలు..








**పలాస ప్రజావాణి ప్రతినిధి**పలాస ఉద్దానం లో మద్యము అమ్మకాలు పై నిజాలను బయటకు తేవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ మద్యం అమ్మకాలు చేస్తున్నరని మద్యము ప్రియులు ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు.నిజానికి నిద్రలో ఉంటే అయ్యా లేపి ఇక్కడ తప్పు జరుగుతుందని చెప్పితే వినే అవకాశాలు ఉన్నాయి..అయితే నిద్ర నటిస్తే చట్టాలు ఇక్కడ అమలు జరగవని కొందరు పెద్దలు చెబుతున్నారూ.. పగలంతా కష్టపడి ఇంటికి వెళ్ళే ముందు కష్టాన్ని మరిచి పోయేందుకు మద్యము సేవిస్తే అక్కడ అధిక ధరలు వసూలు చేస్తున్నారనీ వారు తెలిపారు. క్వార్టర్ బాటిల్ పై అధిక ధరలు వసూలు చేస్తున్నారు.. ఈ ధరలు తగ్గించాలని మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు కూడా పెద్దా ఉద్యమం చేశారు..అలాగే జనసేన పార్టీ కూడా మద్యము అమ్మకాలు పై నిరసన వ్యక్తం చేశారు ఎందరు ఎన్ని కథనాలు వచ్చినా కూడా ఇక్కడ మద్యము సిండికేట్ వ్యాపారులు కు మద్దతు గా ఎక్సైజ్ శాఖ ఉండడం తో పలాస ఉద్దనము లో. అక్రమ మద్యము అమ్మకాలు జరుగుతున్న చర్యలు తీసుకోవడం లేదని ఇక్కడ చర్చ సాగుతుంది. మద్యము అధిక ధరలకు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

## కోతులనడుమలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమం.



**ఎల్కతుర్తి (ప్రజావాణి) న్యూస్:-** ఎల్కతుర్తి మండలంలోని కోతులనడుమ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఎర్రోళ్ల హైమావతి చిరంజీవి దంపతుల ఇంట్లో జరిగిన ఈవేడుకలో లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు బీసీ సంక్షేమశాఖ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేయమని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటికలలు నెరవేర్చడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని కొనియాడారు.ఎర్రోళ్ల హైమావతి చిరంజీవి నీ శాల్వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల చైతన్య కుమార్,పల్లె రాకేష్ గౌడ్,తడుగుల రాజ్ కుమార్ సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఈర్యాతండాలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**చెన్నారావుపేట జూలై 10 ప్రజావాణి** చెన్నారావుపేట మండలం ఈర్యాతండాలో సాగుతున్న ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.క్షేత్రస్థాయిలో సవరణ ప్రక్రియ జరుగుతున్న తీరును స్థానిక గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు గాను సంబంధిత బీఎల్వో లను కలెక్టర్ తీవ్రంగా మందలించారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా అత్యంత వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో ఆర్డీవో, చెన్నారావుపేట తహసీల్దార్, మండల అధికారులు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆంగ్ల భాషాభివృద్ధికి కృషి చేయాలి: ఎంఈఓ ఎం. లక్ష్మి



**మంథని నియోజక వర్గం, జూలై 10 ప్రజావాణి:** విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాల అభివృద్ధికి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేయాలని మండల విద్యాధికారి ఎం. లక్ష్మి సూచించారు. మంథనిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జూలై 8 నుంచి 10 వరకు నిర్వహించిన ప్రభుత్వ ఆంగ్ల సబ్జెక్టు స్కూల్ అసిస్టెంట్ల మూడు రోజుల ఇన్‌సర్వీస్ శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.నాణ్యమైన విద్య అందించేందుకు విద్యా ప్రణాళికలను సమగ్రంగా రూపొందించి, విద్యా క్యాలెండర్‌కు అనుగుణంగా అమలు చేయాలని సూచించారు. అభ్యసన ఫలితాలు (లెర్నింగ్ అవుట్ కమ్స్), పర్ఫార్మెన్స్ గ్రేడ్ ఇండికేటర్ల (పీజీఐఎస్) సాధనపై దృష్టి సారించాలని చెప్పారు. విద్యార్థులకు బేస్‌లైన్ టెస్ట్ నిర్వహించి, ఫలితాలను విశ్లేషించి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయడంతో పాటు తెలంగాణ స్కూల్ యాప్‌లో అప్‌డేట్ చేసి, వెనుకబడిన విద్యార్థులకు రెమిడియల్ బోధన చేపట్టాలని సూచించారు.ప్రోగ్రామ్ సెంటర్ ఇన్‌చార్జి ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో నాణ్యమైన విద్యను బలోపేతం చేయడంలో ఆంగ్ల ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. శిక్షణలో తరగతి గది బోధన వ్యూహాలు, సృజనాత్మక కృత్యాలు, టెక్నాలజీ వినియోగం, టాయ్ బేస్డ్ లెర్నింగ్, ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్, అసెస్‌మెంట్ విధానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై జిల్లా రిసోర్స్ పర్సన్స్ గడ్డం జగదీశ్వర్, డి. నాగరాజు, కె. వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు.

## ఎస్ఐఆర్ అవగాహన సమావేశం విజయవంతం -- మాజీ మంత్రి హరీష్ రావు, కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అందోల్ నియోజకవర్గ నాయకులు







**మన సమగ్ర ప్రజావాణి జూలై 10 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్ మండలంలో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సమావేశం విజయవంతమైన నేపథ్యంలో మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్‌లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మరియు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు (కేటీఆర్)ను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో జరిగినటువంటి ఎస్ ఐ ఆర్ అవగాహన సమావేశం వివరాలను వారికి తెలియజేసి, పార్టీ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు. సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు నాయకత్వం అభినందనలు తెలియజేసింది. కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జాబితా సవరణ లో బి ఎల్ ఏ లు చేస్తున్న కృషిని వారికి వివరించారు. మొన్నటి సమావేశం హరీష్ రావు మాటలు కార్యకర్తలలో నాయకులలో ఉత్సాహాన్ని నింపిందని పార్టీ అధ్యక్షులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలిసికట్టుగా అధికారపార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల్లో వుంటూ మాజీ ఎం ఎల్ ఏ క్రాంతి కిరణ్ నాయకత్వంలో పార్టీని బలోపేతం చేయాలని అధ్యక్షులకు సూచించారు. ఈ సందర్భంగా రాయికోడు మండల అధ్యక్షుడు విట్టల్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకులు మసాన్ పల్లి నారాయణ, చాపల వెంకటేశం,రేణుక ఎల్లమ్మ ఛైర్మెన్ లింగ గౌడ్, రేగోడ్ , టేక్మాల్, అల్లదుర్గం, పుల్కల్, వటపల్లి, రాయికోడ్ ఆందోల్, మునిపల్లి మండలాల అధ్యక్షులు సాయికుమార్, వీరారెడ్డి, విజయ్ కుమార్, వీరన్న, విట్టల్, రమేష్,వినోద్, నర్సింహులు, శశికుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవామృతం తయారీపై రైతులకు అవగాహన

● సర్పంచ్ బుర్ర సుదర్శన్ చేతుల మీదుగా బయోడైజెస్టర్ పంపిణీ



**చెన్నారావుపేట జూలై 10 ప్రజావాణి** రసాయన ఎరువులకు స్వస్తి పలికి, రైతులు సేంద్రియ సాగు వైపు అడుగులు వేయాలని బీసీఐ ప్రాజెక్టు ఎస్పీఓ ఝాన్సీ రాణి పిలుపునిచ్చారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలో సీపీఎఫ్ సంస్థ, బెటర్ కాటన్ (బీసీఐ) ప్రాజెక్టు సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ వ్యవసాయం, ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకృతి ప్రసాదించిన పశువుల మూత్రం, పేడ, బెల్లం, పెరుగు వంటి సహజ సిద్ధమైన పదార్థాలతో జీవామృతాన్ని తయారు చేసుకుని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు.?అనంతరం జీవామృతం తయారీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన బయోడైజెస్టర్‌ను గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ చేతుల మీదుగా లబ్ధిదారుడైన రైతు మెరుగు రాములుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు గుర్రం రవి, మరపల వీరాస్వామి, మాజీ ఎంపీటీసీ మొగిలి కేశవరెడ్డి, ప్రముఖులు మొర్రి కట్టయ్య, బర్ల యాకయ్య, మరాఠి ఉప్పలయ్య, కంచ యాదగిరి, శ్రీను, శృతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కన్నబిడ్డలపై కర్కశత్వం..

- తల్లిదండ్రులకు రిమాండ్.
- స్థానికుల సమాచారంతో వెలుగులోకి ఘటన..
- చిన్నారులను బాల రక్షక భవన్‌కు తరలింపు






**హుజూర్నగర్, జూలై 10 (ప్రజావాణి):** హుజూర్నగర్ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులో ఇద్దరు చిన్నారులను అమానుషంగా హింసించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. కన్నబిడ్డలనే కర్రతో కొట్టడంతో పాటు వేడి ఇనుప ఊదుడు గొట్టంతో కాల్చి తీవ్ర గాయాలకు గురిచేసిన తల్లిదండ్రులను హుజూర్నగర్ పోలీసులు అరెస్ట్ చేసి శుక్రవారం కోర్టులో హాజరుపరిచారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రవి, ఇందు దంపతులు తమ ఇద్దరు చిన్నారులను చిత్రహింసలకు గురిచేస్తుండగా, వారి ఏడుపును కూడా పట్టించుకోకుండా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో చిన్నారుల శరీరాలపై కాలిన గాయాలు ఏర్పడగా, రెండేళ్ల హేమంత్ చేతికి ఫ్రాక్చర్ అయింది.చిన్నారుల పరిస్థితిని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో హుజూర్నగర్ పోలీసులు, ఐసీడీఎస్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పిల్లలను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం వారిని సూర్యాపేట చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలోని బాల రక్షక భవన్‌కు అప్పగించారు.ఐసీడీఎస్ ఇన్‌చార్జి నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పిల్లలను హింసించేందుకు ఉపయోగించిన ఇనుప ఊదుడు గొట్టం, కర్రను స్వాధీనం చేసుకుని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.చిన్నారులపై ఇలాంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఇస్నాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. లారీ ఢీకొని మహిళ దుర్మరణం



**పటాన్‌చెరు, జూలై 10 (ప్రజావాణి):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్ చౌరస్తా సమీపంలో శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, ఆమె భర్తతో పాటు ఇద్దరు చిన్నారులు గాయపడ్డారు.పోలీసుల వివరాల ప్రకారం.. రేగోడు మండలం కోత్వాన్‌పల్లి గ్రామానికి చెందిన వీరొల్ల గోపాల్ (36), భార్య ప్రవల్లిక (32), పిల్లలు నక్షత్ర, ప్రిన్స్‌తో కలిసి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. కుటుంబ అవసరాల నిమిత్తం స్వగ్రామానికి వెళ్లి తిరిగి (టీఎస్ 09 టీఎస్ 4290) నంబర్ గల స్కూటీపై హైదరాబాద్‌కు బయలుదేరారు. మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఇస్నాపూర్ చౌరస్తా సమీపంలోని ఐసీఐసీఐ బ్యాంక్ వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వచ్చిన ఎంహెచ్ 46 బీబీ 0793 నంబర్ గల మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ ట్రైలర్ లారీ స్కూటీని ఢీకొట్టింది.ప్రమాదంలో స్కూటీపై ఉన్నవారంతా రోడ్డుపై పడిపోగా, లారీ చక్రం ప్రవల్లికపై నుంచి వెళ్లడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. గోపాల్‌తో పాటు చిన్నారులు నక్షత్ర, ప్రిన్స్ గాయాలతో చికిత్స పొందుతున్నారు.
సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐ వినోద్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసులు వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు.

## కొల్లుర్లో ఉచిత కంటి వైద్య శిబిరం.



**కోటగిరి/ప్రజావాణి:-**పోతంగల్ మండలంలోని కొల్లూర్ గ్రామ పంచాయతీ ఆవరణంలో శు క్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ లోని జగన్ అధ్యక్షతన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో నిష్ణాతులైన వైద్యులు గ్రామ ప్రజల కంటి పరీక్షలు నిర్వహిం చారు.ఈ శిబిరంలో 63 మంది కంటి పరీక్షలు చేసుకోగా 12 మందికి మోతే బిందు ఉన్నట్లు నిర్ధారించి లైన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ నందు సంప్రదించాలని రైతులు సూచించారు.ఈ సందర్భంగా నార్మల్ సమస్యలు ఉన్నవారికి ఉచిత మందు లను పంపిణీ చేశారు.లైన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ వారు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకుసర్పంచ్ లోని జగన్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారి రవి,తాజా మాజీ సర్పంచ్ సంపత్,గ్రామ కార్యదర్శి రంజన,కంటి వైద్యులు డా.అజయ్,క్యాంప్ ఇన్చార్జిలు టి.హన్మంత్ రావు,అంగన్వాడి టీచర్ సుజాత, గ్రామ పెద్దలు,గ్రామ వార్డు సభ్యులు,క్యాంప్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హేమాలి శాప విమోచనం నుంచి వ్రత విధానం వరకు- యోగిని ఏకాదశి మహిమ తెలుసా?



హిందూ సంప్రదాయంలో ఏకాదశి తిథికి ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ రోజు ఉపవాస జాగారాలతో శ్రీ మహా విష్ణువును పూజించడం వల్ల పాపాలు, రోగాల బాధలు తొలగి సకల శుభాలు చేకూరుతాయని విశ్వాసం. ఒక సంవత్సరంలో వచ్చే 24 ఏకాదశుల్లో ప్రతి ఏకాదశి విశిష్టమైనదే! ఈ సందర్భంగా జ్యేష్ఠ బహుళ ఏకాదశి ఎప్పుడు? ఈ ఏకాదశి వ్రతాన్ని ఆచరించడం వల్ల ఎలాంటి ఫలితాలు కలుగుతాయో ఈ కథనంలో తెలుసుకుందాం.

**యోగిని ఏకాదశి**

తెలుగు పంచాంగం ప్రకారం జ్యేష్ఠ మాసంలో కృష్ణ పక్షంలో వచ్చే ఏకాదశిని 'యోగిని ఏకాదశి' అంటారు. జులై 10, శుక్రవారం యోగిని ఏకాదశి సందర్భంగా ఈ వ్రతాన్ని ఎలా ఆచరించాలి? పూర్వం ఈ వ్రతాన్ని ఎవరు ఆచరించారు? వ్రతఫలం ఎలా ఉంటుంది? అనే విషయాలు ఇప్పుడు చూద్దాం.

**యోగిని ఏకాదశి విశిష్టత**

యోగిని ఏకాదశి నాడు విష్ణుమూర్తిని భక్తి శ్రద్ధలతో పూజించి, ఉపవాసం ఉండడం వల్ల కుష్టు వ్యాధి వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడా తొలగిపోతాయని నమ్ముతారు. ఈ వ్రతాన్ని ఆచరించడం ద్వారా 88,000 మంది బ్రాహ్మణులకు అన్నదానం చేసినంతటి పుణ్యఫలం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. పూర్వం హేమాలి అనే గంధర్వుడు ఈ వ్రతాన్ని ఆచరించి భయంకరమైన కుష్టు వ్యాధి నుంచి ఉపశమనం పొందినట్లు మహాభారతంలో ధర్మరాజుకు శ్రీకృష్ణుడు వివరించినట్లుగా తెలుస్తోంది. మహిమాన్వితమైన ఈ యోగిని ఏకాదశి గురించి మరిన్ని విషయాలు తెలుసుకుందాం.

**హేమాలి వృత్తాంతం**

మహాభారతం ప్రకారం శ్రీకృష్ణుడు ధర్మరాజుకు యోగిని ఏకాదశి ప్రాముఖ్యతను వివరిస్తూ హేమాలి వృత్తాంతం గురించి వివరించిన ఉదంతాన్ని ఇప్పుడు ప్రస్తావించుకుందాం. అలకాపురిని పరిపాలించే కుబేరుడు పరమ శివ భక్తుడు. కుబేరుని శివపూజ కోసం ఆయన సేవకుడు హేమాలి రోజూ మానస సరోవరం నుంచి అరుదైన దేవతా పుష్పాలను తీసుకొస్తూ ఉండేవాడట! ఒకరోజు హేమాలి తన భార్యతో కలిసి విహరిస్తూ కుబేరుని పూజకు పూలు తీసుకుని రావడం మర్చిపోయాడంట! దాంతో కుబేరుడు భగవంతుని పూజ పట్ల హేమాలి నిర్లక్ష్యానికి ఆగ్రహించి భార్యకు దూరమై కుష్టు వ్యాధిగ్రస్థుడుగా పడిఉండమని శపించాడట.

**భూలోకానికి చేరిన హేమాలి**

కుబేరుని శాపంతో కుష్టు వ్యాధి సోకిన హేమాలి భార్యకు దూరమై భూలోకానికి చేరుకుంటాడు. అక్కడ తపస్సు చేసుకుంటున్న మార్కండేయ మహర్షిని చూసి హేమాలి ఆయనతో తన శాపాన్ని గురించి వివరించి పశ్చాత్తాపం చెంది తరుణోపాయం సూచించమని ప్రాధేయపడతాడు. యోగిని ఏకాదశి వ్రత మహిమను తెలిపిన మార్కండేయ మహర్షిహేమాలి ప్రార్థనకు కరుణించిన మార్కండేయ మహర్షి యోగిని ఏకాదశి విశిష్టతను హేమాలికి తెలిపి అతనిచే ఈ వ్రతాన్ని ఆచరింపజేస్తాడు.

**స్వర్గం చేరుకున్న హేమాలి**

మార్కండేయ మహర్షి సూచన మేరకు హేమాలి భక్తిశ్రద్ధలతో యోగిని ఏకాదశి వ్రతాన్ని ఆచరించి శాపవిమోచనం పొంది స్వర్గానికి తిరిగి చేరుకుంటాడు. వనవాస సమయంలో అష్టకష్టాలు పడుతున్న ధర్మరాజుతో శ్రీకృష్ణుడు యోగిని ఏకాదశి వ్రతం గురించి వివరించినట్లు మహాభారతంలో వివరించి ఉంది. ఈ సందర్భంగా అసలు యోగిని ఏకాదశి వ్రతాన్ని ఎలా ఆచరించాలో చూద్దాం.

**యోగిని ఏకాదశి వ్రత విధానం**

యోగిని ఏకాదశి రోజు సూర్యోదయం తోనే నిద్రలేచి స్నానాది కార్యక్రమాలు ముగించుకుని శ్రీమహావిష్ణువును భక్తితో "స్వామి! కేశవా! నీ ప్రసన్నత కోసం నేను ఈ రోజు ఉపవాసం, జాగారం చేస్తాను" అని మనసులో స్మరిస్తూ సంకల్ప దీక్ష స్వీకరించాలి. పూజామందిరంలో ఆవునేతితో దీపారాధన చేయాలి. ఈ రోజు శ్రీమహావిష్ణువును పంచామృతాలతో అభిషేకించి, తులసి దళాలతో, పసుపు రంగు పూలతో పూజించాలి. శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ విధిగా చేయాలి. ఈ రోజు విష్ణుమూర్తికి పాయసం నైవేద్యంగా సమర్పించాలి. అలాగే కొబ్బరికాయ, అరటిపండ్లు కూడా స్వామికి నివేదించాలి. అనంతరం యోగిని ఏకాదశి వ్రతకథను చదువుకోవాలి.

**ఆలయ దర్శనం**

ఇంట్లో పూజ పూర్తయ్యాక సమీపంలోని విష్ణువు ఆలయానికి వెళ్లి శ్రీ మహా విష్ణువుకు తులసిమాల సమర్పించాలి. ఈ రోజు రాత్రంతా శ్రీ మహా విష్ణువు కీర్తనలు, భజనలు పాడుకుంటూ జాగారం చేయాలి.

**తులసి పూజ**

యోగిని ఏకాదశి రోజు సాయంత్రం తులసిని ఓ పీఠంపై పెట్టి నెయ్యి దీపాన్ని వెలిగించి 11 సార్లు ప్రదక్షిణలు చేస్తే కష్టాలు తొలగి సంపద పెరుగుతుందని చెబుతారు.

**ఈ దానాలు శ్రేష్ఠం**

పురాణాల ప్రకారం యోగిని ఏకాదశి రోజున పూజలతో పాటు దానధర్మాలకు విశేష ప్రాధాన్యత ఉంది. పవిత్రమైన ఈ రోజున దానాలు చేసే వారిని శ్రీహరి అనుగ్రహిస్తారు. పద్మపురాణంలో పేర్కొన్న ప్రకారం, ఈ రోజున అన్నదానం, సువర్ణదానం, గోదానం చేయడం వల్ల అనంత పుణ్యం లభిస్తుంది.

**ద్వాదశి పారణ**

ఏకాదశి మరుసటి రోజైన ద్వాదశి రోజు సూర్యోదయం తోనే తలారా స్నానం చేసి శ్రీహరిని యథావిధిగా పూజించి షడ్రసోపేతమైన మహా నైవేద్యం సమర్పించాలి. ఒక సద్బ్రాహ్మణునికి భోజనం పెట్టి దక్షిణ తాంబూలాలు సమర్పించి నమస్కరించుకోవాలి. ఆ భోజనం చేసి ఉపవాసాన్ని విరమించవచ్చు.

**యోగిని ఏకాదశి వ్రత ఫలం**

నియమ నిష్ఠలతో యోగిని ఏకాదశి వ్రతం ఆచరిస్తే జన్మాంతర ఖర్మల వలన సంక్రమించిన దీర్ఘకాలిక రోగాలు నయమవుతాయి. ఈ జన్మలో తెలిసో తెలియకో చేసిన పాపాలు పరిహారం అవుతాయి. యోగిని ఏకాదశి రోజు మరణించిన తర్వాత మోక్షాన్ని పొందుతారని సాక్షాత్తు ఆ శ్రీమన్నారాయణుడే వరం ఇచ్చాడని పురాణాలు చెబుతున్నాయి. రానున్న యోగిని ఏకాదశి రోజు మనం కూడా శ్రీమన్నారాయణుని భక్తి పూజించి సకల శుభాలు పొందుదాం.

జై శ్రీమన్నారాయణ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు

# మటన్ ప్రియులకు అలర్ట్.. మాంసంలోని ఆ భాగాలను తింటే గుండె జబ్బులు తప్పవు.. వైద్యుల షాకింగ్ నివేదిక!




అంతర్జాతీయ వైద్య సంస్థ అయిన క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ నివేదికల ప్రకారం... మటన్‌లోని అన్ని భాగాలలో ఒకే పరిమాణంలో కొవ్వు ఉండదు. మనం కొనుగోలు చేసే భాగాలను బట్టి అందులోని కేలరీలు, సంతృప్త కొవ్వుల శాతం మారుతుంటుంది. చెడు ముక్కలను ఎంచుకోవడం వల్ల అది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను విపరీతంగా పెంచుతుంది. కాబట్టి మటన్ తినేముందు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏ భాగంలో కొవ్వు, కేలరీలు ఎక్కువగా ఉంటాయి? మాంసాహార ప్రియులు ఎక్కువగా ఇష్టపడే మటన్‌లోని రొమ్ము (దీకీమూర్), పక్కటెముకలు (=జవం), మెడ (బీవవ) భాగాలలో కొవ్వు, కేలరీలు అత్యధిక పరిమాణంలో ఉంటాయి. ఈ భాగాలు వండిన తర్వాత తినడానికి చాలా జ్యూసీగా, మృదువుగా, ఎంతో రుచికరంగా ఉన్నప్పటికీ, వీటిలో ఉండే అధిక కొవ్వు పదార్థాలు శరీరంలో ఎల్‌డీఎల్ (గాబా -- చెడు కొలెస్ట్రాల్) స్థాయిలను చాలా వేగంగా పెంచుతాయి. కాబట్టి గుండె జబ్బులు ఉన్నవారు లేదా బరువు తగ్గాలనుకునే వారు ఈ భాగాలకు దూరంగా ఉండటం మంచిది. ఏ భాగాలు ఆరోగ్యకరమైనవి? మీరు తక్కువ కొవ్వు, ఎక్కువ ప్రోటీన్ పొందాలనుకుంటే మటన్ కొనేటప్పుడు సరైన భాగాలను ఎంచుకోవాలి. మేక వీపు భాగం, కాలు లేదా తొడ మాంసంలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. వైద్య పరిభాషలో దీనిని 'లీన్ మీట్' అంటారు. మీరు బరువు నియంత్రణలో ఉంచుకోవాలన్నా లేదా కొలెస్ట్రాల్, గుండె ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతున్నా కూడా ఈ తొడ లేదా కాలు భాగంలోని ముక్కలను ఎంచుకుని తినడం అత్యంత సురక్షితమైన మార్గం. గుండెపోటు ప్రమాదం మటన్‌ను పరిమితికి మించి ఎక్కువగా తినడం వల్ల శరీరానికి తీవ్రమైన హాని కలుగుతుంది. మటన్‌లోని సంతృప్త కొవ్వులు రక్తనాళాల లోపలి పొరలలో (కాశీవత్వం) కొవ్వు గడ్డలుగా పేరుకుపోయేలా చేస్తాయి. దీనివల్ల కాలక్రమేణా రక్త ప్రసరణకు తీవ్ర ఆటంకాలు ఏర్పడి, అధిక రక్తపోటు, గుండెపోటు వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. యూరిక్ యాసిడ్, కీళ్ల నొప్పులు మటన్‌లో 'ప్యూరిన్లు' అనే రసాయన సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో జీర్ణం అయినప్పుడు యూరిక్ యాసిడ్‌గా మారతాయి. రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు మితిమీరితే అది కీళ్ల మధ్యలో స్ఫటికాలుగా మారి తీవ్రమైన కీళ్ల నొప్పులకు (గౌట్ వ్యాధి) కారణమవుతుంది. ఇది మూత్రపిండాలపైన కూడా అదనపు భారాన్ని మోపి కిడ్నీ స్టోన్స్ వంటి సమస్యలను తెచ్చిపెడుతుంది. రోజుకు ఎంత పరిమాణంలో మటన్ తినాలి? ఆరోగ్యంగా ఉండటానికి మటన్ తినే పరిమాణాన్ని అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్య నిపుణుల మార్గదర్శకాల ప్రకారం, ఒక సాధారణ ఆరోగ్యవంతుడైన వ్యక్తి రోజుకు 70 నుండి 100 గ్రాముల కంటే ఎక్కువ మటన్ తీసుకోకూడదు. అలాగే మటన్‌ను వారానికి ఒకటి లేదా గరిష్ఠంగా రెండు సార్లు మాత్రమే ఆహారంలో భాగం చేసుకోవడం శ్రేయస్కరం. ముఖ్యంగా మటన్‌ను ఎక్కువ నూనె వేసి డీప్ ఫ్రై లేదా వేపుడు లాగా వండుకోవడానికి బదులుగా, తక్కువ నూనెతో సాధారణ కర్రీలాగా లేదా సూప్ (వీక్‌శీత =శీబజా) రూపంలో వండుకుని తింటే శరీరానికి పూర్తి పోషకాలు అందుతాయి.

# లగ్జరీ వాహన తయారీ సంస్థ ల్యాండ్ రోవర్ తన 2026 ల్యాండ్ రోవర్ డిఫెండర్‌ను గ్లోబల్ మార్కెట్‌లో విడుదల చేసింది.




ఈ కొత్త మోడల్‌లో అనేక డిజైన్ అప్‌డేట్లు ఉన్నాయి. అంతేకాక, ఇందులో ఇప్పుడు ఫ్లాగ్‌షిప్ మోడల్ స్ఫూర్తితో రూపొందించిన కొత్త 'వెర్జెక్స్' (ఎవలీఖజా) వేరియంట్ వచ్చింది. అదనంగా, విస్తృత శ్రేణి ఫ్యాక్టరీ-ఫిటెడ్ యాక్సెసరీలను అందిస్తున్నారు. ఈ అప్‌డేట్లు పూర్తిగా కొత్తవి కాకపోయినా, ప్రస్తుత మోడల్‌కు మెరుగైన వెర్షన్‌గా ఉంటాయి. ఈ ప్రజాదరణ పొందిన వాహన మరింత ప్రీమియంగా, ప్రత్యేకంగా తీర్చిదిద్దమే వీటి ప్రధాన లక్ష్యం. ల్యాండ్ రోవర్ ప్రవేశపెట్టిన ఈ తాజా అప్‌డేట్‌లో అత్యంత కీలకమైన విశేషం దీని 'డిఫెండర్ వెర్జెక్స్' వేరియంట్. వాహన రంగంలో లగ్జరీ, ప్రీమియం ఫీచర్లపై ప్రత్యేకంగా దృష్టి సారించే కస్టమర్లను టార్గెట్ చేస్తూ ఈ సరికొత్త మోడల్‌ను కంపెనీ ప్రవేశపెట్టింది.దీనితో పాటు, ఆఫ్‌రోడింగ్ ప్రియులను ఎంతగానో ఆకట్టుకున్న తన పవర్‌ఫుల్ ఫ్లాగ్‌షిప్ మోడల్ 'డిఫెండర్ ఆక్టా' (ఐవలవఅవతీ =ఙాజా) ను కూడా కంపెనీ మరింతగా అప్‌డేట్ చేసింది. అంతేకాకుండా, అడ్వెంచర్ ట్రిప్‌లు లేదా లాంగ్ డ్రైవ్ ఇష్టపడే వారి కోసం సరికొత్త అఫీషియల్ యాక్సెసరీస్ బండిల్‌ను పరిచయం చేసింది. డిఫెండర్ పూర్తి లైనప్‌కు సరిపోయేలా వీటిని ప్రత్యేకంగా రూపొందించారు.కొత్త డిఫెండర్ వెర్జెక్స్ వేరియంట్: ఈ కొత్త 'డిఫెండర్ వెర్జెక్స్'ను మరింత అగ్రెసివ్ డిజైన్‌తో రూపొందించారు. ఇందులో షాడో అట్లాస్ మ్యాట్ ఫినిష్‌తో కూడిన కొత్త ఫ్రంట్, రియర్ బంపర్లు, పెద్ద సైజ్ గ్రిల్ ఉన్నాయి. వీటితో పాటు అప్‌డేటెడ్ ఫాగ్ ల్యాంప్స్, బాడీ కలర్ లోయర్ క్లాడింగ్‌ను కూడా చేర్చారు. ఇవన్నీ ఈ ఎస్‌యూవీకి రోడ్డుపై మరింత పవర్‌ఫుల్ లుక్‌ను అందిస్తాయి.ఇక స్టైలింగ్ గురించి మాట్లాడుకుంటే, ఈ వాహనంలో గ్లోస్ బ్లాక్ రూఫ్ స్పాయిలర్, కాంట్రాస్టింగ్ ఎల్లో బ్రేక్ కాలిపర్‌లు, ఎల్లో రికవరీ ఐస్, సరికొత్త డిజైన్ చేసిన అలాయ్ వీల్స్ అందించారు. అదనంగా, కొనుగోలుదారులు కొత్త 'ఎక్స్‌టెండెడ్ ఎక్స్‌టీరియర్ ప్యాక్'ను కూడా ఎంచుకోవచ్చు. ఇది డిఫెండర్ ఆ-డైనమిక్, ఎ8 లోని కొన్ని సెలెక్టెడ్ వేరియంట్లలో అనేక 'వెర్జెక్స్' స్టైలింగ్ ఎలిమెంట్స్‌ను అందిస్తుంది. లైనప్‌లోకి 6-సీటర్ డిఫెండర్ 110: మరో కీలక అప్‌డేట్ ఏంటంటే, ల్యాండ్ రోవర్ డిఫెండర్ 110 శ్రేణిలో కొత్త 6-సీట్ల కాన్ఫిగరేషన్‌ను ప్రవేశపెట్టింది. దీనివల్ల ఈ వాహన ఇకపై 2o2o2 సీటింగ్ లేఅవుట్‌తో లభించనుంది. ఇందులో భాగంగా రెండవ వరుసలో విడివిడిగా ప్రత్యేకమైన కెప్టెన్ సీట్లను (ఙుజఖ్బఆఅ వాళ్ఘం) ఏర్పాటు చేశారు.ఈ కొత్త సీట్లలో మెరుగైన సపోర్ట్ (బోల్స్టరింగ్), ఆర్మ్‌రెస్ట్లు, మ్యాన్యువల్ రిక్లైన్ ఫీచర్లను అందించారు. దీంతో ప్రయాణికులు మూడవ వరుసలోకి సులభంగా వెళ్లే వీలుంటుంది. ఈ సరికొత్త సీటింగ్ అరేంజ్‌మెంట్ వల్ల రెండవ వరుస సీట్ల మధ్య అదనపు స్టోరేజ్ స్పేస్ లభిస్తుంది. ఫలితంగా డిఫెండర్ వాహనం ఫ్యామిలీతో ప్రయాణించే వారికి మరింత సౌకర్యవంతంగా మారింది. సరికొత్త కలర్ ఆప్షన్లు, యాక్సెసరీలు: 2026 డిఫెండర్ శ్రేణిలో కంపెనీ సరికొత్త 'సర్గస్సో బ్లూ' (ఖాతీఘ్రంంఙ దీశ్రబవ) ఎక్స్‌టీరియర్ పెయింట్ ఆప్షన్‌ను జోడించింది. అదే సమయంలో డిఫెండర్ ఆక్టా (ఐవలవఅవతీ =ఙాజా) వేరియంట్‌లో 'టెక్చర్డ్ (గ్రాఫైట్) (ఐవశబీఐవ +ఖీఘఙ్రుషఫ్ఱవ) ఫినిష్‌తో కూడిన సరికొత్త పెయింట్ స్కీమ్‌ను పరిచయం చేసింది. ఇవే కాకుండా ల్యాండ్ రోవర్ సంస్థ ఫ్యాక్టరీ-ఫిటెడ్ యాక్సెసరీల జాబితాను కూడా మరింత పెంచింది. అడ్వెంచర్ ట్రిప్‌లు లేదా సుదీర్ఘ ప్రయాణాల కోసం ఇందులో ప్రత్యేక ఎక్విప్‌మెంట్‌ను చేర్చారు. జ్ సొల్యూషన్స్, సైడ్-మౌంటెడ్ గేర్ క్యారియర్, ఇంటిగ్రేటెడ్ ఎయిర్ కంప్రెసర్ కంపాటిబిలిటీ, ఎక్స్‌టీరియర్ స్టైలింగ్ కోసం అదనపు ప్యాకేజీలు ఉన్నాయి. వాహనం అప్‌డేటెడ్ డిజైన్‌కు అనుగుణంగా అనేక యాక్సెసరీలను ఇప్పుడు డార్క్ ఫినిష్ (ఘుతీఏవతీ బీఅఱఅంటట్రలో కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు.ల్యాండ్ రోవర్ డిఫెండర్ పవర్‌ట్రెయిన్: ల్యాండ్ రోవర్ డిఫెండర్ పవర్‌ట్రెయిన్ విషయానికొస్తే, 2026 అప్‌డేట్‌లో భాగంగా ఈ వాహనంలో డిజైన్, వినియోగ సౌలభ్యం, వ్యక్తిగతీకరణకు సంబంధించిన మార్పులు మాత్రమే చేశారు. అయితే ఇప్పుడు సరికొత్త కఠినమైన ఉద్గార నిబంధనలకు అనుగుణంగా దీని ఇంజిన్‌లో కొన్ని చిన్నపాటి మార్పులు చేశారు. ఈ అప్‌డేట్‌తో దీని 'ఆక్టా' (వాఘు) వేరియంట్ ఇంజిన్ పవర్ అవుట్‌పుట్ 626 ఎచ్చుపి నుంచి 533 ఎచ్చుపికి తగ్గింది. అదనంగా, డిఫెండర్ లైనప్‌లోకి సరికొత్త ఫ౩80 3.0-లీటర్ మైల్డ్-హైబ్రిడ్ పెట్రోల్ ఇంజిన్‌ను కూడా చేర్చారు. ఇది గరిష్ఠంగా 375 ఎచ్చుపి పవర్‌ను ఉత్పత్తి చేస్తుంది.

# "మైక్రో హ్యాబిట్స్" ట్రై చేస్తారా? - ఆరోగ్యకరమైన జీవనశైలికి హెల్ప్ అవుతాయట!



మనం ఒకే రోజులో కొండను తవ్వలేం కానీ, రోజూ ఒక చిన్న రాయిని తీసి పక్కన పడేయవచ్చు కదా. మైక్రో హ్యాబిట్స్ కూడా సరిగ్గా ఇదే చేస్తాయి. దీనివల్ల వచ్చే ఫలితాలు కూడా అలాగే ఉంటాయట. ఈ చిన్న అలవాట్లే భవిష్యత్తులో పెద్ద లక్ష్యాలను సాధించడానికి తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి, దీర్ఘకాలిక లక్ష్య సాధనకు ఇవి ప్రేరణగా నిలుస్తాయట. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

ఉదయం నిద్రలేవగానే బెడ్ సర్దుకోవడం : చాలామంది దీనిని ఒక చిన్న పనిగా భావిస్తారు. కానీ, ఇది మెదడుపై గొప్ప ప్రభావాన్ని చూపిస్తుందంటున్నారు నిపుణులు. నిద్ర లేచిన వెంటనే బెడ్‌ను నీట్‌గా సర్దడం వల్ల, రోజు ప్రారంభంలోనే ఒక పనిని విజయవంతంగా పూర్తి చేశామనే భావన కలుగుతుందని చెబుతున్నారు. ఇది మెదడుకు ఒక పాజిటివ్ సిగ్నల్‌ను పంపి, రోజంతా మిగిలిన పనులను కూడా క్రమశిక్షణతో పూర్తి చేయడానికి ఉత్సాహాన్ని ఇస్తుందని పేర్కొంటున్నారు.

కళ్ల కింద డార్క్ సర్కిల్స్? వచ్చాయా? - ఈ టిప్స్ పాటిస్తే బెటర్ అంటున్న ఎక్స్‌పర్ట్స్!?

వ్యాయామం : పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా ఎవరికైనా ఆరోగ్యం ఎంతో అవసరం. కొందరైతే గంట వ్యాయామం చేయాలని తీర్మానించుకుంటారు. కానీ, రెండు రోజులు చేసి మూడో రోజు ఆపేస్తారు. ఇలాంటప్పుడు తక్కువ సమయంలో 10 నిమిషాల పాటు నడవడం అలవాటు చేసుకోవాలంటున్నారు నిపుణులు. ఆ తర్వాత మెల్లగా సమయాన్ని పెంచుకుంటూ వెళ్లొచ్చని సూచిస్తున్నారు.

మంచినీళ్లు : మనలో చాలా మంది మంచినీళ్లు దాహం వేస్తేనే తాగడాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. కాస్త ఆకలిగా అనిపించగానే ఏదైనా తినాలని అనుకుంటారు. కానీ, నీళ్లు తాగాలని మాత్రం ఆలోచించరు. అలాగే, కాఫీ/టీ, కూల్‌డ్రింకులు తాగాలనిపించినప్పుడు నీళ్లు తాగుతుండాలని నిపుణులు సూచిస్తున్నారు. దీంతో మిగతా పానీయాలను నియంత్రించడంతో పాటు సరిపడినన్ని నీళ్లు తీసుకోవచ్చని సలహా ఇస్తున్నారు. అలాగే ఏకాగ్రత కుదరనప్పుడు, అలసటగా, చిరాగ్గా అనిపించినప్పుడు కాసిన్ని నీళ్లు తాగితే మంచిదని పేర్కొంటున్నారు. ఎక్కువసేపు కూర్చుని పనిచేసేటప్పుడు : ఆఫీస్ పనిలో లేదా చదువులో పడి నీళ్లు తాగితే మంచిదని పేర్కొంటున్నారు.

గంటల తరబడి ఒకే చోట కూర్చోవడం వల్ల వెన్నునొప్పి, మెడనొప్పి, బద్ధకం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే గంటకు ఒకసారి కాసేపు నడవడం మంచిదని సూచిస్తున్నారు. లేకుంటే చేతులను పైకి చాచడం, మెడను తిప్పడం లేదా కాస్త ముందుకు వంగడం వంటి సాధారణ స్ట్రెచింగ్ చేయాలని సలహా ఇస్తున్నారు. ఇది శరీరంలో రక్తప్రసరణను పెంచి, అలసటను దూరం చేస్తుందంటున్నారు. ఏకాగ్రత కూడా పెరుగుతుందని తెలియజేస్తున్నారు.రాత్రి పడుకునే ముందు : చాలామంది ఉదయం లేవగానే ఈ రోజు ఏం చేయాలని ఆలోచిస్తూ సమయాన్ని వృథా చేస్తుంటారు. అందుకే, పడుకునే ముందు ఒక డైరీ లేదా పేపర్ తీసుకుని, రేపు ఏం చేయాలో లేదా పూర్తి చేయాల్సిన పనుల గురించి రాయాలంటున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల మెదడులోని ఒత్తిడి తగ్గి, రాత్రి ప్రశాంతంగా నిద్ర పడుతుందని చెబుతున్నారు. మరుసటి రోజు ఉదయం ఏం చేయాలనే స్పష్టత ఉంటుందని సూచిస్తున్నారు.



# టీమిండియాపై బీసీసీఐ సీరియస్..

ఇంగ్లండ్ పర్యటనలో వరుసగా మూడు టీ20 మ్యాచ్‌ల్లో ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో భారత క్రికెట్ జట్టు కోచింగ్ స్టాఫ్‌పై వేటు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. టీ20 సిరీస్‌లో జట్టు కనబరిచిన నిరాశాజనక ప్రదర్శనపై బీసీసీఐ కోచింగ్ స్టాఫ్, ఆటగాళ్ల ప్రదర్శనను నిశితంగా సమీక్షించనుంది. నిజానికి ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కాంట్రాక్ట్ 2027 వరకు ఉన్నప్పటికీ, జట్టు ఇటీవలి పేలవమైన ఆటతీరుతో ఆయన పదవికే ముప్పు పొంచి ఉందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో టీమిండియా బ్యాక్-టు-బ్యాక్ రెండు టీ20 సిరీస్‌లను కోల్పోయింది. మొదట ఐర్లాండ్ చేతిలో 2-0తో వైట్‌వాష్ అయిన భారత జట్టు, ఇప్పుడు ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోనూ 3-0తో వెనుకబడి సిరీస్‌ను చేజార్చుకుంది. భారత్-ఇంగ్లండ్ మధ్య ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లు జరగ్గా.. అందులో తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయిన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్ పర్యటనలో మేనేజ్‌మెంట్ తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాల వల్లే బీసీసీఐ ఈ సమీక్షకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్‌ను జట్టు నుండి తప్పించడంపై మేనేజ్‌మెంట్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో జరిగిన మొదటి టీ20 తర్వాత శాంసన్‌ను పక్కన పెట్టారు. అతని స్థానంలో వైభవ్ సూర్యవంశీని ఓపెనర్‌గా బరిలోకి దించినప్పటికీ, అతడు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. మరోవైపు ఇషాన్ కిషన్, తిలక్ వర్మల ఫామ్ కూడా టీమిండియాకు పెద్ద తలనొప్పిగా మారింది. ఐర్లాండ్ సిరీస్‌తో కలుపుకొని ఈ మొత్తం పర్యటనలో తిలక్ వర్మ బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమయ్యాడు. అయితే, వరుసగా ఫెయిల్ అవుతున్నప్పటికీ కేవలం వైస్ కెప్టెన్ (ఉప-కెప్టెన్) అనే ఒకే ఒక్క కారణంతోనే తిలక్ వర్మను జట్టు నుండి తప్పించడం లేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇక ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేయర్‌గా ఉన్న ఇషాన్ కిషన్ సైతం ఇంగ్లండ్‌లోని పిచ్‌ల స్వింగ్, బౌన్స్‌ను తట్టుకోలేక పరుగులు చేయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాడు.

# ఆఖరి టీ20కి భారత జట్టులో భారీ మార్పులు

## రీఎంట్రీ ఇవ్వనున్న సంజూ శాంసన్



ఇంగ్లండ్ పర్యటనలో వరుస పరాజయాలతో సిరీస్ కోల్పోయిన టీమిండియా నామమాత్రపు ఆఖరి టీ20కి సిద్ధమైంది. శనివారం సౌతాంప్టన్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని టీమిండియా బరిలోకి దిగుతోంది. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా గెలిచి పరువు కాపాడుకోవాలని టీమిండియా భావిస్తోంది. మరోవైపు ఈ మ్యాచ్ కూడా గెలిచి అంతర్జాతీయ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్‌ను వెనక్కినెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఇంగ్లండ్ ఉంది. నాలుగో టీ20 విజయానంతరం ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ ఇదే విషయాన్ని తెలియజేశాడు. టీ20ల్లో అగ్రస్థానాన్ని అందుకోవడమే తమ లక్ష్యమని చెప్పాడు. దాంతో ఈ మ్యాచ్ హోరాహోరీగా సాగే అవకాశం ఉంది. పేలవ బ్యాటింగ్, చెత్త బౌలింగ్‌తో వరుస పరాజయాలను మూటగట్టుకున్న టీమిండియా.. ఆఖరి మ్యాచ్‌లో భారీ మార్పులు చేసే అవకాశం ఉంది. సంజూ శాంసన్ స్థానంలో వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడి తీవ్రంగా నిరాశపర్చిన వైభవ్‌ను పక్కనపెట్టవచ్చు. లేదంటే అతన్ని కొనసాగించి ఇషాన్ కిషన్‌పై వేటు వేసి సంజూ శాంసన్‌ను ఫస్ట్ డౌన్‌లో ఆడించవచ్చు. ఏది ఏమైనా సంజూ శాంసన్ రీఎంట్రీ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. అవసరమైతే అభిషేక్ శర్మకే రెస్ట్ ఇవ్వవచ్చు. ఇషాన్ కిషన్ కూడా ఐర్లాండ్‌తో పాటు ఇంగ్లండ్‌తో సిరీస్‌లో తీవ్రంగా నిరాశపర్చాడు. ఐర్లాండ్‌తో రెండు టీ20ల్లో 1, 12 పరుగులు చేసిన ఇషాన్.. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో వరుసగా 0, 49, 13, 4 పరుగులు చేసి తీవ్రంగా నిరాశపర్చాడు. రెండో టీ20లో 49 పరుగులు చేసినా స్లోగా బ్యాటింగ్ చేసి విమర్శలపాలయ్యాడు. శివమ్ దూబే కూడా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. అతన్ని తప్పించాలనుకుంటే యువ ఆల్‌రౌండన్ సూర్యాన్ష్ షెడ్జే తుది జట్టులోకి వస్తాడు. వైస్ కెప్టెన్ తిలక్ వర్మ కూడా దారుణంగా విఫలమయ్యాడు. టాపార్డర్‌ను కొనసాగించాలనుకుంటే సంజూ శాంసన్ కోసం తిలక్‌పై వేటు వేయవచ్చు. లేదంటే శివమ్ దూబేను కొనసాగించి సూర్యాన్ష్ కోసం తిలక్‌ను తప్పించవచ్చు. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో తిలక్ వర్మ వరుసగా 13, 24, 3, 11 పరుగులే చేశాడు. ఇప్పటికే అతనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్షర్ పటేల్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా కొనసాగనుండగా.. వరుణ్ చక్రవర్తి గాయం నుంచి కోలుకుంటే బరిలోకి దిగుతాడు. లేదంటే వాషింగ్టన్ సుందర్ జట్టులో కొనసాగుతాడు. పేస్ బౌలర్లుగా ప్రిన్స్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ బరిలోకి దిగనున్నారు. హర్షిత్ రాణా కోలుకుంటే ప్రసిధ్ కృష్ణపై వేటు పడనుంది. ఇంగ్లండ్‌తో ఆఖరి టీ20కి భారత తుది జట్టు(అంచనా)వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, సంజూ శాంసన్/ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, శివమ్ దూబే, తిలక్ వర్మ/సూర్యాన్ష్ షెడ్జే, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్/వరుణ్ చక్రవర్తీ, హర్షిత్ రాణా/ప్రసిధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్.

# వైభవ్ సూర్యవంశీకి చాలా అద్భుతమైన భవిష్యత్తు ఉంది

## • సూర్యవంశీ వైఫల్యంపై ధోనీ సంచలన వ్యాఖ్యలు



భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ, ప్రస్తుత సంచలన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ ఇద్దరూ బీహార్ రాష్ట్రానికి చెందినవారే. ఒకరు ప్రపంచ క్రికెట్‌ను శాసిస్తే, మరొకరు 15 ఏళ్ల ప్రాయంలోనే ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో వైభవ్ వరుస వైఫల్యాలతో సతమతమవుతున్న వేళ, అతని ఆటతీరుపై ధోనీ తొలిసారి స్పందించారు.రాజస్థాన్ రాయల్స్ జట్టు తరపున ఐపీఎల్‌లో మెరుపులు మెరిపించిన 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ఇంగ్లాండ్ పర్యటన పెద్దగా కలిసిరావడం లేదు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ అరంగేట్రం చేసిన వైభవ్, ఇక్కడి పిచ్‌లపై పరుగులు సాధించడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో కేవలం 14 సగటుతో 42 పరుగులు మాత్రమే చేయగలిగాడు. శ్రీలంకలో జరిగిన త్రైపాక్షిక సిరీస్‌లో 200 పైగా స్ట్రైక్ రేట్‌తో, కేవలం 29 బంతుల్లో 94 పరుగులు చేసి రికార్డులు సృష్టించిన ఈ యువ ఆటగాడి ఫామ్ ఒక్కసారిగా పడిపోవడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది.క్రికెట్ ప్రపంచంలో వైభవ్ ప్రదర్శనపై చర్చ జరుగుతున్న వేళ, ధోనీ పుట్టినరోజు సందర్భంగా క్రీడా జర్నలిస్ట్ విమల్ కుమార్ ఆయనను కలిశారు. ఒకే రాష్ట్రానికి చెందిన వైభవ్‌ను ఎప్పుడైనా కలిశారా అని ప్రశ్నించగా ధోనీ ఆసక్తికర సమాధానం ఇచ్చారు. తామిద్దరం అధికారికంగా ఎప్పుడూ కలుసుకోలేదని, కానీ ఒకసారి అనుకోకుండా ఒకరినొకరు దాటుకుంటూ వెళ్లామని, మాట్లాడుకునే అవకాశం రాలేదని ధోనీ స్పష్టం చేశారు. అయితే వైభవ్ ఆటపై స్పందిస్తూ.. "వైభవ్ సూర్యవంశీకి చాలా అద్భుతమైన భవిష్యత్తు ఉంది. ప్రపంచమంతా అతని ఆటను గమనిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో రాణించగల అద్భుతమైన నైపుణ్యం ఆ కుర్రాడిలో ఉంది" అంటూ ధోనీ కొనియాడారు. వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడుతున్న యువ ఆటగాడికి ధోనీ ఇచ్చిన ఈ మద్దతు పెద్ద ఊరటనిస్తుందనడంలో సందేహం లేదు.భారతదేశంలోని ఫ్లాట్ పిచ్‌లపై అలవోకగా సిక్సర్లు బాదిన వైభవ్‌కు ఇంగ్లాండ్ పిచ్‌లపై ఉన్న అదనపు బౌన్స్ పెద్ద శాపంగా మారింది. ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ల వేగాన్ని, పిచ్ నుంచి ఊహించని విధంగా వస్తున్న బౌన్స్‌ను ఎదుర్కోవడంలో వైభవ్ పొరపాట్లు చేస్తున్నాడు. షార్ట్ పిచ్ బంతులను సరిగ్గా అంచనా వేయలేక చెత్త షాట్లకు యత్నిస్తూ వికెట్ పారేసుకుంటున్నాడు. అయితే ఈ ఇబ్బంది కేవలం వైభవ్‌కు మాత్రమే కాదు, భారత సీనియర్ బ్యాటర్లను సైతం ఇంగ్లాండ్ బౌలర్లు ముప్పుతిప్పలు పెడుతున్నారు. వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ సైతం ఇంగ్లాండ్, ఐర్లాండ్ పర్యటనల్లో ఘోరంగా విఫలమయ్యాడు.ఈ సిరీస్‌లో శ్రేయాస్ అయ్యర్ మాత్రమే నాలుగు మ్యాచ్‌ల్లో 190 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. అభిషేక్ శర్మ వేగంగా ఆడుతున్నప్పటికీ పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడలేకపోతున్నాడు. ఇషాన్ కిషన్ 4 మ్యాచ్‌ల్లో కేవలం 16.5 సగటుతో 66 పరుగులు మాత్రమే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. ఇప్పటికే భారత జట్టు సిరీస్‌ను కోల్పోయినప్పటికీ, జులై 11న సౌతాంప్టన్ వేదికగా జరిగే చివరి మ్యాచ్‌లో టీమ్ మేనేజ్‌మెంట్ వైభవ్‌కు మరో అవకాశం ఇవ్వాలని భావిస్తోంది.

# బిగ్‌బాష్ లీగ్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న చెన్నై నగరం



ఈ ఏడాది డిసెంబర్‌లో ప్రారంభం కానున్న బిగ్ బాష్ లీగ్ (2026-27 సీజన్) ప్రారంభ మ్యాచ్‌కు భారతదేశంలోని చెన్నై నగరం ఆతిథ్యం ఇవ్వనుంది. తద్వారా భారత్‌లో ఒక మ్యాచ్‌ను నిర్వహించబోతున్న తొలి విదేశీ క్రికెట్ లీగ్‌గా బిగ్ బాష్ లీగ్ రికార్డు నెలకొల్పనుంది. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో శుక్రవారం ఈ చరిత్రాత్మక ప్రకటనను అధికారికంగా వెల్లడించారు. డిసెంబర్ 12న చెన్నైలోని ఐకానిక్ 'ఎమ్ఏ చిదంబరం స్టేడియం' (చేపాక్) లో జరిగే ఈ ఓపెనింగ్ మ్యాచ్‌లో మెల్బోర్న్ రెనెగేడ్స్, పెర్త్ స్కార్చర్స్ జట్లు తలపడనున్నాయి. డిసెంబర్ నెలలో భారతదేశం అంతటా జరగనున్న వారం రోజుల పాటు సాగే ఆస్ట్రేలియా సాంస్కృతిక, వ్యాపార, క్రీడా ఉత్సవం 'జీ డే నమస్తే'లో ఈ బిగ్ బాష్ లీగ్ మ్యాచ్ ఒక ప్రధాన ఆకర్షణగా నిలవనుందని ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య క్రీడలు, సాంకేతికత, పెట్టుబడులను పెంపొందించేందుకు కుదిరిన 'సహకార రోడ్‌మ్యాప్' లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. "భారతదేశం అంతటా, ముఖ్యంగా చెన్నైలో అద్భుతమైన క్రికెట్ ప్రేమికులు ఉన్నారు. చేపాక్ స్టేడియంలో మ్యాచ్‌కు భారీ సంఖ్యలో ప్రేక్షకులు వస్తారని మేము ఆశిస్తున్నాము" అని బిగ్ బాష్ లీగ్ ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ అలిస్టర్ డోబ్సన్ సంతోషం వ్యక్తం చేశారు.

# ఫ్రాన్స్ సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు

## • 2-0 గోల్స్ తేడాతో మొరాకోను మట్టికరిపించిన ఫ్రాన్స్



ఫిఫా వరల్డ్ కప్-2026 సీజన్‌లో ఫ్రాన్స్ జోరు ఏమాత్రం తగ్గడం లేదు. ఫ్రాన్స్ జట్టు మరోసారి తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. ఉత్కంఠభరితంగా సాగిన నాకౌట్ పోరులో2-0 గోల్స్ తేడాతో మొరాకోను మట్టికరిపించింది. ఈ గెలుపుతో సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఫ్రాన్స్ స్టార్ స్ట్రైకర్ కిలియన్ ఎంబాపె అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించాడు. ఈ ఘన విజయంతో ప్రపంచకప్ చరిత్రలో వరుసగా మూడోసారి (2018, 2022, 2026) సెమీఫైనల్‌కు చేరిన జట్టుగా ఫ్రాన్స్ సరికొత్త రికార్డు సృష్టించింది. మ్యాచ్ ఆరంభం నుంచే ఫ్రాన్స్ మైదానంలో దూకుడును ప్రదర్శించింది. బంతిని ఎక్కువసేపు తమ ఆధీనంలో ఉంచుకుంటూ ఆటపై పట్టు సాధించింది. ఈ క్రమంలో గోల్ చేయడానికి 30వ నిమిషంలో ఫ్రాన్స్ ఆశించిన అవకాశం లభించింది. స్టార్ ప్లేయర్ ఎంబాపె మొరాకో డిఫెన్స్‌ను దాటుకుంటూ బాక్స్ లోపలికి దూసుకెళ్లగా, మొరాకో డిఫెండర్ నౌసైర్ మజ్రావోయి అతడిని కిందపడేశాడు. దీనితో రెఫరీ ఫ్రాన్స్‌కు పెనాల్టీని ప్రకటించారు. ఎంబాపె షాట్ కొట్టగా, మొరాకో గోల్‌కీపర్ యాసిన్ బోనో అద్భుతమైన డైవ్‌తో ఎంబాపె కొట్టిన బంతిని చాలా సులువుగా పట్టుకుని ఫ్రాన్స్ సంబరాలను అడ్డుకున్నాడు. ఫస్టాఫ్ ముగిసే సమయానికి ఇరు జట్ల స్కోరు 0-0తో సమంగా నిలిచాయి. సెకండాఫ్‌లో మొరాకో జట్టు వ్యూహాత్మకంగా పుంజుకోవడానికి ప్రయత్నించింది. కానీ, ఫ్రాన్స్ ఆ జట్టును నిలువరించింది. మ్యాచ్ 60వ నిమిషంలో ఫ్రాన్స్ స్టార్ ఆటగాడు ఎంబాపె, బాక్స్ పైభాగం నుంచి బంతిని నెట్ ఫార్ కార్నర్‌లోకి పంపాడు. గోల్‌కీపర్ బోనో ఎంత ప్రయత్నించినా ఆ బంతిని ఆపలేకపోయాడు. ఈ అద్భుతమైన గోల్‌తో ఫ్రాన్స్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మొదటి గోల్ వచ్చిన ఉత్సాహంలో ఫ్రాన్స్ మరింత వేగంగా కదిలింది. మొరాకో జట్టు కోలుకునే లోపే ఉస్మాన్ డెంబెలే మ్యాచ్ మైలురాయిని మార్చేశాడు. దూయే అందించిన పాస్‌ను అందుకున్న డెంబెలే బంతిని నెట్ బాట పట్టించాడు. దీంతో ఫ్రాన్స్ ఆధిక్యం 2-0కు చేరింది. రెండు గోల్స్ వెనుకబడిన మొరాకో మ్యాచ్‌లోకి తిరిగి రావడానికి తమ స్టార్ ఆటగాళ్లు సోఫియాన్ రహిమి, సోఫియాన్ అమ్రబాత్, జకారియా ఎల్ ఊహాదీలను సబ్‌స్టిట్యూట్‌లుగా రంగంలోకి దించింది. కానీ, ఫలితం లేకుండా పోయింది. మ్యాచ్ చివరి పది నిమిషాల్లో మొరాకో గోల్ కోసం సర్వశక్తులూ ఒడ్డింది. చివరి నిమిషాల్లో ఫ్రాన్స్ తరపున సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన మాతెటా,బార్కోలా జోడి మూడో గోల్ కోసం గట్టి ప్రయత్నం చేసింది. కానీ, అది సాధ్యం కాలేదు. దీంతో 2-0తో ఫ్రాన్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో చేసిన గోల్‌తో కెప్టెన్ కిలియన్ ఎంబాపె అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో పలు మైలురాళ్లను అందుకున్నాడు. ఫ్రాన్స్ ఫుట్‌బాల్ చరిత్రలోనే అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో నేరుగా 100 గోల్స్‌లో భాగస్వామ్యాన్ని పంచుకున్న మొదటి ఆటగాడిగా ఎంబాపె నిలిచాడు. ఇంటర్నేషనల్ కెరీర్‌లో ఫ్రాన్స్ తరఫున అతను ఇప్పటివరకు వ్యక్తిగతంగా 64 గోల్స్ చేయడమే చేశాడు. అలాగే, 36 గోల్స్ అసిస్ట్‌లు అందించాడు. దీంతో 100 గోల్స్ మైలురాయిని అందుకున్నాడు. 2018, 2022, 2026 ఎడిషన్లన్నింటిలో కలిపి ఎంబాపె ప్రపంచకప్‌లో తన మొత్తం గోల్స్ సంఖ్యను 20కి పెంచుకున్నాడు. వరల్డ్ కప్‌లో అత్యధిక గోల్స్ చేసిన లియోనెల్ మెస్సీ (21 గోల్స్) ఆల్-టైమ్ రికార్డుకు ఎంబాపె కేవలం ఒక్క గోల్ దూరంలో ఉన్నాడు.

# స్మృతి మంధాన 'ట్రిపుల్ సెంచరీ'!



టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో 300 మ్యాచ్‌ల మైలురాయి అందుకున్న అతి పిన్న వయస్కురాలిగా నిలిచింది. ప్రతిష్టాత్మక లార్డ్స్ మైదానం వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్ ద్వారా 29 ఏళ్ల స్మృతి మంధాన ఈ ఫీట్ సాధించింది. ఓవరాల్‌గా ఈ ఘనతను అందుకున్న 12వ మహిళా క్రికెటర్‌గా గుర్తింపు పొందింది.ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు ఈ రికార్డ్ గురించి మాట్లాడుతూ.. స్మృతి మంధాన సంతోషం వ్యక్తం చేసింది. గత రాత్రే తనకు ఈ రికార్డ్ గురించి తెలిసిందని వెల్లడించింది. లార్డ్స్ వేదికగా 2017 మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఆడిన విషయాన్ని, ఆ కఠిన టోర్నీ తర్వాత తన భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితిని గుర్తు చేసుకుంది.'గత రాత్రే నేను 300వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడబోతున్నాననే విషయం తెలిసింది. ఓ ప్లేయర్‌గా ప్రతీ ఫార్మాట్‌లో ఎన్ని మ్యాచ్‌లు ఆడామనే విషయాన్ని లెక్కించుకోలేం. లార్డ్స్ వేదికగా ఆడిన 2017 ప్రపంచకప్ ఫైనల్ నాకు ఇంకా గుర్తుంది. ఆ ప్రపంచకప్‌లో నేను సరిగ్గా ఆడలేదు. నాకు మళ్లీ టీమిండియా తరఫున ఆడే అవకాశం లభిస్తుందా? అని అప్పుడు అనిపించింది. అలాంటి పరిస్థితుల నుంచి పుంజుకొని ఇప్పుడు లార్డ్స్ మైదానంలో 300వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడటం కంటే గొప్ప విషయం మరొకటి లేదు.లార్డ్స్ వేదికగానే టీ20 ప్రపంచకప్ సెమీస్ చేరే అవకాశం మాకులభించింది. కానీ ఆ అవకాశాన్ని మేం సద్వినియోగం చేసుకోలేకపోయాం. కానీ ఇది క్రికెట్. ముందుకు సాగాల్సిందే.

# కొత్త కథనంతో వచ్చిన లెనిన్

## అఖిల్ నటనా తీరు అద్భుతం




టైటిల్ ప్రకటించిన నాటి నుంచీ అఖిల్ 'లెనిన్' సినిమాపై అంచనాలు మొదలయ్యాయి. అఖిల్ రగ్గడ్ గెటప్, కథా నేపథ్యం, ప్రచార చిత్రాలు, విడుదలైన పాటలు.. ఇవన్నీ సినిమాపై ఆసక్తిని పెంచాయి. అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మాతలు కావడంతో కచ్చితంగా సినిమా బావుంటుందని ఆడియన్స్ ఫిక్సయిపోయారు. అఖిల్ కెరీర్‌లో 'లెనిన్'కి వచ్చినంత హైప్ మరే సినిమాకూ రాలేదన్నది నిజం. ఎట్టకేలకు ఈ శుక్రవారం 'లెనిన్'గా అఖిల్ థియేటర్లలోకి అడుగపెట్టాడు. ఇది రాయలసీమలోని రామాపురం అనే గ్రామం పగలకు, ప్రతీకారాలకు దూరంగా ఉంటుంది. రక్తం ఆ నేలను అప్పటివరకూ తాకలేదు. ఆ ఊరిలో సంప్రదాయ జాతర జరుగుతుండగా, ఓ పదేళ్ల పిల్లాడు ఆ ప్రాంతంలోకి అడుపెట్టాడు. అ పిల్లాడి పేరు 'లెనిన్'. అమ్మానాన్న లేని అనాథ అయిన లెనిన్‌ని ఆ ఊరి పెద్దావిడ(ఈశ్వరీరావు) అక్కున చేర్చుకుంది. ఆమె కొడుకైన వసంత్(ప్రమోద్ పంజు)తో లెనిన్‌కి బలమైన స్నేహబంధం ఏర్పడింది. వసంత్‌తో పాటు లెనిన్ కూడా ఆ ఇంట్లోనే పెరిగి పెద్దయ్యాడు.. కట్ చేస్తే.. కొన్నేళ్ల తర్వాత లెనిన్ జైలు నుంచి విడుదలయ్యాడు. ఆ ఊరిలోకి అడుగుపెట్టి ఆ ఊరి జనాలైన వందమందిని నరికి చంపాడు. చివరకు తన ప్రాణస్నేహితుడైన వసంత్‌ని కూడా అతి దారుణంగా పొడిచి చంపాడు. అసలు లెనిన్ జైలుకి ఎందుకెళ్లాడు? రక్తం రుచే తెలియని ఆ నేలపై రక్తపాతం ఎందుకు సృష్టించాడు? ప్రాణ స్నేహితుడైన వసంత్ ప్రాణాన్ని ఎందుకు బలి తీసుకున్నాడు? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.పరువు, ప్రేమ, స్నేహం, నమ్మకద్రోహం నేపథ్యంలో సాగే కథ ఇది. కథకుడు, దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరి ఈ కథను నడిపించిన తీరు బావుంది. ఇదొక విభిన్నమైన స్క్రీన్‌ప్లే. ప్రథమార్ధం ఇదేదో పరువు కోసం ప్రాణాలు తీసే వ్యక్తుల చుట్టూ తిరిగే కథగానే అంతా భావిస్తారు. కానీ సెకండాఫ్‌లో ఈర్ష్య, ద్వేషం, నమ్మకద్రోహం కోణాలు కథలో బహిర్గతమవుతాయి. ఈర్ష్య, ద్వేషం అనేవి పవిత్రమైన స్నేహాన్ని సైతం నిర్వీర్యం చేస్తాయని ఈ కథ ద్వారా మురళీకిశోర్ అబ్బూరి తెలిపారు. అనాథగా ఆ ఊరు వచ్చిన లెనిన్ 'నా' అనుకున్న వారందర్నీ సంపాదించుకున్నానని భ్రమ పడతాడు. తాను ఎప్పటికీ అనాథనేనని తెలుసుకుకోవడంతో కథ ముగుస్తుంది. స్నేహానికీ, ప్రేమకీ లొంగిపోయే లెనిన్ నమ్మకద్రోహానికి బలైపోయాడు. అదే ఈ సినిమా కథ. చాలా సీరియస్ స్జబెక్ట్ ఇది. క్షణక్షణానికి మారుతున్న వ్యక్తులు మనస్తత్వాలను ఈ సినిమాలో చూడొచ్చు. మంచి వాళ్లుగా కనిపిస్తున్న మేకవన్నె పులుల మధ్య జీవితాన్ని సాగించి, సర్వం కోల్పోయిన లెనిన్‌ని ఈ సినిమాలో చూడొచ్చు. ప్రథమార్ధం చివరి ఇరవై నిమిషాల్లో సినిమాలోని అసలు కథ మొదలైంది. కథలోకి వెళ్లడం ఆలస్యం కావడం వల్ల కథనం నిదానించినట్టు అనిపిస్తుంది. ద్వితీయార్ధం ఆద్యంతం ఊహించని మలుపులతో ఆసక్తికరంగా సినిమా సాగింది. మొత్తంగా దర్శకుడు మురళీకిశోర్ వైవిధ్యమైన కథనంతో ఈ కథను నడిపించి సినిమాను నిలబెట్టారు.ఇక 'లెనిన్'గా కొత్త అఖిల్‌ని ఈ సినిమాలో చూస్తారు. ఇప్పటివరకూ ఆయన చేసిన సినిమాలన్నీ ఒకెత్తూ, 'లెనిన్' ఒకెత్తు. అమాయకత్వం, మంచి తనం, మూర్ఖత్వం కలగలిసిన ఈ పాత్రలో అఖిల్ జీవించాడనే చెప్పాలి. అతనిలోని పరిపూర్ణమైన నటుడ్ని 'లెనిన్'లో చూడొచ్చు. ముఖ్యంగా ద్వితీయార్ధంలో అఖిల్ అద్భుతంగా నటించాడు. అతని కెరీర్‌లో బెస్ట్ పెర్ఫార్మెన్స్‌గా 'లెనిన్'ని చెప్పొచ్చు. ఇక భాగ్యశ్రీబోర్సే తనదైన అందచందాలతోపాటు చక్కటి అభినయంతో కూడా ఆకట్టుకున్నది. ఈ సినిమాలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన వసంత్‌గా నటించిన ప్రమోద్ పంజు గురించి. తనది ఇందులో మేకవన్నె పులి లాంటిపాత్ర. మంచివాడిగా కనిపిస్తూ ఉన్నట్టుండి దుర్మార్గుడిగా ఎస్టాబ్లిష్ అయ్యే పాత్ర అది. ఆ పాత్రలో తన నిజంగా అదరహో అనిపించాడు. ఈ సినిమాతో అతనికి మంచి పేరు రావడం ఖాయం. ఇక శివాజీ, ఈశ్వరీరావు, రాంకీ.. ఇలా అంతా పరిధిమేర పాత్రలకు న్యాయంచేశారు.

# షూటింగ్‌ల ఒత్తిడి నుంచి రెస్ట్

## యూరప్ టూర్ వెళ్లనున్న ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్', హను రాఘవపూడి డైరెక్షన్‌లో వస్తున్న 'ఫౌజీ' చిత్రాలతో పాటు బ్లాక్‌బస్టర్ హిట్స్ 'సలార్', 'కల్కి 2898 ' సీక్వెల్స్ కూడా ఆయన చేతిలో ఉన్నాయి. అయితే.. బ్యాక్ టు బ్యాక్ షూటింగ్‌లతో తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్, త్వరలోనే కాస్త బ్రేక్ తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ హైదరాబాద్‌లో 'స్పిరిట్' సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. హీరో ప్రభాస్ మరియు హీరోయిన్ త్రిప్తి డిమ్రి పై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నారు. ఇక స్పిరిట్ లేటెస్ట్ షెడ్యూల్ పూర్తయిన వెంటనే ప్రభాస్ ఒక చిన్న విరామం తీసుకోనున్నారు. సుమారు పదిరోజుల పాటు వెకేషన్ కోసం ఆయన యూరప్ వెళ్లనున్నట్లు సమాచారం. యూరప్ టూర్ ముగించుకుని తిరిగొచ్చిన తర్వాత, ప్రభాస్ తన పూర్తి ఫోకస్‌ను 'ఫౌజీ' సినిమాపై పెట్టనున్నట్టుగా తెలుస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడిక్ లవ్ స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంతో ఇమాన్వి హీరోయిన్‌గా పరిచయమవుతోంది. ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకోగా.. బ్యాలెన్స్ షూటింగ్‌ను కంప్లీట్ చేసే ఎ÷-లానింగ్‌లో ఉన్నాడు డార్లింగ్. ఆ తర్వాత స్పిరిట్ పూర్తి చేసి.. కల్కి 2 సెట్స్‌లో జాయిన్ అవనున్నాడు. ఇక ఆ తర్వాత సలార్ 2 సెట్స్ పైకి వెళ్లనుంది. ప్రస్తుతానికి ప్రభాస్ ఈ భారీ లైనప్‌తో బిజీగా ఉన్నాడు. అందుకే.. ఒక స్మాల్ బ్రేక్ తీసుకుంటున్నాడని చెప్పొచ్చు.



# కాజల్ మ్యాజిక్.. సింపుల్ లుక్‌కే సూపర్

టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ గ్లామర్ పరంగానే కాకుండా, నటిగానూ సెకండ్ ఇన్నింగ్స్‌లో దూసుకుపోతోంది. తాజాగా ఈ బ్యూటీ ఐవరీ వైట్ కలర్ స్మాక్డ్ గౌనులో దిగిన క్లాసిక్ ఫోటోషూట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఎంతో సింపుల్‌గా, అంతే ఈ లుక్‌లో కాజల్ అగర్వాల్ చాలా గ్రేస్‌ఫుల్‌గా కనిపించింది. తన స్మైల్‌తో మరింత ఆకట్టుకుంది. తల్లి అయిన తర్వాత సినిమాలు ఎంపిక చేసుకునే విషయంలో మరింత బాధ్యతగా ఉంటున్నానని ఆమె తాజాగా చెప్పింది.ఆ విశేషాలు చూద్దాం..
దేవకన్యలా మెరిసిన చందమామ: ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ 'ప్లీట్స్ బై అరుణి' డిజైన్ చేసిన యాంకెల్ లెంత్ వైట్ డ్రెస్‌లో కాజల్ అగర్వాల్ ఎంతో అందంగా కనిపించింది. సెలబ్రిటీ స్టైలిస్ట్ అర్చన మెహతా ఈ లుక్‌ను చాలా రాయల్‌గా ప్లాన్ చేశారు. ఇక ఒక చేతిని తల వెనుకకు పెట్టుకుని, పెదవులపై చిన్న నవ్వుతో కాజల్ ఇచ్చిన పోజులు వింటేజ్ క్లాస్ లుక్‌ను గుర్తుచేస్తున్నాయి. మినిమల్ మేకప్, సింపుల్ ఇయర్ రింగ్స్ ఆమె అందాన్ని మరింత పెంచాయి.'ది ఇండియా స్టోరీ'తో కిచెన్‌నే మార్చేసింది: జూలై 24న రిలీజ్ కాబోతున్న 'ది ఇండియా స్టోరీ' సినిమాలో కాజల్ పవర్‌ఫుల్ లాయర్ పాత్రలో నటించింది. కల్తీ ఆహారం, పెస్టిసైడ్స్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా కోసం చేసిన రీసెర్చ్ తనను షాక్‌కు గురిచేసిందని కాజల్ చెప్పింది. ఇక ఈ సినిమా కథ విన్నాక, తన కొడుకు ఆరోగ్యం కోసం తన సొంత వంటగదిలోని వస్తువులనే మార్చేశానని, మంచి కంటెంట్ ఉన్నందుకే ఈ సినిమా చేశానని వెల్లడించింది.కాజల్ తన కొడుకు నీల్ గురించి చెప్తూ ఆసక్తికరమైన విషయాలు పంచుకుంది. తన కొడుక్కి రామాయణం అంటే పిచ్చని, వాడికి రావణుడంటే ఇష్టమని, అందుకే తను మండోదరి పాత్ర చేస్తున్నట్లు చెప్పగానే వాడు ఎంతో ఖుషీ అయ్యాడని మురిసిపోయింది. ఇక థియేటర్లలో తన కొడుకు చూడబోయే మొదటి సినిమా ఇదేనని కాజల్ ఎమోషనల్ అయ్యింది.మగధీర, డార్లింగ్, లాంటి ఎన్నో బ్లాక్‌బస్టర్ సినిమాలతో సౌత్ ఇండస్ట్రీని ఏలిన కాజల్.. పెళ్లయ్యాక కూడా తన క్రేజ్ తగ్గలేదని నిరూపిస్తోంది. కేవలం కమర్షియల్ హంగుల కోసమే కాకుండా, తన కొడుకు గర్వపడేలా కంటెంట్ ఉన్న పాత్రలనే ఎంచుకుంటానని స్పష్టం చేసింది



# వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు'

## రిలీజ్ డేట్ వచ్చేసింది!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా, దర్శకుడు మేర్లపాక గాంధీ రూపొందిస్తున్న హారర్ కామెడీ చిత్రం 'కొరియన్ కనకరాజు'. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా విడుదల తేదీని చిత్రబృందం శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రాన్ని 2026 ఆగస్ట్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు వరుణ్ తేజ్ తన ఎక్స్ ఖాతాలో కొత్త పోస్టర్‌ను పంచుకుంటూ, "2026.. ఆగస్ట్ 7... ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారెంటీ" అని పేర్కొన్నారు.భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా... భారత్, కొరియా నేపథ్యంలో సాగే కథతో విభిన్నమైన హారర్ కామెడీగా ప్రేక్షకులను అలరించనుంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ మునుపెన్నడూ చూడని వినూత్నమైన పాత్రలో కనిపించనున్నారని సమాచారం. ఇప్పటికే మార్చి నెలలో కొరియాలో వరుణ్ తేజ్, రితికా నాయక్, సత్యలపై కీలక సన్నివేశాలు, పాటలను చిత్రీకరించి చివరి షెడ్యూల్‌ను పూర్తి చేశారు. ఏప్రిల్‌లో విడుదలైన 'కమ్సహమ్నిదా' పాటకు మంచి స్పందన లభించింది.వరుణ్ తేజ్ పుట్టినరోజున విడుదలైన టైటిల్ గ్లింప్స్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. గ్లింప్స్ ప్రకారం.. కనకరాజు అనే వ్యక్తి కోసం కొరియన్ పోలీసులు ఓ ఇండియన్ ఫొటోగ్రాఫర్‌ను చిత్రహింసలకు గురిచేస్తారు. ఇంతలో, ఓ పౌర్ణమి రాత్రి తన దేహంపై ఆత్మ ఆవహించిన కనకరాజు (వరుణ్ తేజ్) పోలీస్ స్టేషన్‌లోకి ప్రవేశించి, సమురాయ్ కత్తితో పోలీసులను అంతం చేస్తాడు. ఈ ఘటన చూసిన ఫొటోగ్రాఫర్, "ఈ కనకరాజు మన కనకరాజు కాదు" అనడంతో కథపై ఉత్కంఠ పెరిగింది.ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా, మనోజ్ రెడ్డి కాటసాని సినిమాటోగ్రఫీ, సత్య జి ఎడిటింగ్ బాధ్యతలు

# రోషన్ కనకాల కొత్త మూవీ ప్రారంభం




టాలీవుడ్ యువ నటుడు రోషన్ కనకాల కథానాయకుడిగా ఓ వినూత్నమైన భారీ ప్రాజెక్ట్ అధికారికంగా పట్టాలెక్కింది. గత చిత్రాలకు పూర్తి భిన్నంగా, సరికొత్త సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ కామెడీ కథాంశంతో తెరకెక్కనున్న ఈ చిత్రం హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. వైవిధ్యభరితమైన కథలను వెండితెరపై ఆవిష్కరించడంలో దిట్ట అయిన ప్రముఖ దర్శకుడు వి.ఐ. ఆనంద్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి కథ, స్క్రీన్‌ప్లే అందించడమే కాకుండా, స్వయంగా సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. ఈ చిత్రంతో విజయ్ కె. కమిశెట్టి దర్శకుడిగా టాలీవుడ్‌కి పరిచయం అవుతున్నారు. సైన్స్ ఫిక్షన్, ఫాంటసీ, ప్రేమ, వినోదం వంటి అన్ని రకాల వాణిజ్య అంశాలను కలగలిపి ప్రేక్షకులను ఒక సరికొత్త ఊహాజనిత ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఈ కథను సిద్ధం చేశారు.ఈ చిత్రంలో రోషన్ కనకాల సరసన గహాజీ కథానాయికగా నటిస్తోంది. ఇక అత్యంత వైభవంగా జరిగిన ఈ ముహూర్పు వేడుకకు టాలీవుడ్ ప్రముఖులు హాజరై చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ తెలియజేశారు. యువ హీరో నిఖిల్ సిద్దార్థ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టగా, టాలీవుడ్ టాప్ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేసి చిత్ర బృందాన్ని ఆశీర్వదించారు. విజువల్ వండర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమా టైటిల్‌ను మేకర్స్ ప్రస్తుతం సస్పెన్స్‌గా ఉంచారు, త్వరలోనే టైటిల్ మరియు పూర్తి నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు. అన్ని హంగులు అద్దుకుని త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్‌ను జరుపుకోనుంది.

# శ్రీ శ్రీ.. దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే కొత్త చిత్రానికి టైటిల్ ఫిక్స్

యూత్ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉన్న హీరో దుల్కర్ సల్మాన్, స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే జంటగా నటిస్తున్న కొత్త సినిమాకు టైటిల్ ఖరారైంది. ఇప్పటివరకు ణు41గా పిలుస్తున్న ఈ చిత్రానికి "శ్రీ శ్రీ" అనే పేరును ఖరారు చేస్తూ చిత్రబృందం అధికారికంగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.
కాలేజీ నేపథ్యంలో రూపొందించిన ఈ ఫస్ట్ లుక్‌లో దుల్కర్, పూజా హెగ్డే ఎంతో తాజాగా, రొమాంటిక్‌గా కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. "ప్రేమ మళ్లీ చిగురిస్తుంది" (రాశీజవ ఔఱశ్రీశ్రీ రాజూఖతీఎ చాస్త్రుఱఅ) అనే ట్యాగ్‌లైన్‌ను పోస్టర్‌పై జోడించడంతో, ఇది ఒక ఆహ్లాదకరమైన ప్రేమకథా చిత్రంగా ఉండబోతోందని స్పష్టమవుతోంది.రవి నేలకూడిటి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సుధాకర్ చెరుకూరి తన ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై 10వ చిత్రంగా దీన్ని నిర్మిస్తున్నారు. దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే తొలిసారి జతకడుతున్న ఈ సినిమాలో దీక్షిత్ శెట్టి, జగపతి బాబు, రమ్యకృష్ణ వంటి వారు కీలక పాత్రలు పోషిస్తున్నట్లు తెలుస్తోంది. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. గతంలో ఈ సినిమా షూటింగ్ స్టిల్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించగా, ఇప్పుడు విడుదలైన టైటిల్, ఫస్ట్ లుక్ అంచనాలను మరింత పెంచాయి.




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com